A DESCRIPTIVE CATALOGUE

OF THE

TELUGU MANUSCRIPTS

IN THE

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS

BY

T. CHANDRASEKHARAN, M.A., L.T.
Curator, Government Oriental Manuscripts Library, Madras

(Prepared under the Orders of the Government of Madras)

Volume XII—Sangīta

(D. Nos. 2482 to 2592)

PRINTED BY THE SUPERINTENDENT
GOVERNMENT PRESS
MADRAS
1949

Price, Rs.

INTRODUCTION.

The twelfth volume of the Descriptive Catalogue of the Telugu Manuscripts is prepared on the same plan as that of volume eleven. The numbering and pagination of this volume are in continuation of volume eleven. This volume contains translations of standard works on Music and Nāṭya, popular ballads containing historical romances, padās relating generally to Vīraśaiva cult and occasionally on Vaisṇavism. The musical literature contained in this volume ranges from 16th to the 19th centuries from Kṛṣnadēvarāya to C. P. Brown.

D. No. 2483—ABHINAYADARPAṆAMU.

The author Liṅgamaguṅṭa Mātṛbhūta Kavi, son of Mṛtyuñjayārya, is not known from any other source. This is a translation of Sanskrit Abhinayadarpanamu in Telugu poetry. This seems to be a rare work as no copy of the same is available elsewhere.

D. Nos. 2486 to 2499—ĒGAṆṬĪVĀRI VACANAMULU.

These are popularly known as Lakṣmayagāripadamulu. From D. No. 1077 Navacōḷa caritra, we learn that the author for these songs is Gārlapāṭi Lakṣmaṇācārya. Attention is drawn to the fact that the author belongs to the Gārlāpāṭi family to which the famous Telugu poet Tenāli Rāmalingakavi alias Rāma Kṛṣṇa Kavi belonged. These vacanas relate to Vīraśaiva bhakti cult and have not seen the light of day so far though they contain specimens relating to pada-kavitā and Saṅkīrtana literature.

D. No. 2520—GĪTA GŌVIṄDAMU.

The author of this prabhanda is Ṛgvēdi Veṅkaṭa nārāyaṇārya who is the son of Kavikaṇṭhīrava Veṅkaṭāchalakavi, the author of Campū Rāmāyaṇamu. Both father and son have dedicated their works to Vellanṭi Kasavarāja of Kārvēṭinagara. Besides this, Veṅkatanārāyaṇārya wrote Laksaṇāparinayam and Kṛṣṇavilāsam in Sanskrit, and Madanagōpālavijayamu in Telugu.

Though incomplete, the translation deserves attention as the work belongs to Kārvēṭnagara Samasthānamu which had been the seat of well-known poets and musicians.

D. No. 2555—BHARATASĀRASAṄGRAHAMU.

By Cillakūri Divākarakavi. This is an epitome of important topics on dance and music in prabhanda style beginning from Bharata's Nāṭyaśāstra to Saṅgītaratnākara. The manuscript is in good condition.

D. No. 2564—RĀGATĀḶA CINTĀMAṆI.

This is a treatise touching all the aspects of Rāga and Tāḷa described in Bharatanāṭya. The author Pōlūru Gōvindamantrī is unknown to "Lives of Poets". He is also the author of two other works on music, namely, Parvatanāradōpākhyānamu and Tāla-daśa-prāṇa-pradīpikā which are not available in this library. The present work is written at the instance of Kaṭṭamūri Bussabhūpāla.

D. No. 2560 and 2561—MUVVAGŌPĀLAPADAMULU.

By Kṣētraya. The famous songs of Kṣētraya with a commentary explaining the sentiments of love and other technicalities of music are described in these collections. A poem from 'Andhra Kaumudi' gives us the information that Ksētraya lived in the time of the well-known Dyon of Music Raghunāthanāyaka of Tanjore. The present work contains songs in praise of Vijayarāghavanāyaka, the son of Raghunātha nāyaka.

T. CHANDRASEKHARAN,
Curator.

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS
LIBRARY, MADRAS,
23rd December 1948.

AUTHOR INDEX.

GENERAL INDEX
OF
THE DESCRIPTIVE CATALOGUE OF MANUSCRIPTS
VOL XII

NOTE —The names in italics are those of the works described in this volume

A DESCRIPTIVE CATALOGUE

OF THE

TELUGU MANUSCRIPTS.

VOLUME XII.

SAṄGĪTA

No 2482. అనిరుద్ధ చరిత్రము.

ANIRUDDHACARITRAMU.

Substance, palm leaf. Size, 15¾ × 1½ inches. Pages, 86. Lines, 5 on a page. Character, Telugu Condition, fair Appearance, old. Mode of writing, fair.

Incomplete

This is about the marriage of Usa and Aniruddha as described in Harıvamśa. Nadımıntı Rāmajōgı is the author.

Beginning :

శ్రీరామ జయ రామ సీతాపతీ రామ
రక్షించుమీ మమ్ము రామావతార !
హరిహరీ రఘురామ అఖిల లోకాధార
నిన్ను వేడెదనయ్య నీరదాకార
అపరాధి నపరాధి నసమాన గుణధామ
శరణయా మాపాలి జానకీరామ
మత్స్యావతారమై మతి సోమకుని జంపి
వేదాలు తెచ్చినా వేల్ప నిన్నుదలంతు
కూర్మావతారమై కొండ వీపున నెత్తి
అమరులను గాపాడినయ్య నినుదలంతు
వరహావతారమై ధరణి కొమ్మున నిల్పి
కనకాక్షు జంపినా ఘనుడని నినుదలంతు.

*   *   *   *

నాకు దోచినయట్లు నీకంకితము చేసి
యనిరుద్ధుని చరిత్ర మమర జెప్పెదను.
చాకనేయఁగబోక సమబుద్ధితోడ నీ
పాలింపవయ్య మాపాలి వెన్నుండ
సభలోన నున్నట్టి సజ్జనోత్తములార
వినరయ్య యీపాట విస్తారముగను

రాణించు నడిమింటి రామజోగి యనంగ
వాసికెక్కిన కవీశ్వరుఁడు తాఁజెప్పె

End :

తనపైని నూపైని దానెఱుంగనిదేమి
బాణాసురుండు నాపరమభక్తుండు
వానిపైఁ గరుణించి వాని విద్యకుమెచ్చి
వాని నాకిలిగాఁ వరమిచ్చినాఁడ
నాఁటలంబులతోడ నన్ను గెల్చియఁగాని
వానితో బోరంగవచ్చునా తనకు
భక్తుని ప్రాణాలపైని వచ్చినవేళ
విడనాడిపోదుకే వీరువెవ్వరును
తప్పుగా దీమాట తావచ్చిమము గెల్చి
యవనిపై

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు లేవు.

హరి వంశమునఁగల యుషానిరుద్ధుల వివాహ కథ యిందు వర్ణితము. గ్రంథకర్త నడిమింటి రామజోగి కవి. ఇది హృద్యమైన యొక తీరు గేయ రచనము.

No 2483. అభినయదర్పణము.

ABHINAYADARPANAMU

Substance, paper Size, 8 × 6½ inches Pages, 44 Lines, 22 on a page Character, Telugu
Condition, good Appearance, new Mode of writing, good

Complete.

A work in three āśvāsas about the science of dancing The author is Mātrbhūta Kavi of Lingamagunta, son of Mrtyuñjaya He has dedicated the work to God Srīranga

Beginning :

ఉ. శ్రీకరమై చెలంగు సరసీరుహ మిత్రుని పాదపద్మముల్
చేకొని వందనంబులను జేసి ముదంబున యాజ్ఞవల్క్యులన్
ప్రాకటమొందగాను మరి ప్రార్థన చేసి ముదంబుమీరగా
నేకవిధంబులామహుని నెల్లపుడున్ ప్రణమిల్లి కొల్చెదన్.

* * * *

గీ. అవనిభాగవతోత్తముఁ డనఁగఁ బరగు
పొంకముగ వాలబొమ్మన పోతరాజు
సారిది శ్రీనాథు దిక్కన సోమయాజి
భాస్కరుల సన్నుతింతును బాగుమీర.

సీ. చెలగు లింగనగుంట శంకరనారణా
ర్యునకును పాత్రుడై తనరువాఁడ
అనువుగా మృత్యుంజయార్య సత్పుత్రుఁడై
నిరతంబు కీర్తిచే నెగడువాఁడ
పరమపావనుఁడైన కరిరాజవరదుని
వరముచే జనియించి పరగువాఁడ
ఎలమిని చెలువొందు యాజ్ఞవల్క్యాచార్య
కరుణకు పాత్రుడై మెరయువాఁడ
గీ. అమరకాశ్యపగోత్రజుఁడైనవాఁడ
చేరి హరిదాసులకు సేవజేయువా డ
అవని కవి మాతృభూతనా మాఖ్యమునను
చెలగువాఁడను శ్రీహరి గొలుచువాఁడ.

వ. అని యిట్లు .. సన్నుతించి యొకానొక ప్రబంధంబు రచింపం బూని యున్న యవసరంబున నొక్కనాఁడు మదీయ స్వప్నంబున.

సీ. నీలమేఘమువంటి నెమ్మేను గలవాఁడు
డంబైన పీతాంబరంబువాఁడు
* * * *
గీ. చెలగి యొకనాడు స్వప్నమందెలమి వచ్చి
యొనసి యభినయ దర్పణంబుననిలను ?
ఘన ప్రబంధము నొక్కటి గరిమమీర
పూని రచియింపుమనుచును నానతిచ్చె.
* * * *
క. హరిసురపరిపాలునకును
హరివైరి తురంగునకును హరివదనునకున్
హరిధరుని మిత్రునకు నా
హరిరూపము దాల్చినట్టి హరి రంగనికిన్.

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన అభినయదర్పణంబను మహాప్రబంధ మునకు లక్ష్యలక్షణం బెట్టిదనిన.

End :

సప్త వారాలకు హస్త లక్షణాలు——
సీ. భానువారమునకు పద్మకరంబును
ఇందువారము కర్ధచంద్రకరము
అలభౌమవారాన త్రిపతాకంబు
సౌమ్యవారానకు సందశంబు
దనరగ గురువారమునకును శిఖరంబు

మరి ముష్టిహస్తంబు మందవారమునకు
చెలువొందు మిగులను చెన్నుమీరు
గీ॥ సప్త వారములకును హస్తంబులివియె
భావమలరఁగ దెల్పితి బంకజాక్ష
సరసగుణహార శ్రీరంగపురవిహార
రాక్షసవిరామ కస్తూరి రంగధామ.
మత్త॥ శ్రీరమారమణీ మనోహర చిత్తజాంతక వందితా
వారిజాసనసేవ్య పదయుగ వాంఛితార్థఫలప్రదా
నారదస్తుతిపాత్ర శ్రీయదునందనా భవఖండనా
సారగుణ గంభీర శుభకర సత్కృపానిధి కేశవా !

Colophon :

గద్య॥ ఇది శ్రీవాసుదేవ కరుణా కటాక్ష వీక్షణ కలిత శృంగార రస ప్రధాన, సంగీత సాహిత్య భరతశాస్త్ర విద్యాపారంగత శ్రీమద్యాజ్ఞవల్క్యాచార్య పదారవింద బిందుసందోహ పానతుందిల మిళిందీభూత నిజాంతరంగ శ్రీమన్మృత్యుంజయార్య పుత్ర కాశ్యపగోత్ర పవిత్ర సుజన విధేయ లింగముగుంట మాతృభూత నామధేయ ప్రణీతంబైన అభినయదర్పణంబను మహాప్రబంధంబునందు సంయుతంబును దేవతా హస్తంబును, బ్రహ్మక్షత్రియవిట్ఛూద్రహస్తంబును, బాంధవ్య హస్తంబును ఉదయాస్తమాన మధ్యాహ్న ప్రకరణ హస్తంబును. ఋతుషట్కస్తంబును, నవరస నవరత్న నవలోహ హస్తంబును, సప్తస్వర సప్తవార లక్షణ హస్తంబును సర్వంబును తృతీయాశ్వాసము.

(వి-వి)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు లేవు.

అభినయ శాస్త్రమును దెలుపు మూఁడాశ్వాసముల యీ ప్రబంధమునకు, లింగముగుంట మాతృభూతకవి కర్త కాశ్యపగోత్రుఁడు మృత్యుంజయార్యుని పుత్రుఁడు ఇందు నృత్య లక్షణము తాళ లక్షణము, పతాకాది హస్త లక్షణములును వర్ణింపఁబడినవి.

No 2484. అభినయదర్పణము (సటీకము).

ABHINAYADARPANAMU (WITH MEANING)

Substance, palm-leaf Size, $17\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches Pages, 46 Lines, 6 or 7 on page Character, Telugu. Condition, good Appearance, old. Mode of writing, good.

Incomplete

Same work as that described under No 12983 of the Sanskrit Descriptive Catalogue

Beginning :

శ్లో॥ ప్రసారణాచ్చాంగుళీనామంగుష్ఠస్య చ కుంచనాత్,
పతాకాఖ్యకరం ప్రాహుః కరటీకా విచక్షణాః.
నాట్యారంభే వారివాహే వనే వస్తునిషేధనే
కుచస్థలే నిశాయాం చ నద్యామమరమండలే.

నాభిస్పర్శే చ నారీణాం శూరాణాం వీరవాదనే
వామనే పురుషే రూపే పతాకే హస్తభావనాత్.

టీక. నాట్యారంభే - నాట్యారంభమందున్నూ, వారివాహే - వారి ఉదకముతో కూడుకున్న టువంటి వాహే - మేఘమందున్నూ . ... ..నాభి స్పర్శం చెప్పేయందున్నూ, నారీణాం - స్త్రీలను చెప్పేయందున్నూ, శూరాణాం వీరవాదనే - శూరులయొక్క వీరవాదం చెప్పేయందున్నూ, వామనే - పొట్టివాణ్ణిచెప్పేయందున్నూ, పతాకే హస్తభావనాత్.

End :

ఈ పదార్థ టీకకు ఉదాహరణం.

పుష్పచాప ఇతి॥ పుష్పాలు విల్లుగా గలవాడు, పుష్పాలు అనే శబ్దానకు సందంశ హస్తమున్నూ, విల్లు అనే శబ్దానకు.

ఉన్మత్తకంటకఫల ప్రతియోగిబుద్ధ్యా
వైరంవృథాకురు చ మాపన నేన సాకం,
సంతోషసన్ని న భజంతి భవంతి చేత్త్వాం
భ్రాంతా భజంతి సహనేతి జగత్ప్రవాదః

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిది. తప్పులు గలవు - శైథిల్య గ్రంథపాతములు లేవు.
ఇది సంస్కృతమున డి. సం 12983 రులో వర్ణితము.

No 2485. ఆంధ్రభరతము.

ĀNDHRABHARATAMU

Substance, palm-leaf Size, 18 × 1⅜ inches Pages, 40 Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old Mode of writing, fair.

Begins on fol 34-*a* The other work herein is 1-*a* Tāḷavisayamu

Incomplete.

This is a Telugu version of the Chapter on Tāla (marking of time in Music) Contained in Bharata Śāstra. It describes the one hundred and eight tāḷas with all the minor details regarding them.

Beginning :

చ. శతమఖవంద్యులోక గురు సద్గతిదర్శకు కీర్తిశర్మకున్
యతిలఘునేర్పు నాశ్రిత వరాస్పదు భక్తజనానుకూలదకున్
సతతము ప్రస్తరాది పదసౌఖ్యవకారి ముదాం నిందిరా
పతిని దలంచి లాస్యమతపద్ధతి జెప్పెద తాళమానముల్.

క. మొఱయఁ దకారలకారము
లఱయంగా రుద్రశైల జాత్మకమగు శం
కరభక్తి యాచమిగులను
సరగన్ వరతాళమునెడి శబ్దము పుట్టెన్ ?

గీ. వెలయు నావాపనిష్క్రమములును మఱియు
సార విక్షేపమును ప్రవేశనములనఁగ
పరగు నిశ్శబ్దక్రియలివి బంధురముగ
భర్గ జగతీశ పార్వతీ ప్రాణనాథ !

End :

క. చతురశ్రలఘువు ద్రుతమును
జతయై రూపకమనంగ జగతిం బరగుఁ
అతి చిత్ర మహిమ పద్ధతి
అతినిర్మలహృదయ వేంకటాచలనిలయా.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది భరతశాస్త్రమునందలి తాళాధ్యాయమున కాంధ్రీకరణము. నూటయెనిమిది తాళముల లక్షణములును, వాని మార్గదేశి మొదలగు భేదములును, వాని ప్రస్తారమును, వాని యధిదైవతములును నిందు వర్ణింపఁబడినవి. ప్రస్తార సందర్భమున కవి జనాశ్రయములోని గొన్ని గణలక్షణ ప్రతిపాదకములగు పద్యములు వ్రాయఁబడినవి. దీనికర్త పేరెఱుఁగరాదు. ఇదియొక సంకలన గ్రంథముగ దోఁచును.

ఇందలి గ్రంథాంతరము—1a తాళవిషయము.

No. 2486. ఏగంటివారి మంగళహారతి.

ĒGANṬIVĀRIMANGALAHĀRATI.

Substance, palm-leaf Size, 14⅛ × 1¼ inches **Pages, 3** Lines, **6 on a page. Character,** Telugu. Condition, fair. Appearance, old Mode of writing, fair.

Complete

This is one of the musical compositions of Ēganti Laksmayya

Beginning :

భర్గోదేవస్య ధీమహియనుచు
భర్గుడే దైవమని శ్రుతులూ
స్వర్గాధిపతి యింద్రదసర్వదేవతలెల్ల
అర్ఘ్యమభిషేకమంత్రార్థులిత్తురు ॥ జయమంగళం ॥
మంగళం నిగమాగమస్తోత్రతీతునకు
మంగళం మహిమతో మహితునకునూ
మంగళం నిత్యనిర్మల కళాతీతునకు మంగళంయా
గంటి లింగమునకూ ॥ జయమంగళం ॥

End :

స్పష్టంబు విశ్వతశ్చక్షురుతముగ ననుచు
నిష్కించి పలుకగా నేర్పమీరా

అష్టావిధార్చనలు హరినేత్రమర్పించి

ఇష్టార్థఫలమిచ్చె యాశానుశా

జయమంగళం నిత్య శుభమంగళం ॥

అరుదొంద వృషభవాహనుడు యాగంటీశు

డరయ లక్ష్మీభక్తవరదుడగుచు, పరికింప నేలిన

ప్రమథగణ సరససాయుజ్య శివసమూహమునను ॥

జయమంగళం ॥

(వి-వి)—

సమగ్రము వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు

ఏగంటి లక్ష్మయ్యగారు రచించిన గేయములలో నిదియొకటి.

No. 2487. ఏగంటివారి వచనములు.

EGANTIVĀRIVACANAMULU.

Substance, palm-leaf Size, 12 × 1¼ inches Pages, 228 Lines, 5 or 6 on a page Character, Telugu. Condition, fair Appearance, old. Mode of writing, fair.

Fol. 84 to 86 and 90 are left blank

Begins on fol 1-*a* and 91-*a*. The other work herein is 87-*a* Anyavādakōlāhalamu

Complete

Contains songs bearing on Śaivism and dedicated to Nanjēśvara at Ēgallu

These songs are also known as the songs of Piduparti Lakṣmayya who is therefore supposed to be the author.

Beginning :

Fol 1-*a*

ఆరాడిసంసారమను క్రూరసర్పదష్టుడను

పరశివమంత్రసిద్ధులార నన్ను గావరయా ॥ ప ॥

సారానిర్మలాశివా శరణాలారా యీ

ఘోరాభవసాగరము దింపరోయయ్యా ॥ సారా ॥

End :

Fol. 83.

విశ్వరూపమున స్వస్వరూపజ్ఞాన

విశ్రాంతి బొందేవు లేరా.

* * *

పకటురెంటుమాటు పనరంగా నాల్గింటు

మింటునాదము వింటులేరా

వంటినున్న యాగంటుపురీశా నీ

వంటిదైవము గంటిలేరా ॥ లేరా ఓరీ జీవుడా ॥

Beginning :

Fol. 91-*a*

ఆరూఢి సత్క్రియలు యిష్టలింగమునకు

ఉపచారములు సేయుచు కరాబ్జమునను౦చి ?

సారంపు కనుగొనలు సాధించియాని................

*   *   *   *

ఆకాశానకోడిగూశ చీకటిలో ప్రొద్దుబొడిచె

మూకచింతామధ్యమానాను, యాగంటిలింగా మేకమై వెన్నెలగాయూరా.

*   *   *   *

End :

యోగానందం బెవరికిశక్యమై శివశివ,

*   *   *   *

యొడతెగక్రిష్టము ప్రాణము భావము షడంగలింగంబుల

సంధానము తడ............అంతఃకరణల జితమై నడు

వంగ హృత్కమలము తుదలో బొడిచెడి...........హంసనుమదిలో

నొడసి జ్ఞానవహంబనగంటియుగ.............ధ్యానక్రియనింక

దరెడు పిడు వర్తయ్యనుగాకా॥ యోగానందం ॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములట్టే లేవు.

ఇందలి గేయములన్నియు శైవ వేదాంత సంబంధమైనవి. ఏగంటి నంజేశ్వరాంకితములు. పిడుపర్తి లక్ష్మయ్యగారి వచనములనియు నీగేయములకు పేరుగలదు. అందుచేత పిడుపర్తి లక్ష్మయ్యగారీ గ్రంథమును రచించినట్లు తోచుచున్నది.

ఈ పేరుగల ప్రతులీ రైబ్రరిలోఁ బెక్కున్నవి. అవియేకదాని నొకటి యనుసరించి యుండవు.

ఇందలి గ్రంథాంకరము 87 & అన్యవాద కోలాహలము. గ్రంథాంతమున నొక పుటలో దుష్టుదపాట గలదు.

No. 2488. ఏగంటివారి వచనములు.

ĒGANṬIVĀRIVACANAMULU (LAKSMAĪYAGĀRIVACANAMULU.)

Substance, palm-leaf. Size, $15\frac{5}{8} \times 1\frac{1}{4}$ inches Pages, 60. Lines, 4 and 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not good

Begins on fol 77-*a* of the manuscript described under D No 2085

Incomplete

Same work as the above

Beginning :

లక్ష్మయ్యగారి వచనాలు—భూపాళం॥

ఆదినాకాశమున నుద్భవమైన శబ్దము శ్రోత్రమునను బ్రమోదమున నాలించి సహజ వినోదమై యున్న నాద పంచకమైన నిర్మల నాదరవము బ్రసాదలింగాహ్లాదమున నర్పించుకోక బ్రసాదినన వగునా॥

*   *   *   *

End :

ఒకండుగురుడొకండమగడొకండ దైవంబనుచు నిక్కముగా నమ్ముటే నిజధర్మము॥
సకలలోకారాధ్య సామి శ్రీగుపగిరినాధునకలంకుడై కొల్చుటది ధర్మమూ॥ 3॥ ఉరా॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథ పాతములు గలవు.
ఇందలి గేయములన్నియు శైవ వేదాంత సంబంధమైనవే.
పూర్వము వోలె.

No. 2489. ఏకంటివారి వచనములు.

ĒGANṬIVĀRIVACANAMULU

Substance, paper. size, 11¾ × 8½ inches. Pages, 188 Lines, 18 on a page. Character, Telugu. Condition, fair Appearance, old Mode of writing, fair.

Begins on fol 274-*a* of the manuscript described under D No 851

Incomplete.

Same work as the above

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదే. తప్పులున్నవి శైథిల్య గ్రంధపాతము లల్పములు.
పూర్వము వోలె.
డి. నెం 2487 రు గ్రంథమునకిది ప్రతిక.
ఇందలి గ్రంథాంతరములను డి. నెం 851 రున జూచునది.

No. 2490. ఏకంటివారి వచనములు.

ĒGANṬIVĀRIVACANAMULU

Substance, palm-leaf. Size, 11½ × 1½ inches. Pages. 10 Lines, 5 and 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old Mode of writing, not good.

Begins on fol 1-*a* The other work herein is 6-*a* Paṇḍitārādhyacaritra.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు లేవు.
పూర్వము వోలె.
ఇందలి గ్రంథాంతరము 6-ఏ పండితారాధ్య చరిత్ర.

No. 2491. ఏకంటివారి వచనములు.

ĒGANṬIVĀRIVACANAMULU

Substance, paper. Size, 12¾ × 7¾ inches. Pages, 3. Lines, 24 on a page. Character, Telugu. Condition, good. Appearance, old Mode of writing, good.

Begins on fol 93-*a* of the manuscript described under D No 551

Incomplete

Same work as the above

(వి-వి)—

అసమగ్రము. వ్రాంత చక్కనిది. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వము వలె.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 551 రున జూచునది.

No. 2492. ఏగంటివారి వచనములు.

ĒGANTIVĀRIVACANAMULU.

Substance, paper Size, 14⅝ × 9½ inches Pages, 7 Lines, 32 on a page Character, Telugu. Condition, injured Appearance, old Mode of writing, fair

Begins on fol 13-*a* of the manuscript described under No 1843.

Incomplete

Similer to the work described under D No 2487

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదే. తప్పులున్నవి. శైథిల్యముగలదు. గ్రంథ పాతములు లేవు.

ఇది డి. నెం 2487 రున వర్ణితమయిన దానింబోలినదే.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1843 రున జూచునది.

No. 2493. ఏగంటివారి వచనములు.

ĒGANTIVĀRIVACANAMULU

Substance, paper. Size, 12½ × 7½ inches Pages, 18 Lines, 21 on a page Character, Telugu Condition, injured. Appearance, old Mode of writing, good.

Begins on fol 56-*a* of the manuscript described under D No 601

Incomplete

Same work as the above

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత తిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.

పూర్వము వలె.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 601 రున జూచునది.

No. 2494. ఏగంటివారి వచనములు.

ĒGANTIVĀRIVACANAMULU

Substance, palm-leaf. Size, 15⅝ × 1¼ inches Pages, 66. Lines, 6 on a page Character, Telugu. Condition, slightly injured. Appearance, old Mode of writing, good.

Incomplete.

Same work as the above.

(వి వి.)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములంతగా లేవు.

ఇది డి. నెం 2487 రున వర్ణితమయినదే. పిడుపర్తి పూర్ణగురుని పేరిందు కొన్ని గేయములలోఁ గానవచ్చుచున్నది.

No. 2495. ఏగంటి వారి వచనములు.

ĒGANṬIVĀRIVACANAMULU.

Substance, palm-leaf. Size, 13¼ × 1¼ inches Pages 13 Lines, 5 on a page Character, Telugu. Condition, slightly injured. Appearance, old Mode of writing, fair.

Incomplete

Same work as the above

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదే తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములును గలవు

ఏగంటివారి వచనములలోని గేయములు కొన్ని యిందు గలవు

పూర్వము లేదు.

No. 2496. ఏగంటివారి వచనములు.

ĒGANṬIVĀRIVACANAMULU.

Substance, paper. Size, 12⅜ × 7⅝ inches. Pages, 41 Lines, 20 on a page. Character, Telugu Condition fair. Appearance, old Mode of writing, good

Begins on fol 58-*a* of the manuscript described under D No 1801

Incomplete

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వము లేదు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1801 రున జూచునది.

No. 2497. ఏగంటివారి వచనములు.

ĒGANTIVĀRIVACANAMULU.

Substance, palm-leaf. Size, 14¼ × 1⅜ inches. Pages, 3. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair Appearance, old Mode of writing, not good.

Begins fol 18-*a* of the manuscript described under D No 2230.

Incomplete

Same work as the above.

Beginning :

పరమనివాశ దీపము భంగి, దన్మరచు శివయోగ సుఖమగ్నుడై యోగి, కలిత నిర్మల హృదయ కరకమల పేరమున,

End :

తన్మరచి పరమానంద మగ్న లింగైక్య సుస్థిరుడు, ఏ గంటి పరశివుడు తా గాడా. అవి చారచిందు మాయా పటులంబనే కప్పు దివిచి ॥౨॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాత మంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 2230 రున జూచునది.

No. 2498. ఏగంటివారి వచనములు.

ĒGANṬIVĀRIVACANAMULU

Substance, paper. Size, 11¾ × 8½ inches Pages, 51 Lines, 19 on a page. Character. Telugu Condition, slightly injured. Appearance, old Mode of writing, fair

Begins on fol 369-*a* of the manuscript described under D No 851

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాత తిన్నగదే తప్పులున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

ఇందలి గ్రంథాంతరములను డి. నం 851 రున జూచునది.

No. 2499. ఏగంటి భాష్యము.

ĒGANṬI BHĀSYAMU

Substance, palm-leaf Size, 15⅝ × 1¼ inches. Pages 51 Lines, 5 on a page. Character, Telugu Condition, slightly injured Appearance, old Mode of writing, fair.

Begins on fol 1-*a* The other work herein is 27-*a* Vīrabhadradaṇḍakamu.

Incomplete.

Same work as that described under R No 628

Beginning :

తరింతరి నాకాశంబంతయు దిరిగెడియ చంద్రునియా
శిరమున పరిపరివిధముల జెలగెడు కరిణము
హారియదిగైకొని మరిదశయవతారంబుల నెప్పుడు
కరమున ధరించియు లోకమందిరుంగుచుండుగా ॥ ? ॥పు॥
భావింపగనలవె ఇతరుల భావంబునకిది

తెలియంగను భావా శీతంబది శివభక్తులకే కాక॥

*　　　*　　　*　　　*

టీక. భావింపగనలవిగాని ఇతరు భావంబునకది తెలియంగనూ, భావా శీతంబది శివభక్తులకే కాక॥ అనే పల్లవి పదానకు టీక సత్తు చిత్తు ఆనంద స్వరూపముంగాగల అద్వతీయ చైతన్యమే బ్రహ్మం॥

End :

ఒడంబడ నిరుపుర కూటమి మూర్థ్న కమండల ద్వారము కడునద్వయ వర్ణము తుదనేగంటి శివై క్యముదెట్లన్న ను॥ వివరము॥

(వి.వి.)—

అసమగ్రము. వ్రాంత తిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములును గలవు విగంటివారి వచనములలోని యొక గేయమునకు వ్యాఖ్యానమిందుగలదు. ఇది ఆర్. నెం 628 లోన వర్ణితమయినదే వ్యాఖ్యాత పేరింకను గానరాదు.

ఇందలి గ్రంథాంతరము 27 a వీరభద్ర దండకము

No. 2500. కన్యకాంబలాలి.

KANYAKĀMBALĀLI

Substance, palm-leaf Size, 11×1¼ inches. Pages 10. Lines, 5 on a page Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good.

Complete

This is a lullaby addressed to Kanyakāparamēśvari, family Goddess of Vaiśya Community

Beginning :

లాలి వాసవకన్య లాలిమా యమ్మా
లాలిబంగరుబొమ్మ రాయంచగమన, లాలి॥
ప్రభాకర ఋషివంశ పాలకులైన
పెండ్లికులరవి శెట్లి గోత్రములవారు
పేరుగా ఉయ్యాల ఊంచి పాడేరు
నిదురకూ చేరమ్మ నిదుర బోవమ్మా లాలి॥
మైత్రేయ ఋషివంశ పాలకులయిన
మిథునకుల మద్దికుల గోత్రములవారు
మీనాక్షి దేవి నినుపూంచి పాడేరు
నిదురకూ చేరమ్మ నిదుర బోవమ్మా లాలి॥
మౌద్గల్య ఋషివంశ పాలకులయిన
మూలకుల మునికుల నాభిళ్లవారు
మురియుచును వుయ్యాల వూంచి పాడేరు
నిదురకూ చేరమ్మ నిదుర బోవమ్మా లాలి॥

End :

పౌలస్త్య ఋషివంశ పాలకులయిన
పోతుకుల గోత్రములవారు తావచ్చి
పూబోణివని నిన్ను పూంచి పాడేరు
నిదురకూచేరమ్మ నిదురబోవమ్మా లాలి॥
శాండిల్య ఋషివంశ పాలకులయిన
పుష్పాలకులగోత్రములవారువచ్చి
పూబోణివని నిన్ను పూంచి పాడేరు
నిదురకూ చేరమ్మ నిదురబోవమ్మా॥ 3।
లాలివాసవ కన్యలాలి మాయమ్మ
లాలి బంగరుబొమ్మ రాయంచగమన॥

(వి-కి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులుగలవు శైథిల్య గ్రంథ పాతములు లేవు.

వైశ్యుల కులదేవతయగు కన్యకాపరమేశ్వరిమీఁద లాలిపాట యిది ఇందు వైశ్యులగోత్రము లెల్లఁ జెప్పఁబడినవి. ఆయా గోత్రముల వైశ్య శ్రేష్ఠులు కన్యకాపరమేశ్వరిని ఊయెల యూచునట్లీ పాట గలదు.

No. 2501. కామమ్మ కథ.

KĀMAMMAKATHA

Substance, paper. Size, 12½ × 8¾ inches Pages, 55 Lines, 19 on a page. Character, Telugu. Condition, fair Appearance, old Mode of writing, very good

Begins on fol 198-*a* of the manuscript described under D. No 697

Complete

A ballad in colloqueal language but of historical importance. Kāmamma of the Besta Community was the daughter of Sukapatla Laksmaiya and Venkamma born at Pithapur, in the famine time Her parents died on account of the famine Rāmanna her paternal uncle and Venkamma his wife brought her up and gave her in marriage to their nephew, Tirupati Māraiya of Sāmalkot Five months after the marriage Māraiya went to Cocanada and served under the Collector there on a salary of 3 pagodas a month for 6 months On account of misunderstandings, he resigned the post and returned to Samalkot Very shortly afterwords he left it for Madras by steamer against the wish of his mother Cellamma, and got himself employed as a Head Boyi on a salary of 5 pagodas a month under Mr Wallis He was residing at Peddunaickpet. Messrs. Meadows and Pennisgiri are said to be the colleagues of Mr. Wallis After a service of 6 years, Maraiya applied for 3 months leave to see his family and return. The leave was not granted till the Bangalore Fort was taken and all returned to Madras Cengaiya is the Dubash Maraiya went to Samalcot on foot which took him about 26 or 27 days Towards the close of his journey he fell ill, starved for about 3 days and reached home His brother Reddi went to Pithapur and brought Kāmamma to Samalkot. On the day of the Atlataddi

Festival, Maraiya breathed his last She wanted to burn herself alive along with the dead body of her husband As the British Government had abolished Sati, she was asked to get permission from the Government She could not get it before the dead body of her husband was burnt without her knowledge at the instance of the Collector of Cocanada She had to please several people by means miracles of various kinds before she got the sanction of the Madras Government Messrs. Wallis, Meadows (took the fort of Srirangapatam and Gooty returned). Pennisgiri, Oaks and Nayanappa Mudaliar of Madras were pleased with her greatness, granted the permission for Sati and even attended it At the time of Sati she gave Mādāsu Venkaiya 25 pagodas and all her husband's jewellary and asked him to give permanency to her name by writing some sort of poem As the dead body was already burnt, she had to take with her only the half burnt bones of it to the place where she performed Sati

Beginning :

శుభము కామమ్మ శుభము కామమ్మా శుభము
శుభమొంది సామర్ల కోటలోనమ్మా కామమ్మ
సుకవట్ల లక్ష్మయ్య ముద్దుకూతురుగా కామమ్మ
వెంకమ్మ గర్భాన జననమైనాదీ కామమ్మ.

*　　　　*　　　　*

బాందియింట్లోనూ జీవముక్కుడా కామమ్మ
చెన్నపట్నములోను - వాలీసు మేడీసు పీనీసుగిరి
రాకాను లోకానుకలలోను చెప్పే కామమ్మ
నైనప్ప మొదలారి కలలోను చెప్పే కామమ్మ
దూబాసికలలో తాజెప్పినాదీ కామమ్మ
లాడ్డుదొరగారి బట్టలన్నీ పసుపుచేసినాదీ కామమ్మ
ఒకనాడు రెణ్ణాళ్లు వయాన్నాళ్ల చూచీ దొరగారు
ఒకనాడు-దయ్యమవో భూతమవో అసి అడిగినాడూ దొరగారు
మీ పెద్దబోయడూఘనుడ మారెయ్యా-మారెయ్య
ఆరుయేండ్లా కొలువు కొలిచిపోలేదా మీ వద్ద
ఏడో యేటనే యింటికొచ్చెనుగా మారెయ్య
వస్తానె మారెయ్య చనిపోయినాడూ యింటొద్ద
ఆ-మారెయ్య భార్యాను కామమ్మ నేనూ ధొరగారు
నేను-కలకటేరొద్దకే సెలవు కెళ్లానూగుండానికి
నన్ను-ఏడు రోజులదాక తనీఖిచేసే అదొర,
గొప్పధొరవూ అనీ నీకెల్వుకొస్తీ ధొరగారు
ఆ రాత్రికలలోను తాజెప్పినాదీ కామమ్మ.

*　　　　*　　　　*

మాదాసు వెంకయ్యను పిలిపించినాదీ కామమ్మ
తను పుట్టింది పెరిగింది వ్రాయుమన్నదిగా కామమ్మ

కవన మేరు పరచి ప్రకాస్తి చెయ్యా వెంకయ్య
పాతికే వరహాలు వెంకయ్యకిచ్చే కామమ్మ
మారెయ్య నగలన్ని వెంకయ్యకిచ్చే కామమ్మ
దేశాలమీదనె ప్రకాస్తి చెయ్యా వెంకయ్య
అప్పుడు మారెయ్య హస్తులూ విప్పుకొచ్చింది కామమ్మ
మారెయ్య హస్తులే గుండాన వేసె కామమ్మ.

*   *   *

గప్పించి ఆతల్లి గుణ్ణానధూకే కామమ్మ
యెదురుతడికెలువారు కప్పించినారూ గుణ్ణాన
నాలుగోపాలీ యేమనీపలికే కామమ్మ
కార్తీక పున్నాన తిరునాళ్లనాడూ పావయ్య
చూడవచ్చిన ప్రజలు తిరిగివెళ్లిరిగా ఆవేళ
మూడు రోజులుదాక దొరలువున్నారూ అక్కడను
మూడో నాడై చల్లారిపించె గుణ్ణామూ
మారెయ్యరూమాల అట్టెవున్నదిగా గుణ్ణంలో
మూరెడూపైజారు చెరుగువున్నాదీ గుణ్ణంలో
మంగళాసూత్రాన బొందువున్నదిగా కామమ్మది
వకచేతి గాజులూ వకకాలి మెట్టెలూ అట్టెవున్నవిగా గుణ్ణాన
యలుకలువపువ్వు పుట్టుకొచ్చిందీ గుణ్ణంలో

*   *   *

End :

.... చ్యాల వెంకమ్మ గర్భిణి వుండె అప్పుడూ
తొమ్మిది మాసములు మోసిందియేమీ వెంకమ్మ
తొలచూలు వెంకమ్మ కొడుకునూ గనెనూ వెంకమ్మ
మారెయ్య పేరెట్టి మన్నించి పిలిచే వెంకమ్మ
మలిచూలు కూతురు గలిగిందియేమీ వెంకమ్మకు
కామమ్మ పేరెట్టి మన్నించి పిలిచీ వెంకమ్మ
కారు బంగారపుయ్యాల తొట్లుచేయించే కామమ్మకు
గుళ్లోను ఆ తొట్టెయాలాడకట్టె వెంకమ్మ
వకనిమ్మ పండయ్యా వూగుతుందీ కామమ్మ

*   *   *

Colophon :

కామమ్మ చారిత్ర విన్నవారికి నీ భాగ్యములు
తియ్యక వుండునూ దీర్ఘాయు గలుగూ యెప్పటికి.

(వి-వి.)——

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథ పాతములు లేవు.

గోదావరీ మండలమందలి చామర్లకోటలో బ్రిటిషుదొర తనపుటారంభకాలమున జరిగిన సహగమన చరిత్రమొకటి యిందు వర్ణితము. తిరుపతి మారెయ్య యనువాడు కామమ్మయను కన్యను పెండ్లియాడి ఆమె కాపురమునకు రాలేదుగాన ఒంటరిగా, చెన్నపురమువచి, వాలేసు దొరగారియొక్క

నారేండ్లు పెద్ద బోయిగా పనిచేసి స్వదేశమునకు దిరిగివచ్చుచు డ్రోవలో వ్యాధిగ్రస్తుడయి వ్యాధి తోనే యింటికిజేరి తోడనే మృతుడయ్యెను. కామమ్మ తన భర్తతో సహగమనము చేయగోరెను కలెక్టరు ఉత్తరు వీయడయ్యెను కామమ్మ తన మాహాత్మ్యముచే లార్డు వాలీసు మీడోసు, పెన్నిస్ గెని, ఓక్సు మొదలగు దొరల నచ్చెరువొందించి సహగమనమునకు త్తరువును బొంది అప్పటికే దహనము జరిగిన పతియస్థులను తోడ నుంచుకొని చిచ్చుబెట్టికెను. సహగమన కాలమునం బై దొరలు కొందఱు చామర్లకోటకు వెళ్లి పై సంబరమును జూచిరట కామమ్మ మాదాసు వెంకయ్యయను నాతనికి 25 వరహాలను దన పెనిమిటి నగలను బహుమానముగా నిచ్చి తన చరిత్ర శాశ్వతముగునట్లు గ్రంథరచనచేయ గోరెనట. ఈ త్రదచనము ఆ మాదాసు వెంకయ్యదేకాబోలును. ఈ చరిత్రాంశము వాలీసు బెంగళూరు కోటను మీడోసు శ్రీరంగపట్టణమును గొట్టినతర్వాత శీఘ్రకాలమునకే జరిగినట్లున్నది.

No. 2502. కామమ్మ కథ.

KĀMAMMA KATHA.

Substance, paper Size, 14⅛ × 10¼ inches Pages, 54 Lines, 20 and 21 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, old. Mode of wriging, good.

Begins on fol 137-*a* The other works here in are 1-*a* Bobbilikatha, 61-*a* Kumararāmunikatha.

Complete

Same work as the above

(వి-వి)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.
పూర్వ వర్ణితగ్రంథమునకిది మాతృక
ఇందలి గ్రంథాంతరములు.—1-a బొబ్బిలి కథ 61-a కుమారరాముని కథ.

No. 2503. కీర్తనలు.

KĪRTANALU

Substance, palm-leaf. Size, 12 × 1⅛ inches. Pages, 7. Lines, 4 on a page. Character, Telugu. Condition, fair Appearance, old. Mode of writing, not good.

Begins on fol 13-*a* of the manuscript described under D No 1790.

Complete.

Contains songs on Saivism.

Beginning :

చంద్రశేఖర హరహర చంద్రశేఖరా
చంద్రశేఖర జంభారినుత శంకర నాస్వామీ నాలో లేవా ॥చంద్ర॥
ఎందు జూచినా అందేయుందువు ఇందుశేఖరా నాలో లేవా॥ ॥చంద్ర॥

End :

శివశివ యనమేలు తుమ్మెదా
శివుడనగ విన్నమేలు తుమ్మెదా

శివుని భక్తులాకు తుమ్మెదా
శివ శరణన్న మేలె ఓ తుమ్మెదా॥

(వి-వి) —

సమగ్రము. వ్రాఁత తిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాఠములెన్ని లేవు. శివస్తుత్యాత్మకమయిన కీర్తనలును, తుమ్మెద పదములు నిందుగలవు. కర్త పేరెఱుంగరాదు. ఇందలి గ్రంథాంతరమును డి. నెం 1790 రున జూచునది.

No. 2504. కీర్తనలు.

KĪRTANALU

Substance, palm-leaf Size, 16⅛ × 1⅜ inches Pages, 5 Lines, 5 and 6 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing, good

Begins on fol 14-*b* of the manuscript described under D No 2024.

Incomplete

Songs bearing on Śaiva Vēdānta.

Beginning :

శ్రీ గురుస్వామిని సేవించు మనసా
భోగ మోక్షములు పొందవే మనసా
నేనానిదైవము నిల్పవే మనసా
తానుగానీ తన్ను తలచవే మనసా

End :

తుచ్ఛవృత్తి నీకు తొలగెనే మనసా
స్వేచ్ఛలీలా సంచరించవే మనసా ! 60
గురుడు నేనూ నిన్ను గూడితీ మనసా
గరిమెజీవన్ముక్తి గలిగెనే మనసా
పావన రాజ్య సత్పదమీది మనసా
చేపట్టిసుఖలీలఁ జెందితీ మనసా
రేపు మాపులేని చోటనూ, గురుడ
రేపు మాపూలేని చోటనూ,

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు. శైవ వేదాంత విషయములగు కీర్తన లిందు గలవు. ఇందలి గ్రంథాంతరమును డి నెం 2024 రున జూచునది.

No. 2505. కీర్తనలు.

KĪRTANALU.

Substance, palm-leaf. Size, 5½ × 1¼ inches. Pages, 35. Lines, 5 on a page Character, Telugu. Condition, very much injured. Appearance, very old. Mode of writing, bad.

Incomplete

Contains some songs which are not of any value.

(వి-వి.)—

తునాతునకలైన యాకులు. చదువదగిన దశలో లేవు. వ్రాంత మంచిదిగాదు.
పాటలేవో కొలదిగానున్నవిగాని అవి చదువ గుడరవు. నిరుపయోగము.

No. 2506. కీర్తనలు.

KĪRTANALU

Substance, palm-leaf Size, 6⅛ × 1⅛ inches Pages, 15 Lines, 4 on a page **Character,** Telugu. Condition, injured. Appearance, old Mode of writing, not good.

Incomplete

Songs written in praise of God Rāma and Venkaṭaramana.

Beginning :

ఎన్నగాసూ రామ భజన కన్న మిక్కిలున్నదేమీ
సన్నుతించి రామచంద్రు దలచరే
కన్న విన్నవారి వేడుకొన్నదేమి ఫలము మనస
పన్నగాను భద్ర శైలపతిని వేడుకోగదే
పరమ ద్రోహియైన కాకా
సురదువచ్చి వేడుకొనగా, పరమదయతో
బ్రోచెగాక భంగపరచ జూచెనా !

End :

వీనులకింపుగ వింటిరె .. ..బుద్ధావతారు చక్కగ రామా !
రంగుగ తురగము నెక్కియుప్పొంగుచు నటియించినట్టి పుణ్య శరీరా
పంగుని కన్నను చక్కనిబంగరు కలికావతారా పావన రామా ॥
ఈ రీతి రూపులన్నియు కోరితి నీవే .. ..

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదిగాదు తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.
రామ వెంకటరమణ స్తుతి కీర్తనలు కలవు.

No. 2507. కీర్తనలు.

KĪRTANALU.

Substance, palm-leaf. Size, 6¼ × 1⅛ inches. Pages, 52. Lines, 5 on a page. **Character,** Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not good.

Incomplete

Contains a few songs in praise of God Rāma and a few erotic songs.

Beginning :

రామా సాకేత రాజ్యాలంకారా
రామా రావణాంతక రణరంగవిజయా ॥రామా॥

End :

సహాయముగా మీ దాసులకెల్లను
సామ్రాజ్య మియ్యవలె మేలుకో ॥
కొమరగిరి రామా కొలువు .... .

(వి-వి)—

అసమగ్రము వ్రాంత మంచిదిగాదు. తప్పులు చాలఁగలవు. శైథిల్య గ్రంథపాతములును గలవు.

శ్రీరామునిమీఁదస్తుతి కీర్తనలు, మఱికొన్ని శృంగార కీర్తనలును, చాటు పద్యములు నిందు గలవు

No. 2508. కీర్తనలు.

KĪRTANALU

Substance, palm leaf Size, 13¼ × 1¼ inches Pages, 7. Lines, 5 on a page Character, Telugu Condition, slightly injured. Appearance, old Mode of writing, fair.

Begins on fol 10-*b* of the manuscript described under D No 1858

Incomplete

Contains a few songs on Bhakti Sṛṅgāra and Vēdānta.

Beginning :

గురుకరుణా వచ్చెనమ్మ నేడు వచ్చినంతనే
పరముదెలిసితినొమ్మా నేడు.—
ముందుగా ముద్రజెప్పెనమ్మా ముద్రలోపలనే,
పొందుగా నాదము బుట్టెనమ్మా, నాదములోనే
బిందుకళలుద్భవించెనమ్మ, అండము తోడను
ఓంకుచూచి ముదమొందిరీ, బ్రహ్మానంద మాయెనిక, ॥గురు॥

* * * *

నిను బాసి తాళజాలరా వోరి నా సామీ
నిమిషమయిన నిలువ లేనురా, ఓరి నా సామీ॥

॥పల్లవి॥

పయిటా కొంగూతానే తొలగె పలుమారూనా పయిట్ట్రవేళ,
పంటనొక్కు అధరమిదుగో-రా, పాలిళ్లచూడు,
సరసూడా వైతేనూ నీవు, సరసములు సల్పరారా॥
సరసీజాక్షులానుగూడి నేరా ములెఱిగి ॥నిను॥

* * * *

అణుమాత్రములో నఖిలప్రపంచంబలరి నాదగోచరం బిపుడు నిరూఢిగా నాలింపగవలెరా। మూదం బై చిద్దు చిద్దుగా రూపమున మోసీ యుండవలెరా అతీపరంజ్యోతి స్వరూపమున అణగివెనగవలెరా, పాదుకొన్నా తప్ప ప్రామగ్గమున భావింపగావలెరా, రేచక పూరక కుంభకములనూ చూచి తెలియవలెరా!

(వి-వి)—

అసమగ్రము వ్రాంత మంచిదిగాదు. తప్పుల మయము. శైథిల్య గ్రంథపాతములు లేవు.

భక్తి శృంగార వేదాంత విషయకములయిన కీర్తనలిందు గలవు.

ఇందలి గ్రంథాంతరములను డి నెం 1858 రున జూచునది.

No. 2509. కీర్తనలు.

KĪRTANALU

Substance, palm-leaf Size, 10¾ × 1¼ inches. Pages, 11 Lines, 5 and 6 on a page Character, Telugu Condition, slightly injured Appearance, old. Mode of writing, not good

Incomplete

This contains lullaby addressed to God Sri Rāma and other Gods.

Beginning :

లాలి మాధవుడ లాలీ గోవింద
 లాలి అచ్యుతుడ లాలీ
లాలి కేశవుడ లాలీ హరిహరి
 రామ రఘురామ లాలీ.
మాణిక్య స్తంభములనూ అమరినవి
 అణిముత్తెపు చేరులూ
నాణెముగ క్రీడించినా, కుందనపు
 రాజులూ చేరుయ్యేలా ॥ల-౬॥
ఊఁగుమని యింతులూచా, పాడుమని
 పరమభాగవతులెల్లా
ఆడుమని రంభలాడా—ఉయ్యాల
 లూగు శ్రీరంగశాయీ.
చదువులటు ముచ్చిలించీ—సోమకుడు
 జలధిలోపల డాగినా
వెదకుటకు మచ్ఛమైనా—పరమాత్మ
 సుదతులూ చేరుయ్యేలా.
సురలు నసురలు మందరా—గిరితరచి
 తరచి మథనము చేయఁగా
గిరికింద తా కూర్మమై—వెలసినా
 సరసుబాడిరి పుయ్యేలా !

End :

ఓరామ నిను నమ్ముకున్నవాడను—నిను నమ్ముకున్నవాడ
నన్నొరుల వేడనియ్యక మన్నన చేసి పాలించవే.
సతతము నను రక్షించే చతురత నీకున్నపుడు, మతిచలించ నేటికే
సతతము శ్రీ భద్రాద్రిస్వామి శ్రీరామదాసపతివై నన్నవధరించవే ॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు. శ్రీరాముని మీఁదను, ఇతర దైవముల మీఁదను లాలి పాటలు, స్తుతి కీర్తనములునిందుఁగలవు

——

No. 2510. కీర్తనలు.

KĪRTANALU

Substance, palm leaf Size, $16\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches Pages, 2 Lines, 5 on a page. Character. Telugu. Condition, slightly injured. Appearance, old Mode of writing, not good.

Begins on fol 1-*a* of the manuscript described under D. No 1573

Incomplete

Songs in praise of God Rāma in mixed Telugu and Hindusthani language

Beginning :

యాదకరనా అవ్వల్లాకు, సూర్మ హమ్మద
సల్లిల్లాకు, అర్ధం ఆశఖశాహేదుల్లాకు,
వోసైలీ సమజకర చలనాజీ, సమజమేకు
చతర సధరనా, యాదసూరకే తఖఖభరనా
సమజకర కరసమజరకనా, సమజకర చెలనాజీ
దిల్ హైదరియామక్ హైమండల, హజాజకాసరసో
బిభరియా, ఆరజకరతేక బినసరియా॥ వోసైలీ॥
నికల ఆయాసూరేజోతే కమల ఖిఃఖిలధ
లింగెమోతీయే సబాయీయాదిలోంనేహోతి॥ వో॥

* * * *

End :

రామాతీర్థాది పలుకులోదీపా । కలికీ, అవు
తారమూ తురుకాదుభూపా । నిన్ను
బోలో కమీనేసునో పీర్మహం మాచసైనో
కేసీందమే నిజముదికానా । నిన్ను నమ్మితి, కెంకర
రహోనా నిన్ను నమ్మితి, రామయ్యారామా మమ్మా
మీరింతశాయజెల్లునా ? ... ...

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు. తుర కము, తెలుఁగు కలసిన రామస్తోత్రకముగు కీర నలింగుల వి

No. 2511. కీర్తనలు.

KĪRTANALU

Substance, palm-leaf. Size, 10 × 1¼ inches Pages, 256. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, not good.

Complete.

Contains miscellaneous songs written by different authors bearing on Bhakti (devotion) Sringāra (erotics) and Vēdānta (Philosophy)

Beginning :

పాహి లింగ నీవు యేల పల్కవూ మహేశ్వరా
చాల నిన్నె గొల్చితి చరణసేవ చేసితి

*   *   *   *

ఇతడే రామస్వామీ, మా కిక భాగ్యము కొదవేమీ।
సతతము శరణాగత సంరక్షణ వ్రతముగ
బూనిన యతికుల పతినుతు, డితడే రామస్వామీ
మా కిక భాగ్యము కొదవేమీ,
కోరిన కోర్కె లిచ్చూ మా కులదైవముగా వచ్చూ,
నేరుపు నేరము లెంచక కరుణా, సారము
జనుల కపారము చేసిన ఇతడే రామస్వామీ.

End :

దయాంకురు కామాక్షి - అయిభవభిన్నే
మయి దయాంకురు కామాక్షి ! దయాకటాక్షి
అయి విశాలాక్షి ! అతులిత మీనాక్షి, మయి
సుమసుకుమారే, సులలిత హారే, సురనుత
గుణవారే, మయి—
నయగుణశీలే నగాధిపబాలే నతజన పరిపాలే—మయి
త్రిభువనగేయే త్రియంబకజాయే, త్రిభువన మయిమాయే మయి
ఘనకచభారే, ఘనస్తనభారే కరధృత కల్హారే, మయి
దరసమకంఠే, ఆరాధితోత్కంఠే, సోదర వైకుంఠే, మయి

(వి-వి.)

సమగ్రము. వ్రాత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందు అనేకులు రచియించినవి అనేకవిధములయినవియునగు శృంగార వేదాంత భక్తిప్రత్యాత్మక కీర్తనములు గలవు

No 2512. కీర్తనలు.

KĪRTANALU

Substance, palm-leaf Size, 14½ × 1¼ inches. Pages, 7. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured Appearance, old. Mode of writing, fair.

Incomplete.

Contains songs bearing on Saivism.

Beginning :

అనాహతంబునను రెండార్లు హృదయంబునఁ

చెనసి వాయువునందు స్పర్శనమును

ఎనసిత్వక్కున భోగమిపుడు చరలింగమునకు

తనర పర్షించు నుత్తమయోగికి -జయ-

... . కంఠమునందు

పశమైన గగనమున పరశబ్దము

నసివాన వీనుల ప్రసాదలింగమునకు

యశముతోనర్పించు యతియోగికి -జయ ?

End :

మంగళము. రూపు నెమ్మది యిష్టలింగము...

రుచి ప్రాణలింగమునకూ | మంగళకు తృప్తి

నెమ్మది భావలింగమునకు పొంగికైవడి

త్రివిధ లింగములకు -జయ-

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతమంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములుగలవు.

శైవ విషయకకీర్తనము లిందుఁగలవు.

No. 2513. కీర్తనలు.

KĪRTANALU.

Substance, palm leaf **Size,** 17¼ × 1⅜ inches **Pages,** 36 **Lines,** 6 on a page. **Character,** Telugu. **Condition,** injured **Appearance,** old **Mode of writing,** fair.

Incomplete

This contains songs in praise of God Sri Rāma, Śiva and Ambika.

Beginning :

యస్మిన్ నామరూపాఖ్యాం యాదేవీ సర్వమంగళా |

తయోస్సం స్మరణాత్పుంసాం సర్వతో జయమంగళమ్॥

* * * *

పెద్దవేల్పులకు బుద్ధి కలుగజేయు విద్యాలగురువా |

వద్ద పార్వతికి ముద్దుజూపు శివుని పెద్ద కొడుకు

గుణపాలునకూ మ్రొక్కెదా మ్రొక్కెదా॥

* * * *

అంబావో భ్రమరాంబావో తుంబురు

నారదమును లెత్తిపాడేరు—అంబవో

చెలగుచు నవకోటి సిద్ధులుపాడేరు—అంబవో
శ్రీశైల భ్రమరాంబ శివుని పట్టపుదేవి

* * * *

End :

నవ్వొచున్నాడయ్యా యముడూ, నారా
యణునిస్మరణా మరచీ కొవ్వుచేత తిరిగే
కామక్రోధాతురుల నరుల జూచి—నవ్వు
చున్నాడయ్యా యముడు.
విప్రజన్మమెత్తి తగిన వేదోక్త కర్మము
గాంచి అప్రతిష్ఠవచ్చె నిష్ఠలాచరించే భ్రష్టుల
జూచి—నవ్వుచున్నాడయ్యా
స్నానము చన్నీళ్లజేసి మైనిండా విభూతిబూసి
మానవతులవలచే మదన ధ్యాన సంపన్నుల జూచి ॥
నవ్వుచున్నాడయ్యా యముడు—
మెడనిండా రుద్రాక్షలు వేసి జడలుదాల్చి
పరులధనము వెడలక్రియలనం పొందించి
చెడుగుల నడకలు చూచి—నవ్వుచున్నాడయ్యా—
పెండ్లాము బిడ్డలకొఱకు ఋల్లికిలించి తిరిప
మెత్తి వీళ్లగతి యేమని కడగండ్లబడే
వాళ్లి ...

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతమంచిదిగాదు. తప్పులుగలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.
శ్రీరామునిమీఁద శివునిమీఁద అంబికమీఁద పెక్కుపాటలు, నీతి విషయమునఁ గొన్నిపాటలు నిందుగలవు

No 2514 కీర్తనలు.

KĪRTANALU.

Substance, palm-leaf Size, 16½ × 1¼ inches. Pages, 42 Lines, 5 and 6 on a page. Character, Telugu Condition, fair. Appearance, old Mode of writing, fair.

Begins on fol. 28-*a* of the manuscript described under D No. 2024.

Incomplete.

Contains songs on Śiva and Śaivism by different writers

Beginning :

ఓన్నమశ్శివాయయనవే ఓ చిత్తమా
ఓన్నమశ్శివాయ యనిధ్యానాము చేసినంతామ
హెూన్నతముగా ముక్తిబొందావే ఓ చిత్తమా॥ఓం॥

* * * *

End :

సర్వయోగ శాస్త్రముల సాక్షి తెలియరా।
ఆత్మ, నిర్వికల్ప నిశ్చబ్దాని నీలోగానరా।
నిర్వికార నిర్మలాని నిత్యమనరా – మనకు।
నిర్వాయా గురు వీరేశ్వరుడే నిజదైవమనరా!
శివాయనరా, ఓం నమశ్శివాయనరా, ఆ।
భావాతీతుడైన గురుని భజనశాయరా!

(వి-వి.)—

అసమగ్రము. ప్రాంతమునుచివి. తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు లేవు.
శివస్తుతి, శైవ వేదాంత విషయకములగు కీర్తన లిందుగలవు. అవి వేఱువేఱు రచయితలవి.
ఇందలి గ్రంథాంతరములను డి. నెం 2024 రున జూచునది.

No 2515. కీర్తనలు.

KĪRTANALU.

Substance, palm-leaf. Size, 14½ × 1¼ inches Pages, 128 Lines, 5 on a page. Character, Telugu. Condition, injured Appearance, old. Mode of writing, fair.

Begins on fol 1-*a* of the Ms described under D No. 1398.

Complete.

Contains songs from Adhyātmarāmāyana and songs of Rāmadāsa, etc.

Beginning :

" కాంభోజిరాగం-త్రిపుట తాళం "

పాహిమాం శ్రీరామాయంటే పలుకవైతివి ॥
-నీ-న్నే మాపెట్టిదని చెప్పవో హెబాహెబా
హెబా హెబా హెబా హెబా హెబా ॥
ఇబ్బందినొంది యొకకరి బొబ్బబెట్టినంతలోనే
గొబ్బునగాచితివనీ జబ్బుశాయకా,
నిబ్బరముగా నేనెంతో కబ్బామిచ్చి వేడుకొన్న
తబ్బిబ్బుసేయకు రామ! అబ్బ బ్బ బ్బ బ్బ
బ్బ బ్బ బ్బ—పాహిమాం॥
సన్నుతించువారినెల్ల మున్నుదయతోజూచి
మన్నన నేలితివని విన్నవించితి, నావిన్నపము
నీకెంతో కన్నడ చేసేవనీ నిన్నటికి
నమ్మరామ రన్నన్నన్నన్నన్నన్న॥ పాహిమాం॥
సయ్యనా భద్రాద్రిస్థాన నివాసుడే దిక్కాని
వెయ్యారు విధముల నుతిచెయ్యసాగితే
నెయ్యుడ శ్రీరామదాసు కుయ్యాలించి ప్రోచేవోనీ
వయ్యారము చూడదోచదయ్య
య్య య్య య్య య్య య్య య్య

End :

వెతుకులాడనేల తత్త్వము హితవు
తెలిసినపుడు

* * * *

నదులకేగనేల నరగురు నండజేరినపుడు
పొదలుచు సద్గురు పదములు బొందితె
కదలని బ్రహ్మం కన్నులజూచుచు॥ వెతుకులాడనేల॥
వాదులాడనేల జగన్నివాసు దెలసినపుడు
కాదని మమతలు ఖండింపుచుదా
వేదార్థంబుల విధము దెలపుచు॥
వెతుకులాడనేల తత్త్వము హితవుతెలిశినపుడు॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంతలతిన్నదిగాదు. తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములుగలవు. రామదాసు కీర్తనలు, అధ్యాత్మరామాయణ కీర్తనలు, మొదలగునవి యిందుగలవు.

ఇంపలి గ్రంథాంతరములను డి. నెం 1398 రున జూచునది.

No. 2516. కుమారరాముని కథ.

KUMĀRARĀMUNIKATHA.

Substance, paper. Size, 12⅜ × 8½ inches Pages, 149 Lines, 22 on a page. Character, Telugu Condition, fair Appearance, old Mode of writing, very good.

Begins on fol 122-*a* of the MS described under D. No. 697.

Complete.

Written in the form of a popular ballad, in colloquial Telugu the work under notice gives an account of Kumāra Rāma, son of Vīrakumbhini (Vīra Kampilīrāya) who was the king of Vasavalli (Hosamale) and his battle with Asanalli Khan, king of Delhi, in which Kumārarāma died, overpowered by his enemies The name of the author is not known.

Beginning :

ఇది కథ యిదిమార్గ మినుపింతు వినుడీ,
వోపురజనులార పుణ్యాత్ములార,
అది-యట్ల కథయనగ అనగ వినుపింతు, ఆ యంటి

విరుపాక్షి ఆనెగొందిభూమి కెంపిలి గంగావతనియేటి గ్రామదేవతాయు వీరకుంభిణిరాజు విక్రమార్కుడట, అతనికి నిజరాణి ఆలికులవేణి, ఉత్తరకాంబోది యన్నదే వసవల్లి దుర్గము, ఆవసవల్లి యేలేవారు యెవరంటె, రాజు వీరకుంభిణి మహారాజు ఆ రాజుకు యిల్లాలు ఆది (8) యాలదేవి, పుట్టి పన్నెండు పెరిగి పన్నెండు పన్నెండు పన్నెండు యిరువైనాలుగు యేండ్లువెళ్ళను నగర సంతానంలేక నొయ్యరానినోములు పట్టరాని వ్రతాలు ఆకల్లాపత్రిగా నోమెను॥

* * * *

స్వామీ ప్రత్యక్షమైనాడు॥ తంధన్నాతానే॥

*　　*　　*　　*

చిన్న వాడికినీ పేమి
కొమార రామయ్యో
పేరు బెట్టూమన్నాడు
నీవక్కా బాలాకు
కత్తి దెబ్బా తగలదుగా
తుపాకి దెబ్బను చావదుగా
అట్లా నీకూయిచ్చానూ ॥తంధన్నా తాని॥

*　　*　　*　　*

......మరి దాదిసంగ
(ఇదే నీలవేణి-రాణికిc బుట్టినింటి బారరణమిచ్చినదాసి)

కొమారుణ్ణి యేమని పిలువనయ్యా మహప్రభో పందున పుంట్టిందె తొలక, తొలకను పుట్టిందె పండు, విచారించగా రెండు వకటిగానే వున్నది దాదిసంగ కొమారుడు పోలిక రాముడు అని పిలువ మన్నారు.... .. ..

End :

స్వామి పూలా రథము పంపెనూ

*　　*　　*　　*

బొందితో కైలాసం
వారిని తీసుకవెళ్లిరి
పాచ్చాపులేచూచిరీ
యింతవారలని యెరుగాము
యెరక్కా మేమూ పొడిచితిమి
కుల్లాయిలు తీసీరి
వంగిసలాములు చేసీరి
వీ రాఘుంభిణిరాజూను
తముదురు కేపిలిపించి
కొమాళ్లువెళ్లినసంగాతి
రాజుకు తెలియచేసీకి
రాజు దుఃఖాపడగాను
ఝు డియాకూ వో రాజా
వనపల్లి భూమూలూ
నీకు జాగీరుగ యిచ్చామూ
నీ పేలుకోమన్నారు

*　　*　　*　　*

సుఖోసాయంగ మహారాజా
రాజ్యమేలుతూ వున్నాడు

Colophon :

కొమార రామయ్యకథ విన్నవారికి అనేక సౌభాగ్యములు పొందుదురు ?

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత చక్కనిది. తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఆనెగొందికి సమీపమునయుండు వసవల్లి దుర్గమునకు రాజైన వీరకుంపిణియను రాజు కొడుకు కుమార రాముడనువాడు శత్రురాజులను యుద్ధమున నోడించి తుదకు డిల్లీపాదుషాయగు అసనల్లిఖానునితో యుద్ధముచేసి తురుష్క బలమును మార్కొన లేక వారిచే మృతుడగు కథయిందు వర్ణింపబడినది. తంథానె తానెయను సూతపదముగల గేయరచనమిది వాడుక భాషలోనున్నది. కర్తపేరిందు గానరాదు.

No. 2517. కుమారరాముని కథ.

KUMĀRARĀMUNIKATHA

Substance, paper Size, 14⅛ × 10¼ inches Pages, 147 Lines, 24 on a page **Character,** Telugu Condition, very much injured Appearance, old Mode of writing, good.

Begins on fol 61-*a* of the MS described under D No 2502

Complete

Same work as the above

(వి-వి)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.

పూర్వము వలె.

డి. నెం 2516 కు ప్రతి కిది మాతృక.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 2502 రున జూచునది.

No. 2518. గాంధారి కథ.

GĀNDHĀRIKATHA

Substance, paper Size, 12 × 9¼ inches Pages, 196 Lines, 20 on a page **Character, Telugu,** Condition, good Appearance, old Mode of writing, very good

Begins on fol 1-*a* The other work herein is 99-*a*. **Bālanāgamma Katha.**

Complete.

This is a popular ballad in colloquial Telugu the story of which is as follows :—

King Māndhāta of Valugonda had a son Soyita and a daughter Padmagandhi. Padmagandhi was married to king Vaśapati of Tārasila. Padmagandhi had a daughter called Gāndhāri whom she wanted to give to her brother Soyita in marriage. But Gāndhāri married Bālarāju of Sundaragiri, son of Gāndivarāju and Vēḍukarāmakka and a nephew of Vaśapati

Beginning :

ఇది కథ ఇదిమార్గం వినుపింతు వినుడి

పురజనులార వో పుణ్యాత్ములార

ఆదియట్లు కథ యనగ వినుపింతు
ఆయంపి విరుపాక్షియని గొంది భూమి
కెంపిళ్ళ గంగావతని యేటిగ్రామ
దేవరాను—వీరకుంభిసిరాజు విక్రమార్కుడగుటు
అతనికి నిజరాణి అలికులవేణి
ఉత్తర కాంబోదియన్నదే తారశిల పట్టణము
యేలాగంటి దంటే
ప్రొద్దోయిచూచిన పొన్నపూసినట్లు
జామాయి చూచిన జాజిపూచినట్లు
నెబ్బరనేరేళ్ల మోదుగుపూచిన చందం
ఆదిగాక—ఇంటింట నాతికడములు ఇరువైన మేడలు
పాడుగాటి మిద్దెలు భువనశ్వారాలు
అడుగడుగు బావులు కోట కూటములు
చిరమల్లె సాలలు చిత్ర సాలలూను
ఆపట్నం యేలేరాజు యెవరంటే
రాజు వశపతిరాజు ఆ రాజు యిల్లాలు
దేవశిరోమణి దేవపద్మగంధి
పుట్టి పన్నెండూ పెరిగే పన్నెండూ
పన్నెండు పన్నెండు ఇరవైనాలుగు యేళ్లు వెళ్లెను.

సరిగ సంతానఫలం లేక నొయ్యారాని నోములున్నూ, పట్టరాని వ్రతాలున్నూ పట్టెను. అందు నా సంతాన ఫలం అందదాయెను. ఆకంతా పత్రిగా నోమెను. కాశీ తీర్థం గంగకు నోమెను, గంగ తీర్థం కాశికి నోమెను. రాతిరాతికి మొక్కెను, గుంటిగుంటికి మొక్కెను, పెండిళ్లు లేని పేద బ్రాహ్మలకు పెళ్లిళ్లు చేయించెను.

End :

ఆవేళ తారసీల పట్టాము వారు అల్లుడికి చదివించే వాలుగొండపట్టాము మేనవక్కకోడలికి చదివించే సోయితుడు అయిదోనాడు రవారి ఆదియకంక లేమీ కంకణాలు యిప్పిరి సోయిత మహారాజేమీ వాలుగొండ పోయినాడు బాలరాజు తల్లితండ్రీవారి భూమి కెళ్లిరి గాంధారి తలితండ్రీవారి భూమికెళ్లిరి గాంధా- బాలూడూ సోబోవక్కపాయానావారు రాజ్యమేలుతున్నారు. గాంధారి చరిత్ర విన్నవారికి తొలగిపోవును దోషములు. కలుగుచుండు భాగ్యములు ఆలకించి విన్నవారికి ఆవుల మందలు యేమీ కోరివిన్నవారికి కొడుకులు కొమార్తలు గలిగి అయిదో తనము గలిగి ఆయుస్సులు కలిగి పాడి పంటలు గలిగి సుఖంగావుందురు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంధపాతములు లేవు.

వాలుగొండపట్నమేలే మాంధాత రాజుకు సోయితరాజు అని కొడుకు, పద్మగంధి అని కూతురు ఉండిరి. పద్మగంధి, తారశిలపట్టణమునేలు వశపతి రాజు భార్య. ఆమెకు గాంధారియనునామె

కూతురు. పద్మగంధి తనకూతురైన గాంధారిని తన సోదరుడయిన సోయిత రాజుకచ్చి పెండ్లి సేయ దలచెను. పశపతిరాజుకు సోదరి వేమక రామక్క యని సుందరగిరి పట్టణమేలు గాండీవరాజు భార్య యుండెను. నారికి బాలురాజని కొడుకుగలడు. గాంధారి సోయితరాజును దిరస్కరించి యా బాలురాజును పెండ్లాడు కథయిందు వర్ణితము. "తంధానతానా" అను ఊతపదముగల గేయరచన మిది ఇందలి భాష పామరులవాడుక భాష. ఎడనెడ మంచిమంచి పలుకుబళ్లున్నవి. రచయిత పేరెఱుంగరాదు.

No. 2519. గాంధారి కథ.

GĀNDHĀRIKATHA.

Substance, paper Size, 13¼ × 9½ inches Pages, 181 Lines, 21 on a page Character, Telugu Condition, injured Appearance, old Mode of writing, fair

Begins on fol 1-*a* The other work herein is 95-*a* Bālanāgamma Katha.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము వ్రాంత మంచిది. తప్పులు చాలగలవు. శైథిల్య గ్రంథపాతములున్నవి.

పూర్వము వోలె.

ఇందలి గ్రంథాంతరము —95 అ బాలనాగమ్మ కథ.

No. 2520. గీత గోవిందము.

GĪTAGŌVINDAMU

Substance, paper Size, 9⅞ × 10⅝ inches Pages, 68 Lines, 20 on a page. Character, Telugu. Condition, good Appearance, new. Mode of writing, fair.

Incomplete

This is a Telugu rendering by Venkatanārāyana Kavi of the Sanskrit work Gītagōvinda by Jayadēva

Beginning :

వ. లక్షణోపరిణయ కృష్ణవిలాసాది సంస్కృత ప్రబంధంబులును, మదన గోపాల విజయ రసో త్తరంగిత త్రిలింగ భాషాకృతి ప్రతానంబుల నుపమోత్ప్రేక్షా ముఖార్థాలంకార వృత్త్యను ప్రాసాది శబ్దాలంకార భాసురధ్వని గుణీభూతవ్యంగ్య చిత్ర విచిత్రత ప్రఖ్యాతోత్పాద్య మిశ్రవృత్త విఖ్యాతం బుగా రచియించి రసిక మనోరంజన నిదానంబును రమణీయ రాధికారమణ శృంగారా వదానంబును విద్వజ్జనానంద సంధానైక తానంబును, మృదు మధుర పదవితాన.........సకల సద్గుణ నిధానంబగు గీత గోవిందాభిధాన కృతి ప్రధానంబు ప్రశస్త గోష్ఠీపాక సంవిధానంబుగా రచింపుమని సబహు మానంబుగా కర్పూర..... ....

* * * *

శా శ్రీరాధా వనితాదిపల్లవ మృగాక్షీరాజి విద్యుల్లతా

వారంబైతగ......తెరద దీప్త స్నీలధారాధర

స్ఫోగాకారతనుండు నా మదనగోపాలుండు వెల్లంటుకా
వేరత్యా వరనందనుం గసపఖృధ్వీనాథునిన్ బ్రోవుతన్.

Colophon :

ఇది శ్రీమదన గోపాలకృపాలహరి విశంకట కటాక్ష వీక్షా సమాసాదిత క్షోదక్షమ లలిత కవితాల తాల వాలతాభాసి వాశిష్ఠ వంశకీర్తి ప్రతిష్ఠాసంపాది బుర్గ్వేది రామధీమత్కుమార తిర్మల సుధీమణి సుధా జలనిధాన కల్పతరు వదప్పకొండార్య వరపౌత్ర వేంకటపతి సుకవిపుత్త్రి చిత్రభాషా నిరాఘాట నాటకాలంకార మర్మకర్మ బ్రహ్మవాదితా కుమారిలకుల కుమార కవిరాజ కంఠీరవ బిరుదాంక వెంకటనారాయణార్య ప్రణీతంబైన గీత గోవిందాభిధాన కృతి ప్రధానంబునందు చతుర చతుర్భుజ మను దశమాశ్వాసము.

End :

ఉ. పానుపు చెంతకున్ జనెదు భామినిఁజూచి సఖీవితానముల్
తేనిపన్ రచించుకొని లేచి ... వైచనన్ రమా
జాని మొగంబుకఁతు రణసజ్జత గన్గొనఁదత్ప్రియాళిసం
తానము తోడనిల్వెడలె నానయునానయు బూనె-నోయనన్

*   *   *   *

క. మసూరి కృతలోలా
కస్తూరీ తిలక ఫాల కంసవిఫాలా
మస్తకభృత శిఖివాలా
హస్తకలిత వేణునాళ పాట కచేలా!

(వి-వి.)—

అసమగ్రము.—ఆదినుండి ఏకాదశాశ్వాసమున కొంతదాకఁ గలదు వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యములేదు. గ్రంథపాతములు చాలఁగలవు.

జయదేవకృత గీతగోవిందమునకిది తెల్గుసేఁత. కవిరాజకంఠీరవ బిరుదాంకుఁడు బుర్గ్వేది వేంకట నారాయణ కవి దీనికిఁగర్త. విశేషములకు దాహృత గ్రంథ భాగముగాంచునది.

No. 2521. గుత్తెనదీవి రామాయణము.

GUTTENADĪVI RĀMĀYANAMU

Substance, palm-leaf Size, $14\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 73. Lines, 6 and 7 on a page Character, Telugu Condition, injured Appearance, old Mode of writing, fair

Begins on fol 99-*a* of the MS described under D No 1398.

Complete.

The story of Rāmāyana is described in this and the work is dedicated to God Hanumān worshipped at Guttenadīvi in Gōdāvari district.

Beginning :

శరణు శరణు దేవా మహానుభావా
[illegible]

పరమదయాకర కరుణించవేనన్ను
కరుణా సాగర !
శరణు రావణ కుంభకర్ణాదులుమించి, దేవత
లనుబట్టిదెచ్చి బాధించి, వేయివేల విధముల
వేడిరి మించి ఆవధమూసురలు ఆనతిచ్చిన
మీకు శరణు శరణు దేవా ?

*　　　　*　　　　*　　　　*

అనియిట్లు దేవతలందఱనీవు వనచరు
ల్వేగరావలెనన్నావు, తరుణిశేషునినో
దరుగమ్మన్నావు, హరుని గుత్తెనదీవి
హనుమా, శరణు శరణు దేవా.

End :

రామగినవె గుత్తెనదీవిధామునికినిగా
రాముడిచ్చె బ్రహ్మపదవి రమ్యముమరగా
కోమలాంగి వానిభాగ్యమేమనగ వచ్చును
మనము రాము గొల్చియుండాము రావె
వేగముగా, ఎట్టి నీచుండైనగాని యేక చిత్తు
డై మదిని వట్టిమాటలాడి చాల తొట్టి పడకను,
పట్టాభిషేకమహిమ పరగ
విన్నవారికెల్ల గట్టిగాను రాముడు పదవి
గలుగజేసెనూ.

మంగళారతి.

కరుణాకరునకు పంకజమిత్ర వంశ్యునకు
పరమేశునకు లోకపాలునకును,
కరిరాజ వదనునకు ? ఘననీల వర్ణునకు
కరుణాసాగర రమాకాంతునకునూ ||జయమంగళం||
మంగళం మంగళం మార్తాండ తేజునకు
మంగళం మారీచ మర్దనునకూ మంగళం మదను
తండ్రికి జయాజయ మంగళం శ్రీరామా
హితపతికినీ జయమంగళం .....

గ్రంథాంతమందీ వ్రాంతగలదు :—

"ధాతనామ సంవత్సర ఆశ్వీజ శుద్ధ 2 ఆదివారం రోజునకు గుత్తినదీవి రామాయణం ప్రతినున్న క్రమానను కూనం రెడ్డి చిన రామకృష్ణమ్మ వ్రాసెను."

(వి-వి.)—

సమగ్రము. వ్రాంతమంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

గోదావరి మండలమునగల గుత్తెనదీవి పురమున వెలసిన హనుమంతుని కంకితముగా గేయరూప ముగా రామాయణమిది గలదు గ్రంథకర్త హనుమంతుడను పేరుగలవాడేని కావచ్చును.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1398 రున జూచునది.

No. 2522. గేయములు.

GĒYAMULU.

Substance, palm-leaf Size, 15¼ × 1¼ inches Pages, 63. Lines, 5 and 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good

Begins on fol. 1-*b*. The other work herein is Cātupadyamulu 33-*a*.

Incomplete.

Contains songs mostly of erotic nature Written by different writers A few moral and humourous songs are also found in this Many of the songs are dedicated to various poets and Gods worshipped in different places

Beginning :

పల్లవి.

ఒళిరా వైరాగ్యమెంతో బాగైయున్నదీ, చం
చలమైన మనసు నిశ్చలమైయున్నదీ
బళిరా వైరాగ్యమెంతో బాగైయున్నదీ
అరిషడ్వర్గములందై అంటకున్నదీ శ్రీ
హరినామస్మరణ జిహ్వకనువైయున్నదీ మనసు,
గురుపాదాబ్జములందే కుదురైయున్నదీ చిత్త,
మిరువైయారింటివారి కిరవైయున్నదీ
పరులాధనము పెంచుపగిదైయున్నదీ అల్ల
పరభామలందె మాతృభావమున్నదీ, నాకు
పరతత్త్వమందె బుద్ధి ఒలువైయున్నదీ

*　　　*　　　*

రేగుప్తి రాగము-పల్లవి.

నీవేనా శాస్త్రిము, నాచేతకానుంటే
నీయక్కమటియొక్కతే, అదిగాకుంటే
దానక్కయింకొక్కతే
పాపో యెవత్తైన పుణ్యానికి రాదు
దేవరంభలైన తేతెమ్మనపోదు
అతి మోహమునవచ్చి మడుగూలపైవ్రాలి
బతిమాలిననాటి బలిమె యొక్కడపోయె
పతకమిచ్చినగాని పలుకనంటివి నాతో
మొతుకూలు చల్లితే క్షితిలో కాకులు లేవే.

End :

పంతువరాళి త్రిపుట పల్లవి.

ఎంతో పేదవాడే వేణుగోపాలు
డెంతో పేదవాడే
అంతా పేద కాకుంటే అలనాడు కుచేలుని
అటుకులకే చెయిచాచునా ||వేణుగోపాలు డెంతో||
పండా మంచమేయుంటే భావజజనకుడూ
పాముపై పవళించునా ఉండా యిల్లే ఉంటే
పుండరీకాక్షుడు ఉదధివాసము చేసునా
అండా వేరేయుంటే అచ్యుతుండాదనుజానీ
అవని దానమడుగునా ఓ చెలులార !
కట్టావస్త్రమెయుంటే కంసవైరి గోపాంగనల
చీరలాసించునా పొట్టనిండితే కాగి పారి
గిల్లజారబడి పాంచివెన్న ముచ్చిలీనా
గుట్టాగలిగియుంటే గోవిందుడీలాగు
గోపులబాగాచునా, ఓ చెలులార ! ||ఎంతో||
పరిపాటివాహనమే ప్రద్యుమ్ననకునుంటే
పక్షినెక్కి తిరుగునా గుఱ్ఱైనవాహనమే
మురహరునకునుంటే గరికిపోచ బట్టునా
దరివేరేయుంటె శ్రీధరుడనిశము నిజ
దాసుల కంచజేరునా ఓచెలులారా ! ||ఏంత పేదవాడే||

(వి-వి.)—

సమగ్రము. వ్రాంతి చక్కనిది. తప్పులు లేవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు.

ఇందు చాల శృంగార పదములు అనేకులు రచించినవి గలవు. నీతి హాస్య స్తుతి విషయకములును గొన్ని గలవు. బెజవాడ, కొలూరు, వేమకోట, కందుకూరి వీరేశలింగ కారి (రాజమంద్రిలో నీనడుమనుండిన వీరేశలింగము పంతులుగారు కారు) కురుగంటి, విజయనగరము, పెతపాడు, సింహాద్రి నరసింహస్వామి, ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి, కంచిపురీశ్వరుడు ఇత్యాది గ్రామ దేవ కవి నామాంకితములగు పెక్కు గేయములున్నవి.

ఇందలి గ్రంథాంతరము 33వ చాటు పద్యములు.

No. 2523. గేయములు.

GĒYAMULU.

Substance, palm-leaf. Size, 16 × 1¼ inches. Pages, 14. Lines, 4 and 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 1-*a* of the MS described under D. No. 1399.

Incomplete.

Contains some miscellaneous songs.

Beginning :

నంద నందన గోపాలకృష్ణా నవనీతచోర
గోపాల . నోద్ధార గోపాల ॥ 2 ॥
కందర్ప శతకోటి సుందార శుభకార మందహాస శ్రీ గోపాల ॥ 3 ॥
బృందావన గోపాంగనానంద చంద్రానన శ్రీ గోపాల ॥ 4 ॥

* * * *

గోవిందుడే వేల్పు కోపమే పగదాయ
దైవబలమే బలము ధర్మమే జయము ॥ గోవిందుడే వేల్పు ॥
కరుణయే చుట్టంబు గాయత్రియే జపము
పరపీడనమే మహా పాతకంబు
మరణమే భయము అభిమానమే భూషణము
పరహితమె సుకృతంబు ప్రాణమే తీపు ॥ గోవిందుడే వేల్పు ॥

End :

కులమెంచగానేల గుణమే కారణము
కులబిందు కులమాయ కులమెక్కడివేది॥

* * * *

కశ్యప భరద్వాజ గౌతమ గార్గ్యేయ శుక
శౌనకాది మునీశ్వరు లెవ్వరు, వ్యాస
వాల్మీకాది వశిష్ఠ ముఖ్యులైన ..
యోగులే కాదా॥ కులమెంచగా నేల గుణము కారణము॥

(వి-వి)—

అసమగ్రము. వ్రాత మంచిదిగాదు. తప్పులున్నవి శిథిల్య గ్రంథపాతములు గలవు.
వేదాంత విషయక గేయము లిందు గలవు
ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1399 లున జూచునది.

No. 2524. గేయములు.

GĒYAMULU

Substance, palm-leaf Size, 13¾ × 1¼ inches Pages, 38 Lines, 7 on a page Character, Telugu Condition, slightly injured Appearance, old Mode of writing, fair.

Complete

Contains songs on Bhakti vēdānta, etc

Beginning :

....., పాడిగేదెను బంధించి పితికిన నీరుగలయునియట్టి పాలివి, నెలతలారా! పాలుగొనరే, పాలుగొనరే
అమ్మలారా పాలుగొనరే వాడవాడల నీరుగలయనియట్టి పాలివి నెలతలారా! పాలుగొనరే ॥
గట్టిగా నట్టికల నుట్టిబిలికియు, పెట్టియా ప్రళయాగ్ని మీదను అట్టుకట్టగ కాచి తామసమారగా

బోశి పట్టుకొని గురువాక్య తత్త్వము చిట్టిముత్యంబంత తోడిడి, గట్టు తెలిసిన వారికిదుగో గట్టిపెరుగిదుగో పెరుగు గొనరె॥

End :

ఏమాని కోరితివే జంగమయ్యను, ఏమమ్మజగదీశ్వరీ, భామారో నీ కెట్లు ప్రేమ పుట్టెనో కాని యే మాని చెప్పుదునే కామితార్థము జెందు తెలుగని కామవైరిని గోరితివి నీ నోము ఫలమిట్లుయ్యో మాటల కేమిటికి నా భాసునాతే॥ ఏమాని కోరితివే !

* * * *

సన్నుతాంగికో శ్రీ భీమవరముననున్న శ్రీ భీమేశలింగని ఎన్ని దినముల గూడుకొని నన్నిలచితివి, జగదంబ గౌరి ! ఏమాని కోరితివే జంగమయ్యను॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గలదు. గ్రంథ పాతములు లేవు.

భక్తి వైరాగ్య వేదాంత స్తుతిపరములయిన గేయములు పెక్కు లిందు గలవు. పలువురు రచించినవి.

No. 2525. గేయములు.

GĒYAMULU

Substance, palm-leaf Size, 14½ × 1 inch Pages, 48 Lines, 5 on a page Character, Telugu. Condition, slightly injured. Appearance, old Mode of writing, fair.

Begins on fol 18-*a* of the MS. described under D. No 2020.

Incomplete

Contains songs on Bhakti and Sṛṅgāra.

Beginning :

జయ మంగళం శుభ మంగళం
మంగళము మంగళము మధువైరి రాణికిని
మంగళము కమల కోమల పాణికి
మంగళము వరకీర మంజుతర వాణికిని
మంగళము సమదబంభర వేణికి॥ ॥ పల్లవి ॥

* * * *

వీరా యీ చలమేలరా శ్రీ అర్ధనారీశ నను నేలరా
తారసిల్లి మరు డీరసమునవిరి
నారాసముల చలపోరుచు నేయంగ
సారెకు నీపద సారాసాముల నెద
గోరివచ్చితిర కూరిమిమీర ॥ పల్లవి ॥

End :

బంధుపోషునకు భాగ్యవిశేషునకు
సింధుగంభీరునకు మంగళం

బంధుర నీతి యుగంధరునకు......హరికిని మంగళం॥
బిరుదం తెంబరగండ బిరుదాంకునకును
శరణాగత రక్షణశాలికిని
స్థిరముగ సింహాసనాసీనుడై
కరమొప్పు చిక దేవ ఘనునకును

(వి-వి.) —

అసమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పు లున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.

భక్తి, శృంగార విషయకములగు గేయము లిందున్నవి. కొన్ని యాకులమీద ఔషధ యోగములు తాళ లక్షణములును గలవు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 2020 రున జూచునది

No. 2526. గేయములు.

GĒYAMULU

Substance, paper. Size, 12¼ × 7¾ inches Pages, 27 Lines, 16 or 17 on a page Character, Telugu. Condition, fair Appearance, old Mode of writing, fair

Begins on fol 85-*a* of the MS described under D. No 1801

Incomplete.

Contains some songs on Saivism and Vaisnavism The name of the author is not known.

Beginning :

నాదాము చెవులా వింటానె, నాసికాగ్రమె చూచుము, నాద వీర మెక్కితినమ్మా యెక్కినంతలో ఆదిత్యు డుదయించెనమ్మా, ఉదయించినపుడె పాదుకొన్న నడినెత్తిలో పండువెన్నల బయలంది ॥ పల్లవి ॥

Fol. 87 B.

* * * *

మానావమానం బని యద్ధిమానం బెన్నడులేని తానసగా నేరని శివధ్యానం బౌనెన్నటికో, ఆనంద బాష్పములు తన మేన పులకలు దోపగను లోకైకలింగములో నా చిత్కళలో లీనంబౌనెన్నటికో॥

* * * *

End :

ఆకాశ అక్షరమందు ఆడుచూ ఉందును, ఇరువైఅయిదు తత్త్వంబులై ఇరువైఅయిదు గణంబులై ఇరువైఅయిదు గురు ఆళ్వారులై ఈ ప్రణవానకు ద్వయమై కదిలె మిదితే పసులవారై యుందురు॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత తిన్ననిదే. తప్పు లున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు

శైవ వైష్ణవ వేదాంత విషయకములగు గేయము లిందు గలవు. కర్త పేరెఱుంగరాదు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1801 రున జూచునది.

No. 2527. గేయములు.

GĒYAMULU

Substance, palm-leaf. Size, $11\frac{1}{2} \times 1$ inches Pages, 12. Lines, 4 on a page Character, Telugu. Condition, slightly injured Appearance, old Mode of writing, not good

Begins on fol 13-*a* of the MS. described under D No 1482

Incomplete.

Contains songs addressed to God Venkatesvara and Narasimha worshipped at Kadiri The name of the author is not known

Beginning :

సోముకాసురుని చంపి సాక్షి నోరు దెరచితివో, భూమి మోవ లేక వ్యథబుట్టి నోరు దెరచితివో, ఆము కొని కిటి రూప అమరి నోరు దెరచితివో, స్వామి యెరిగింపుమీ మహిమా భీమ హేమాక్షు భేదించి నోరు దెరచితివో ॥ ౧ ॥

End :

వీరావతారునకు విభవ గుణశీలునకు
క్షీరాబ్ధి శయనునికి శ్రితరక్షునకు
కారుణ్య శాలికిని కదిరిపుర నిలయునకు
ధీర వేంకటపతికి స్థిరమతికిని
జయ మంగళం శుభ మంగళం॥

దీనికి దర్వాత కన్నడ గేయ మొకటి గలదు

(వి.వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పు లున్నవి. గ్రంథపాతము లేదు. శైథిల్యమించుక గలదు. కదిరీపురములోని వేంకటేశ్వరస్వామిమీది పాటలు, నృసింహస్వామిమీది పాటలు నిందు గలవు. కర్త పేరెఱుఁగ రాదు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1482 రున జూచునది.

No. 2528. గేయములు.

GĒYAMULU.

Substance, palm-leaf Size, $6\frac{3}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 15 Lines, 4 on a page Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair

Begins on fol. 43-*a* of the MS. described under D. No. 1878

Incomplete

Contains a few erotic songs.

Beginning :

లలనా నే తాళగలనా ఓ యమ్మలార
లలనా నేనిక తాళగలనా లలనరో కనకపురి
వనవాసుం డలుకఁజేసి నన్నలయించెనె వో ॥ లలనా ॥
మదను డదుగో వచ్చె చూఁడు, విరులా బాణము లనెద

బూని వెయా జూచినాడు అదియూంగాక అదనని
మది బెదరగ మగకొదమ తుమ్మెద కదుపుల
రద నదనశాయ వో లలనా॥?
ఏలా వలచితినే ఓ బాలా యిద్దారిలోన
జాతీ మేలయితే కాడాజాలా, అనుదినమును
నామనమునఁ బెనగొని కొనసియున్న దానను
దాన వో లలనా నేనిక తాళగలనా॥

End :

కన్నె తావీ చెట్టుకిందా, సన్న సూదులు నే దంచంగా సన్నజేరి సున్న మడిగేవు ఓ నా ...కాడా దాని భావము నీకు తెలుసూనా? కంచి మేకా పాలు దెచ్చి పెంచుకొన్నా నా కురూలు వక్కనాటి వలపుకోసామే, ఓ నా వైలూకాడా, పంచదారా పందిటిలో మంచు తేనె వానా గురిసె, కంచు గుబ్బలు మంచున దడసెరా ఓ నా వయిలు కాడా దాని భావము నీకు తెలుసూనా?

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పు లున్నవి. శైథిల్యము గలదు. గ్రంధపాతములు లేవు.

ఏవో కొన్ని శృంగార గేయములు గలవు. రచయితల పేళ్లు లేవు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1878 టున జూచునది.

No. 2529 గేయములు.

GĒYAMULU

Substance, palm-leaf Size, 6 × 1½ inches. Pages, 256 Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 1-*a*. The other work herein is 129-*a* Gangāgaurīvilāsamu (Yakṣa gānamu).

Complete

Contains some devotional songs suitable for singing at prayer time and also some songs on erotics.

Beginning :

పరమపద గోవింద మాధవ పద్మనాభ జనార్దనా!
ధరణీ ధర కరివరద వామన దైత్యహర బలి బంధనా॥
శరణు శరణూ॥ పల్లవి॥
శరణు శ్రీ వైకుంఠనాయక శరణు శ్రీ పురుషోత్తమా!
శరణు శ్రీధర గరుడవాహన శరణు వెంకటనాయకా॥ ॥ శరణు శరణూ ॥
జలజనేత్ర ముకుంద కేశవ శంఖచక్ర గదా ధరా!
జలజశయన ఉపేంద్ర అచ్యుత శైలధర నారాయణా ॥శరణు॥

ఆది యోగి మునీంద్ర వందిత అఖిల సురగణ సేవితా।
వేదవినుత విరించ .... వేంకటేశ నమో నమో॥ ॥శరణు శరణూ॥

End :

న్యాయ మాసను నేచసూ, తసూ, పాయలే
పాయ లేనని చెప్పడీ, చెలులూ ॥ న్యాయమా॥

*   *   *   *

చెలికత్తె చేతనే చెప్పంపుదునో లేక
పొలతినే తలపోసి పోదునో పోయినను
పలుకునో పలుకడో పలుకకుంటే మఱి
ప్రాణములు మది నిల్వవూ
అలుక కొలఁగాదమ్మ ఆడువారికి నిఁక
అలిగి విభులను బాసి యెట్లుందురో కాని
.... క గుండె తల్లడింపుచు నుండు
నను నేల. ... .చెలులూ న్యాయ ॥120॥

గ్రంథాంతమున నిట్లు గలదు—

"ఇక్కడికి నూటయిరువై పదాలు అయెను. మఱివక పుస్తకానా వేరే వ్రాసినది. ఈ ముందర గంగా గౌరీ విలాసం యక్షగానం వ్రాసినది."

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు. భజన కీర్తనలు కొన్ని, చాల మనోజ్ఞములయిన శృంగార గేయములు కొన్ని యిందు గలవు.

No. 2530. గోపికా గీతలు.

GŌPIKĀGĪTALU

Substance, palm-leaf Size, 15¼ × 1¼ inches. Pages, 19. Lines, 5 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, fair.

Complete.

Contains the Gopikāgīta found in Bhāgavata, its Telugu rendering by Bammera Pōtana and other songs written on the lines of Gopikāgīta addressed to God Chennakēśavaswāmi at Cōḍavaram.

Beginning :

జయతితే ధికం జన్మనా వ్రజ
శ్రయత యిందిరా శశ్వదత్రహి
దయిత దృశ్యతాం దిక్షుతావకాః
త్వయి ధృతాసవస్త్వాం విచిన్వతే.

పద్యము.

క. నీవు జనించిన కతమున
నోవల్లభ, లక్ష్మిమంద వొప్పైనధికమై

నీవెంటను ప్రాణములిడి
నీవాకర సెదరు చూపు నీరూపంబుల్.

దరువు.

నీముద్దుమోము చూపవోయి
రావోయీ కృష్ణా !
నామీద కోప మేలనోయీ
శ్రీమంతగుణ యి, చెలగు సదావ్రజ
ధామము నీవశపారమొందుటను. నీముద్దూ—
మేము నీవారము గామోయీ
మా జీవములు-మీమీద నుంచుకున్నామోయీ
స్వామీ మీదర్శనము గోరుచును
వేమరు దెసలను వెదకి యలసితిమి, నీముద్దూ.—

End :

వ. అని యిట్లుంగనలంచిత స్వరముతో నంకించుచుం, గాడునాడ
దన రావేయని చీటి యేష్యగంజగత్ప్రాణుండు త్రైలోక్యమో
హనుండై మన్మథ మన్మథుండయి మనోజ్ఞాకారియై హారియై
ఘన పీతాంబర ధారియై పొడమె తత్కాంతా సమీపంబునన్.

* * * *

జడి జడి వానలు బడి బడి తిరుగుచు
పరివారి నుడువులుబరి మేటిరీతి
బడిచాడి గొల్లల నుడుగూలు విని కొండ-
గొడుగుగా బట్టిన బుషుతవానికిని "ఉయ్యాలో"
తళుకు గులుకుశాయలు జెండపేరింటు
చెలువొంపుంజిలుకల కొలుకులను
వలనొప్పు శ్రీ చోడవరపట్టణమునని
ప్పలు మెలగుచున్న కేశవ స్వామికీ
ఉయ్యాలో జొంపాలో మా వొప్పుల కుప్పనికీ
ఉయ్యాలో జొంపాలో.

క. వచ్చిన వల్లభుంగనుంగొని
విచ్చేసె నటంచు సతులు వికసిత ముఖులై
యచ్చుగ నిలిచిన ప్రాణము
వచ్చిన నిలుచుండ నవయవంబులభంగిన్.

గ్రంథాంతమం దీవ్రాత గలదు—
ప్రమాదినామ సం॥ చైత్రబ ౫ గురువారం రాత్రి సరికి
యీ గోపికా గీతలు సంపూర్ణం

(వి-వి.)—

సమగ్రము. వ్రాత యొకమాదిరిగా నున్నది. తప్పులు చాలగలవు. శైథిల్యగ్రంథ పాతములు లేవు.

శ్రీ భాగవతము (సంస్కృతము)నఁగల గోపికా గీతములును, బమ్మెర పోతన కృత తదాంధ్రీకరణమును, నింక నెవరివో దరువులు నిందు గలవు. ఈ దరువులు గోపికాగీతల ఛాయననుసరించి కలవేకాని భాషాంతరీ కరణముగాదు దరువుల రచయితపేరు తెలియరాదుగాని యివి చోడవరపట్టణ చెన్న కేశవస్వామి పేరనున్నవి.

No. 2531. చిట్టన్నగారి వచనములు.

CIṬṬANNAGĀRIVACANAMULU.

Substance, paper. Size, 12½ × 7½ inches Pages, 4 Lines, 16 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair.

Begins on fol 83-*a* of the MS. described under D No 1801.

Incomplete.

Contains songs bearing on saivism addressed to God Mallikārjuna.

Beginning:

వ్రతమేవిధమున ఆచరింతురూ
ఏ వ్రతమునకు శంభుఁడు ప్రియుఁడు
వ్రతశబ్దంబున కర్థంబెటువలె
వ్రతులను మాకెరుగింపరయా.

*   *   *   *

శైవ సత్కృకము లెటువలె నాయెనో
షట్ స్థలంబులు నెటువలె నొండెను
షడ్భా . ...అనగానేవీ
స్థావరజంగమ విధమేది
దైవములోపలి రహస్యమును
సద్వివేకులై శ్రీగిరి శంభో
ప్రసిద్ధులై ధరలో వెలసిన
స్వభావులను మాకెరుగింపరయా.

*   *   *   *

End :

సరసమాడగ వయసుబోయెను
చండమాయను జన్మమంతయు
వరుసతోడుత భ్రమరకీటమువలె జాయవయ్యా
పరుసమంటిన యినుముబంగరు పావనం మన్మేలుకోవయ్యా
ఘారుడు, శిహరి మల్లికార్జున లింగమా శరణూ॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిదే. తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు లేవు.

శైవ వేదాంతవిషయమింకలి గేయములచే ప్రతి పాదితము. శ్రీగిరి మల్లికార్జున స్వామికీగేయము లంకితములు. గ్రంథాదిని చిట్టిన్నగారి వచనములని గలదు. కాని దీనికీ పేరెట్లు వచ్చెనో తెలియదు. కర్త పేరెఱుంగరాదు. ఇందలి గ్రంథాంతరములను డి నెం 1801 రున జూచునది.

No. 2532. చిలుకపాటివారి వచనములు.

CILUKAPĀṬIVĀRIVACANAMULU

Substance, paper. Size, 11⅝ × 7½ inches Pages, 6 Lines, 22 on a page Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good

Begins on fol 174 of the MS described under D No 1470

Incomplete.

Contains songs on saivism, addressed to Basavēśvara The name of the author is not known

Beginning :

వికాంత విడిచి నీవేకాంత కేగేవు
నాకాంతయెరిగించి నటనజీవి
వికాంత వైకాంత పొంది పొందకముందె
నాకాంతయెరిగింతు నటనజీవి ॥ ప ॥

* * * *

కాకి కోవెలపిల్ల ఘనముగా పెంచును,
చీకాకు కడదన్ని చెలగి చెలగి
యీకులము చిలుక పాడీశుభక్తులగన్న
కాకికోవెలగన్న గలిని బసవన్నా ॥యెందునైనా॥

End :

కావుకావు కావు మమ్ము భద్రకాళికాదేవి రుద్ర
నీవుపట్టి కానపెలసినట్టి వీరభద్రలింగమా కావు కావు॥
మాటువిప్పి భరిణిసొమ్ము ముట్టగానె తుమ్మిరమ్ము
కాటుకింత మెదటికంటి కరగిపడిడి బొట్టుపెట్టి
కాటుదీవులాడిపెంట తగిలివస్తి మమ్మయింత॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతము లు లేవు.

శైవ వేదాంతమునకు సంబంధించిన గేయము లిందున్నవి. ఇవి చిలుకపాటి బసవేశ్వరున కంకితములు. కర్త పేరిందుఁగానరాదు. చివర, శృంగవరపుకోట మల్లికార్జునస్వామిమీఁద కీర్తన యొకటి కలదు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1470 రున జూచునది.

No. 2533. చిలుకపాటివారి వచనములు.

CILUKAPĀṬIVĀRIVACANAMULU

Substance, palm-leaf Size, 7 × 1 inch Pages, 20 Lines, 4 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old Mode of writting, not good.

Incomplete.

Similar to the above

Beginning :

ఎన్నడైనాబంటు పాద మెన్నడైనా గడిగెనా
చిన్నికృష్ణు నారదన్న చేరికాళ్లు గడగడా
నిన్నుగొల్చునాడు వీడు నీకు భక్తుడందురే
కన్నుదీసి పూజచేస్తే కమలలోచనుడందురే ॥ప॥
* * * *

కావుకావు మమ్ము భద్రకాళికాదేవిరుద్ర
నీవుకట్టి శౌనవెలసినట్టి వీరభద్రలింగమా ॥కావుకావు మమ్ము॥
* * * *

End :

ఇక్కువందు చిల్కపాటి యీశుపాదపద్మములు
లెక్కపెట్టి మాధవుడు వేడుపుష్ప దిక్కవనుచు
గక్కనాను యండకన్న గాకిగుడ్లు బెల్లగించి
దక్కనిచ్చె బసవరాజు ధన్యుడెంతవాడయా ॥కావు॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంతమంచిది. తప్పులున్నవి. శైథిల్యగ్రంథపాతములు లేవు.
పూర్వవర్ణిత గ్రంథమువంటిదే కర్తపేరిందు గానరాదు.
వికంటివారి వచనములందలి యొకభాగమీ గ్రంథాంతమందు గలదు.

No. 2534. చిలుకపాటివారి వచనములు.

CILUKAPĀṬIVĀRIVACANAMULU

Substance, paper Size, $11\frac{3}{4} \times 7\frac{1}{2}$ inches Pages, 3 Lines, 20 on a page. Character, Telugu. Condition, good Appearance, old Mode of writing, good

Begins on fol. 184-*b* of the MS. described under D. No. 1470.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంతమంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.
పూర్వమువోలె.
ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1470 రున జూచునది.

No. 2535. చెంచు కథా గీతము.

CEÑCU KATHĀ GĪTAMU

Substance, palm-leaf Size, 14 × 1¼ inches Pages, 17 Lines, 4 and 5 on a page Character, Telugu Condition, much injured Appearance, old Mode of writing, not good.

Begins on fol 12-*a* of the MS described under D No. 127

Incomplete

Contains songs addressed to God Ahōbala Narasīmha Author is not known.

Beginning :

.... వాణిదేవి మదినిదలచి
సర్వభూషణుని విష్ణుసన్నుతించెద
చెంచు నారసింహునికిని అంచితముగ
......కంభమందు వెడలి హిరణ్యకశ్యపుని జీరినట్టి.
నారసింగ రనగ యహోబళాన వెలగుచుండెను
క్షీరరాశి. .. రప్పుడూ.
వేడ్క పెండ్లియాడె చెంచువేటరాయడు
ధర్మపత్నితోడగూడి తగిలి వర్తింపు
చుండె. నిమ్మళముగ.

End :

అనిన ప్రాణవిభునిగూడి యందమయిన లక్ష్మీదేవి నిమ్మళముగ నాభళాన నిలిచి రంతటా। మచ్చిక లరగగూడియుండె మలసి సింగరి. 143

(వి-వి)—

అసమగ్రము. వ్రాంతమంచిది కాదు. తప్పులుగలవు. శైథిల్య గ్రంథపాతములు చాలగలవు. అహోబలనారసింహస్తుత్యాత్మకములైన గేయము లందున్నవి. కర్త పేరిందుగాన రాదు. ఇందలి గ్రంథాంతరములను డి నెం 127 రున జూచునది.

No. 2536. జాతిస్వర సాహిత్యములు.

JĀTISVARASĀHITYAMULU.

Substance, paper. Size, 11½ × 7¾ inches. Pages, 10. Lines, 14 on a page Character, Telugu. Condition, fair Appearance, old Mode of writing, good.

Begins on fol. 175-*a* of the MS described under D. No 388.

Complete.

Contains twenty songs.

Written by Kuppaiya and Śēṣayya at the instance of Mr Brown.

Beginning :

రామచంద్రం రాజీవాక్షం శ్యామలాంగం శాశ్వత కీర్తిం
కోమలహస్తం కోసలరాజం మామకహృత్కమలాగారం తం

మారుతియుక్తం ధీమంతం మానితభక్తం శ్రీమంతం.
కౌమారవరం గురుగుహమిత్రం శ్యామలగాత్రం
సారసనేత్రం కోమలపల్లవ పాదం మోదం
కామగురుః సీతారామం కౌస్తుభ భూషం ఎందేహం

End :

రారాసామిగా వలచి నే వచ్చినను రచ్చ చేలెర
నేరమేమిరా యిప్పుడు నన్నేలుకోర నేనేమి సేతు॥
మారుని శరమ్ములకు ముమ్మాటికిని తాళగనులేరా,
గారముతోనవుడుటు గబ్బి గుబ్బలలమి,
సారెకును నన్ను రతుల చక్కగాను
యేలుకొని వెరని పద్దులు నాతోను వద్దు
చాలించరా ముద్దు శ్రీరంగనాథ ॥౨౦॥

గ్రంథాంతమందీవ్రాతగలదు —

"1833 వ సంవత్సరం చిత్రినెల మహారాజ రాజశ్రీ బ్రౌణుదొరవారికి చిత్తూరిలో వుండే కుప్పయ్య శేషయ్యవ్రాసియిచ్చిన జాతిస్వరముల సాహిత్యములు॥ నందన సంవత్సరం చిత్రినెల॥"

(వి-వి.)—

సమగ్రము. వ్రాతమంచిది తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు లేవు.

బ్రౌనుదొరగారి కోరికపై చిత్తూరిలో, కుప్పయ్య, శేషయ్య అనువారు వ్రాసియిచ్చిన గేయములు. ఇరువది యిందుగలవు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 388 రున జూచునది.

No. 2537. పాటలు.

PĀṬALU

Substance, palm-leaf. Size, 15⅞ × 1⅛ inches. Pages, 13. Lines, 7 on a page. Character, Telugu. Conditon. slightly injured Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 36-*a* of the MS described under D No. 1399

Incomplete

Contains miscellaneous songs and verses.

Beginning :

రామ త్రిభువనధామ మంగళనామ రఘుకులసోమ
సుగుణరామ విజయాభిరామ దశరథరామ
మేల్కొనవె ॥హరిహరి రామ॥

End :

నల్లనివాడె తుమ్మెద రేపల్లెవాడు వాడె తుమ్మెద

* * * *

వశరూ ... గలవాడె తుమ్మెద నందితవద సూడెతుమ్మెద ....
నల్లనివాడె తుమ్మెద రేపల్లెనాడు వాడె తుమ్మెద.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాతమంచిదే. తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతము ఉన్నవి. మేలుకొలుపు పాటలు, లాలిపాటలు, గొన్ని చాటు పద్యము లిందుగలవు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1399 రున జూచునది.

No. 2538. తాళలక్షణము (సటీకము)

TĀḶALAKSANAMU (WITH MEANING)

Substance, palm-leaf Size, 16½ × 1¼ inches Pages, 15 Lines, 7 on a page. Character, Telugu Condition, fair. Appearance, old Mode of writing, good.

Begins on fol 1-*a* The other work herein is Mrdangalakṣanamu 8-B.

Incomplete

Similar to the work described under No. 12996 of Skt Des Catl Vol 23

Beginning :

శ్లో॥ ధ్రువోమఠ్యో రూపకశ్చ ఝంపస్త్రిపుట ఏవచ ।
అటతాళైక తాళశ్చ సప్తతాళాః ప్రకీర్తితాః ॥

టీ. క॥ ధ్రువం, మఠ్యం, రూపకం, ఝంపె, త్రిపు , అటతాళం, ఏకతాళం, ఇవి సుళాదిసప్త తాళాలు.

End :

వినాయకతాళం.

శ్లో॥ గగగాల లపాశ్చైవ గల లాపసమన్వితం ।
సర్వ విఘ్నోపి శాంతత్వం భవేత్తాళం వినాయకం ॥

సింహనందనదరువు—

కలికి గగలవలగ ధృతకవగగలప గలల కళుదములగతులలోనా ।

వెలయుచు తాళములార్రై । మెలగెడిదేమిచెలీ । అలివేణి చతురతాభిజ్ఞులగులవారు తలపలపలరు క్రమము లెంతయు, చోద్యములుగాగదలచి మదిని । చెలగి ఉత్తర రంగశౌరి సత్కృపనంజేసిన నగవే మిర వంగలి పురి భీమేశా॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాత మంచిది. తప్పులు లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు. ఇది సంస్కృతము డి. నెం 12996 రున వర్ణితమయిన గ్రంథము బోలినదే

ఇందలి గ్రంథాంతరము—8-*b* మృదంగ లక్షణము.

No. 2539. తాళవిషయము.

TĀLAVISAYAMU.

Substance, palm-leaf Size, 18 × 1⅝ inches. Pages, 65. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair.

Begins on fol 1-*a* of the Ms described under D No 2485

Incomplete

Contains Sanskrit verses about Tāla from ancient works on music with Telugu meaning

Beginning :

భరతలక్షణము—

శ్లో. భకారేణోచ్యతే భావో రాగో రేఫేణ వర్ణితః ।
తకారేణోచ్యతే తాళో భరతాద్యవిచక్షణైః ॥

టీక. భకారంచాత భావాధ్యాయమున్ను, రకారంచాత రాగాధ్యాయమున్ను, తకారంచాత తాళాధ్యాయమున్ను భావాధ్యాయ రాగాధ్యాయ తాళాధ్యాయములతో కూడుకున్నవి. గనుక భరతమనిపించు కొనును.

తాళం పుట్టిన క్రమం—

శ్లో. తకారశ్శంకరః ప్రోక్తః లకారశ్శక్తిరుచ్యతే ।
శివశక్తి సమాయోగాత్తాళ మిత్యభిధీయతే ॥

టీక. తకారం శంకరుని యుచ్చారణవల్లను పుట్టెను. లకారం పార్వతీదేవి యుచ్చారణ వల్ల పుట్టెను. ఈ రెండు అక్షరాలున్ను శివశక్తి సమాయోగమైనది గనుక తాళమని పుట్టెను.

* * * *

డోలు వీరణము పుట్టిన క్రమము.

* * * *

క. నిడుపుపిడి వెలితి మూరెడు
వెడలుపు జేనెడును రెండు వ్రేళ్ల ప్రమాణం
బిడి వేఁగిస కఱ్ఱజతన
ముడుగకమ (మ్రు) ల్లింగమట్టు లొనరింపదగున్॥

క. ఒనరించి దానికిరుగడ
లను తీక్ష్ణాంశు హిమకరుల లాగున కిన్నల్
గొనకొని కూర్పగ వలయున్.
పెనుపగు మేషాజినమున మృదువర్తులముల్॥

* * * *

గీ. చిరుతపది యంగుళములు నాచేత నొప్పు
చుండు ఖట్వాంగములబోలె నంచవలయు
కప్పుగా నీలిగుడ్డయొక్కటి యుడవలె
నాదు చర్మాంబరము సాటియై ధృఢముగ॥

* * * *

క. అని చెప్పి మఱియు హరుడి
ట్లను నాతనితోడ వింటి వస్త్రరూపం
బనదగు డోలు విధంబిక
వినుగౌరీ రూపమైన వీరణము నొగిన్॥

End :

తంత్రిమానళినాక్షి చెల్వునా । మది మెచ్చగాను ।
భగణము కాకపసంబుగల తెలుంగు, కలికినటు
నల సొంపుగాగల ముద్రిక మద్యమని ప్రేమచెలంగు
తాం త్రం తద్ధింద । తధింద్ధతాం । తద్దింద ।
తాంకిట్టక తద్దింద, కిట్టకతద్దింద । కిట్టకతద్దింద తాంకద్ది ॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంతమంచిది తప్పులు గలవు, శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందు, ప్రాచీన సంస్కృత సంగీత గ్రంథములలోని తాళవిషయక శ్లోకములును, వానికి తెనుంగు టీకయు, లాక్షణికులలోని డోలు, వీరణము, మొదలగువాని గూర్చిన కొన్ని యాంధ్ర పద్యములును, నృత్యోపయోగియగు తాళక్రమమును, వాని కాంధ్ర మహారాష్ట్ర గేయోదాహరణములును జెప్పబడినవి.

ఇందలి గ్రంథాంతమును డి. నెం 2485 రు. జూచునది.

No. 2540. తాళవిషయము.

TĀLAVIṢAYAMU

Substance, paper. Size, 7¾ × 5½ inches Pages, 63 Lines, 20 on a page Character, Telugu
Condition, fair Appearance, old Mode of writing, good

Incomplete.

Contains songs used in dancing They are written in the form of eulogy of Pratāpasimha Tulajēndra and Sarabhōji, the Mahrata kings of Tanjore

Beginning :

ద్విజరాజశేఖర తాళం, చేరుమానం, అలరిప్పు త్రికాలం, ధీంధీంధీం, తద్ధిమిత్త కిట్టతక్కి తద్దంతాం తద్దిమిట్ట కిట్టతక్కి ధి ।

త్రికాలం తీరుమానం—

తగ్గ ధిగేధి ఝుంతా + తకధళంగు తకధికి తధింగిణతోం (౨).

తగ్గధి గెధిఝుంతా + తకగ్గధి గెధిఝుంతా । తకధళంగు తకధికి తధింగిణతోంధాదిగ్గి (3).

End :

ధరిధరీధరిత, ధ్దణధణధణత, ధరిధరితధణ + ఝును ఝునుతధిమి । ధరితధణత । ఝునుధళంగు తకధితా । తైదత్తతా॥

దొరాదొరలు నిను । ధరామణుడని, తరాతరముగను, బరాబరినిలిచి, సరాలు మేలగు । గురాలు కానుక, వరాలొసగుమీ, సరాననాగొని, జిరాదొడిగి, అలతురాయి వెలయగ సురాధిపునిపతె, పురాధిపులు బహు । పరాకనిగొలువ । వరాలికుంతల మరాళగమనలు । సురాగమునశుభ । కరాయనుచు ।

కిటతక తద్ధణం । తద్ధణం । తత్తరికు । తత్తరికు । తకధికుకు ।

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంతమంచిది. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు

ఇందు నాట్యోపయోగియగు తాళవిషయము శబ్దోదాహరణగేయ సహితముగా కలదు. ఉదాహరణ గేయములలో తంజావురము నేలిన మహారాష్ట్ర రాజులగు ప్రతాపసింహుడును, తులజేంద్రుడును, శరభోజి వీరి గుణ సంకీర్తనములుగలవి కలవు.

No. 2541. తోటవారివచనములు

TŌTAVĀRIVACANAMULU

Substance, palm-leaf Size, 16¼ × 1¼ inches Pages, 55 Lines, 11 on a page Character, Telugu Condition, fair Appearance old Mode of writing, fair

Complete

Contains songs written by the disciples of Tōta Gajēndra, a rājayōgi, bearing on the greatness of their master and of the Yōgi philosophy

Beginning :

సేవింతు నిను సదా శ్రీరామ చంద్రా
సర్వజ్ఞ పరమాత్మ స్వామి గజేంద్రా
భావభావాతీత భవదూరకర్మహ
పాశవిచ్ఛేదక ప్రమద ప్రదాయా
మాయాంధకార సన్మార్గాండ మానీంద్ర
సేవితతపశ్చరణ శివయోగనిపుణా॥ సేవింతు ॥ (౧)
విమల ఆత్మజ్ఞాన విస్తార వేదాంత
వేద్య బ్రహ్మానంద విబుధ సంసేవ్యా
చారు తారకలక్ష్య ఘోరదుర్గుణకాల
దూర నిర్మల దేహ దురిత సంహరణా॥ సేవింతు ॥ (౨)
త్రివిధదీక్షోద్ధార సవిశేషసన్మార్గ
నిరతనిత్యానంద పరమ యోగీంద్రా
మోక్ష లక్ష్మీవివాహ మోదితయశోద్ధార
ఆవృతసమస్త భువనాధార వీరా॥ సేవింతు ॥ (౩)
పరమపురుషోదిత ప్రకటోపనిషదర్థ
గీతార్థ సంగ్రహ భూతగుణహరణా
హైరణ్యకోశ సుఖాసీన పరమాత్మ
గుణలక్ష్య స్వానుభవగూఢ ప్రకాశా॥ సేవింతు ॥ (౪)
వైశ్వానరేందు దివాకరత్రయ మధ్య
నాడిమార్గ విహార నాదస్వరూపా!
చారుఖేచరి ముద్రధార అఖండపరమానంద
శ్రీతోట గజేంద్ర శివహరిముకుందా!

* * * *

End :

రాజయోగ సార్వభౌమ రామ మంగళం
నిగమమధ్యవర్తి తాయ నిత్యసత్య స్వరూపాయ
నర్తిత శ్రీమోక్షలక్ష్మీ నాయకనారాయణాయ॥ రాజయోగ ॥ (౧)
విశ్వంభరాధారణాయ విశ్వామిత్రపోషణాయ
విశ్వంభరా తనయా ప్రియశశ్వత్కీర్తి ఫలదాయ॥ రాజయోగ ॥ (౨)

* * * *

మాటపైనున్న నుంచి పాటకాద్రిపైకి నేగి
తోట గజేంద్రునిగొల్చి తేటగదా మాడరాయ
రాజయోగసార్వభౌమ రామ మంగళం॥ ॥ ౭ ॥ ౧౨౦ ॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాతమంచిది తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

తోట గజేంద్రుడను పేరుగల యొక రాజయోగి శిష్యులు ఆయనపేర స్తోత్రరూపముగాను, యోగవేదాంత విషయనిబోధక రూపముగాను రచియించిన గేయములివి. ఈ గేయములాను పూర్వితో నిక్కడమున్నవి. రచియిత పేరు తెలియరాదు

No. 2542. త్రిపురసంహారము.

TRIPURA SAMHĀRAMU

Substance, palm leaf Size, 14½ × 1¼ inches. Pages 3 Lines, 6 on a page Character, Telugu Condition, injured. Appearance, old Mode of writing, fair

Begins on fol 71*a* of the Ms described under D No 1398

Complete

Written in Sisa metre This describes the story of the destruction of the three cities by God Śiva The name of the author is not known

Beginning :

శ్రీశైల లింగ మీచరితా కథామృతము
జీవనం బహుజన్మపావనంబు
సంగీత సాహిత్య సకల విద్యలగురువు
గణనాయకుని మటగని భజింతు
కావ్యఛందంబులు గణపద్ధతులు తెలియ
వ్యాసాదిమునుల కెల్లనూ, మ్రొక్కెద కాళి
దాసాది కవుల కెల్లాను ?
త్రిపురసంహారంబు తెనుగున రచియింతు
వినయముగ సుజనులకు విన్నవింతు
త్రిపుర దనుజులు ముగురు త్రిభువనంబులయందు
త్రిదశులనందఱ గలయదఱుమి
యెంమితోడ దనుజులు యేచివున్నారని
సురలూరజ తాద్రికేఁగిరీ భయమందినుని
వరులూ మొరబెట్టసాగిరీ ?

End :

పురములపైదృష్టి పూర్ణాహుతిగబెట్టి
శరము సంధించెనా శంకరుండు
పిడుగుల పగిదిగ్రైవడి నేసె బాణముల్
[illegible]

శరములు కరిఘులు శిఖులపై తురుములై
హతమైరి దనుజులెల్లను.
దేవతలెల్ల జతలై రెప్పటివలెను
పురహారుండేతని పురుషోత్తముడు పిల్చి
జయభేరి వేయించె జగతిమెచ్చయ
తలచిన కార్యంబు తక్షణములోనాయె
తేరుమరలింపుమని తెలియబలికె
కైలాసగిరి త్రోవకై చనిరి సురలెల్ల
యాలలూ బాడూచు నడచిరీ
రాతిరి శివునిజోలలు బాడూడాంమనిరి (౧౦)

(వి-వి॰)—

సమగ్రము. వ్రాతసుంచిది, తప్పులున్నవి. శైథిల్య గ్రంథ పాతములు లేవు.

శివుడు త్రిపురములను జయించిన కథ సీసార్థములుగా రచియింపబడినది. కర్తపేరెఱుగ గాదు.

ఇందలి గ్రంథాంతరములను డి నెం 1398 రున జూచునది.

No. 2543. పదములు.

PADAMULU

Substance, paper Size, 7⅞ × 5⅛ inches Pages 109 Lines, 23 on a page Character, Telugu. Condition, slightly injured Appearance, old Mode of writing, fair,

Begins on fol 3b of the Ms described under D No 1304

Complete

Contains erotic, humourous and philosophical songs, known as "Vēnugōpālapadamulu" "Kastūrirangapadamulu, etc"

Beginning :

సౌరాష్ట్రి రాగం.

రచ్చసేయ వద్దుర ఓరయ్యోఇ, ర॥ కచ్చియువరంగేంద్ర నీ ముచ్చటలెల్ల యీడేర్చగదరా! పట్టపగలే వచ్చి బలిమి పైటకొంగుబట్టి యీడ్చి యిట్లారట్టు సేతుర, చుట్టపక్కాలు చూచితే యిపుడు నాగుట్టెల్ల బయలయ్యె గోలయ్యెగదరా, చెల్లబో యిదేటి చెల్లరు నామీద, జల్లుజల్లుమనరా చనుమొన నొక్కకురా। నీకు మ్రొక్కేను రంగేంద్ర యీ బాగాలిపుడు యిచ్చుగదరా, భావజు కేళికె పైకొంటే నేమాయె, వేవేగ చెల్లించి విడువిడు ఈ వేళ.

* * * *

End :

ధన్యాసి రాగం.

అద్దె కొంపవంటిది యీ దేహం బనిత్య మేమనసా। మిద్దెమీదిపరుగులు రెన్నాళ్లనుమీ వేణుగోపాలుని సాక్షిగ పువ్వువంటిది యవ్వనమనగా పొంగకే మనసా। నవ్వుగాదు సిరులు మెఱుపువంటివి నమ్మకు వేమనసా!

బండెగొడ్ల వంటిది సంసారము భ్రమయకు వేమనసా, ఎందరున్న నడుమంత్రమె జీవన కెవరు తెరువుమనసా,

పతితపావనుని పదపంకజములు పట్టవేమనసా, మతిని వేణుగోపాలుని నామము మరువకేమనసా

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిది తప్పులంతగా లేవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

వేణుగోపాల పదములు, కస్తూరి రంగ పదములు మొదలుగా పలువురు రచించిన పదములు, శృంగార హాస్య వేదాంత విషయములపై యుండఁగలవు.

No 2544 పిడుపర్తివారి వచనములు.

PIDUPARTIVĀRIVACANAMULU

Substance, paper Size, 12½ × 7⅞ inches Pages 11 Lines, 16 on a page Character, Telugu Condition, fair Appearance, old. Mode of writing, fair

Begins on fol 78*a* of the Ms described under D. No 1801

Incomplete

Songs on Saivism, addressed to Piduparti Mallikārjuna Svāmi

Beginning :

ఎలాగు పూజసేయను ॥ప॥
యేలాగు పూజసేయ యిష్టలింగ క్రియానేటి
శిలమైయుండి పూజసేయకిమానరాదు ॥

*   *   *   *

కరమూన జిక్కి దేహం కరణేంద్రియా ప్రా
ణాది పరహితమైన పిడుపర్తి గురుదేవుండైన।
గురుమల్లికార్జున సద్గురు డల్లమా ప్రభువు
మరి యొక్కరున్నారా చిన్మయమూ అద్వ
యమూ। తానిరాశ్రయమూ।

End :

శివ శివ యనియేటిమంత్రము జిహ్వకు జతపడజేసేదెన్నటికో,
శివలాంఛనులకు శరణార్థనియేటి సమరసదెలసేదెన్నటికో ॥పల్లవి॥

*   *   *   *

ఆది నినిశ్చల నాదములోపల మోదము చెందేదెన్నటికో,
ఆదినిబాయక పిడుపర్తిగురు పాదమునమ్మేదెన్నటికో ॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతతిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇందలి గేయములు శైవవేదాంత విషయకములు. పిడుపర్తి మల్లికార్జున గురునికంకితములై యున్నవి. కర్త పేరెఱుఁగరాదు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1801 లున జూచునది.

No 2545. పెండ్లి పాటలు.

PENDLI PĀTALU

Substance, palm-leaf Size, 16 × 1½ inches Pages 6 Lines, 6 on a page Character, Telugu Condition, injured Appearance, very old. Mode of writing, not good.

Begins on fol 60*a* of the Ms described under D No 2041

Complete

Songs sung on marriage occasions.

Beginning :

శ్రీ శివా సిరులీరా శృంగారా శేఖరా
కాశీ శ్రీ విశ్వేశా కరుణా జూడారా ॥పల్లవి॥
గిరిరాజానగమున హరుని పెండ్లికి ఇపుడు
నిరతముగా నలుగులను నెలయగ బెట్టించె ॥ ౧
అందముగా పసుపులను పొందుగనూ పూజించీ
సుందరులూ పాడుచునూ సుదతులు బెత్తూరు ॥ ౨
ంగారూ పళ్లెముల అంగనలూ పసుపుంచి
పొంగుచునూ బెత్తూరు రంగుమీఅగను ॥ ౩
జమదగ్ని వసిష్ఠూజాబాలీ గౌతములూ
కపులజూడూ అమరులూనూ క్రమముగ వత్తూరు ॥ ౪
ముత్యాలాఅరుగులపై మోదముతో దేవతలూ
నిత్యావైభవములను నిండిరి యంతటనూ ॥ ౫
రత్నాలా పీటలపై రమణూలూ పాడగనూ
పత్నితోడుత శివుడూ బాగుగ గూర్చుండ్యా ॥ ౬
చెలులూ అందరుగూడి చెలగుచు వేడుకగుని
వెలయగ దంపతలకునూ నలుగూ బెట్టింత్రూ ॥ ౭

End :

వినవె పార్వతిదేవి వేదాంతనిలయా
దినమువేడెద మిత్రా దిక్కులను వెలయా
సనకాది దేవతలు సన్నుతులు నేయ
కనుగొంటి నీ వేళ కన్నులను వెలయ
సిరులు నాకొసగవే శ్రీ శివుని కొమ్మా
అరుదైన పూబోణి ఔనే మాయమ్మా
నిరతముగ నామదిని నిలువవే బొమ్మా
వరములీయవె నాకు వాలీశుకొమ్మా ?

(వి-వి.)—
సమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యగ్రంథ పాతములు గలవు.
నలుగుపాట, తలుపులుదగ్గిరపాట, పెండ్లి మంగళ హారతులిందు గలవు
ఇందలి గ్రంథాంతరములను డి నెం 2041 రున జూచునది.

No. 2546. బసవన పెండ్లి పాటలు.

BASAVANAPENDLIPĀṬALU

Substance, palm-leaf Size, 8 × 1⅛ inches Pages 10 Lines, 5 on a page Character, Telugu Condition, very much injured Appearance, old Mode of writing, fair

Incomplete

The marriage of Basvēśvara is described in this song It is usually sung by Śaivas on marriage occasions

Beginning :

మంగాళా సూత్రమ్యానుగువాకూ గట్టే
అంతటా బసవయ్యా యింతీయూదానూ
కంతూసంహారు జూడాసంతోషామునసూ
ఆకారావీధిని అంతాతా గూడీ
శంభుండూయే గంగాశరణూ చేసినసూ
అమ్మా దీవించూనూసమ్మతీ సుతునీ
మక్కూ బోలుండూడీ మహిమీదా ననుచూ
కరుణా దీవించీ యా కైలాసామునకూ
కరకంఠూతో గూడీ గౌరితా నేగే

ఇఘుపాన్పుమీద

ఇంతూలెల్లా గూడీ అంతా కాంతకుని

* * * *

ఇది అలివేణి పాట

కుటిలకుంతల లెల్లా కోరీనుతియింప
ఇటురమ్మా అలివేణీ పటుభక్తిమీద
కుంభేశా లింగా మాగురుమూర్తి యనుచూ
శంభునికీ బసవయ్యా శరణూచేసినసూ
తిన్నెమీదానున్నా దేవునీ జూపా
దీనామందారా వోదేవాదేవ్రుండా
కైలాసాపతి భద్రాకాళి ప్రాణేశా
కాలాసంహారనిత్యా కళ్యాణా యీశ

(ఒక ఆకు పోయినది.)

End :

......క్యావాయే నీకూ దిక్కానీదూడు
అని చెప్పీసంగయ్యా యొప్పాటీవలెనే
చరలింగామైయుండే జగమెల్లా జూడ
తరుణీ నిచ్చిన కోశా కరకంఠూకిచ్చి
పరమేశూ మెప్పించీ రరుదూగా తల్లి

ఎంతాటివాడమ్మా యీబసవరాజు
ఇంటితో శివునీ మెప్పించే తాననుచూ
రూడు సంభ్యాల గురుమూర్తి గొల్చుచునూ
పోడిమితోడిన మూలూపుచ్చూచూ నుండె.

(వి-వి.)—

అసమగ్రము. ఆదిని అయిదాకులు తునా తునకలైయున్నవి 11 సంఖ్యగల యాకుకూడ పోయినది వ్రాంత యంతమంచిదిగాద. తప్పులంతగాలేవు. శైథిల్య గ్రంథపాతములు చాలాం గలవు

శైవుల యిండ్లలో పెండిళ్ల సందర్భమున పాడబడు పెండ్లిపాట యిది. బసవేశ్వరుని పెండ్లి ముచ్చట పాటగానిది కలదు. ఉన్నభాగములో 'పాన్పు' అలివేణి, 'నివ్వాళి' పట్లుగలవు.

No. 2547. బాలనాగమ్మ కథ.

BĀLANĀGAMMA KATHA

Substance, paper Size, 12 × 9½ inches. Pages, 324 Lines 20 on a page Character, Telugu Condition, good Appearance, old Mode of writing, fair

Begins on fol 99*a* of the Ms described under D No 2518

Complete

A popular ballad written in Colloquial Telugu, the story of which is as follows — Bālanāgamma, daughter of Bhojaraju married Kāryavaddirāju, son of Pānuganti Rāmavaddirāju When Bālanāgamma was pregnant Kāryavaddirāju went on a military expedition against Gandikōta Bālanāgamma gave birth to Bālavaddirāju and seven days after that a magician called Nāgallapūdi Fakir took her away and kept her in prison by magical means After some years Bālavaddirāju came to know of this killed the Fakir and set his mother free The name of the author is not known.

Beginning :

శాశికీ పడమర మున్నూరామడా
భూమికే భూచక్రమట్న మేమీ
పట్నంయేలే నవా భోజరాజా
భోజరాజు వర భోజ రాజేమీ
కుంబిణి దుర్గా మేలుతున్న దేమీ
అంత రాజుకిల్లాలు లక్షిమీ
సత్యమైన భూలక్ష్మీదేవమ్మా
సంతులేక భూలక్ష్మీ మమ్మలారా
నొయ్యారాని నోమూలు నోమేనూ ॥ తంథానతానె ॥
పట్టురానివో వ్రతములు పట్టేనూ
ఆకల్లా ప్రతిగనోమెనూ
కాశితీర్థమే గంగకునోమేనూ ॥ తంథానతానె ॥

గంగతీర్థమే కాశికేనో మేనూ
అందనాగంతు అందదాయెనేమి ॥ తంథానతానె ॥
పెళ్లిళ్ళు లేని పేద బ్రాహ్మలాకూ
పెండ్లిండ్లు సేయించెద నమ్మలారా
వడుగులు లేని పేద బ్రాహ్మలాకూ ॥ తంథానతానె ॥
వడుగులెన చేయించే లక్ష్మీ !

* * * *

End :

గండికోట భూములకు ఆరుగురు రాజులు వెళ్లినారు, భూచక్ర పట్నానికి కార్యవద్ది రాజు వెళ్లెను, బాలరాజు అత్తవారు అరణం యిచ్చిన అరు పట్నాలకు రాజ్యంచెయ్యవారు సుఖోపాయం గా రాజ్యం చేస్తూవున్నారు. శ్రీ మన్నారాయణమూర్తి సహాయం అయివున్నాడు గనుక బాల నాగమ్మ చరిత్ర విన్నవారికె తొలగు దోషములు కలుగు భాగ్యములు. మేలు. మేలు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాతంతిన్నది తప్పులున్నవి. శైథిల్య గ్రంథ పాతములు లేవు.

భూచక్రపట్టణపు రాజగు భోజరాజు కూంతురు బాలనాగమ్మ (కథా నాయిక). పానుగంటిరామ వద్దిరాజు కుమారుడు కార్యవద్దిరాజు ఈమె భర్త. ఈమె కుమారుడు బాలవద్దిరాజు.

కార్యవద్దిరాజు (కథా నాయిక భర్త) తన భార్య గర్భవతియై యుండగా గండికోటమీదికి దం డెత్తి వెళ్లెను. బాలవద్దిరాజును ప్రసవించిన 7 దినములకు, నాగళ్లపూడి ఫకీరుడనువాడు మాయో పాయములచేత బాలనాగమ్మను చెరబెట్టెను. కొంతకాలము గడచిన పిదప కల్లువాడైన బాలవద్దికి వృత్తాంతము తెలిసెను. ఆ బాలవద్దిరాజు సాహసమున నా ఫకీరుని జంపి చెరనుండి తన తల్లిని విడి పించెనను నితి వృత్తముగల కథ గేయ రూపమున నిందుగలదు. 'తంథానతానె' అను ఊతపదము గల యీ గేయము వాడుక భాషలోనున్నది. కర్త పేరిందు గానరాదు.

No. 2548 బాలనాగమ్మ కథ.

BĀLANĀGAMMA KATHA

Substance, paper. Size, $13\frac{1}{4} \times 9\frac{1}{2}$ inches Pages 323 Lines, 20 and 21 on a page Character, Telugu Condition, injured. Appearance, old Mode of writing, good

Begins on fol 95*a* of the Ms described under D No 2519

Complete

Same work as the above

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులు చాల గలవు. శైథిల్య గ్రంథపాతము లున్నవి.

పూర్వమువలె.

ఇందలి గ్రంథాంతరమును డి. నెం 2519 రున జూచునది.

No. 2549 బాలవిక్రమార్కుని కథ.

BĀLAVIKRAMĀRKUNI KATHA

Substance, paper Size, $12\frac{3}{4} \times 8$ inches Pages 16 Lines, 24 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing, good

Begins on fol 91*a* of the Ms. described under D No 162

Complete

Describes how Bālavikramārka, son of King Balabhadra married with effort Maddurēni daughter of King Dēvēndragiri of Malāpuri

Beginning :

శరణు శరణు ఓ రామ శరణయ్య రామా, ఆ ఆ.
మేలుకో మేలుకో అక్కనలగంగ
ఇంతంత నీబొజ్జ యిత్తళిజలపోతా
కాసంత నీబొజ్జ కంచుజలపోతా
నీబొజ్జ కేమేమి ఆరగింపులోయి యినాయకా
కొండనెల్లికూర గోవులమజ్జిగ నెట్టుగల్ల టెంకాయ
నెయ్యి నీ కారగింపులు అక్కనల గంగా.

* * * *

ఈటికి పాయక పంద్రెండామడ బలభద్రరాజు పెళ్లాము చుక్కల సూర్యకాంతి. ఆ చుక్కల సూర్యకాంతికి ముగ్గురు కొమాళ్లు, చిన్నవాడి పేరు చిన సోమి నాయుడు, పెద్దోడి పేరు పెద సోమి నాయుడు, కడగోటివాడి పేరు బాలవిక్రమార్కుడు ఆ. ఆ.

End :

అపుడు ఆ దేవేంద్రగిరి రాజు తన కూతురిని చల్లంగా మేడకు పొమ్మని పంపించినాడు. పంపించితే ఆ మగువా మద్దిరేని మేడకు వచ్చి తనకైనా ముందుగా వచ్చి మేడపై పండుకొన్న బాల విక్రమార్కుణ్ణి చూచి మా తండ్రిగారికి తెలిసిపోయెను పోదాము పదమనెను ॥ మగువా వద్దిరేని ఆ

* * * *

అత్తెగమందు మగువా మద్దిరేని తల్లితండ్రికి కబురుచెప్పి పంపిస్తే వాండ్లు వచ్చి ఆచ్చిరీకంబడి నీవు యేమిటికి వచ్చినావని బాలావిక్రమార్కుని అడగా మగువా మద్దిరేన్ని పెండ్లిచేసుకోను వచ్చినానని అంటే ఆ వారతంకులు రావయ్యా బాలవిక్రమార్కుడా యింతలోమాత్రానికి మగవా మద్దిరేనికి యింత శ్రమ పెట్టిస్తివా యిట్లావాడవు కాంగానే మాకంటికి అగుపడకపోతివి. మహాసమర్థుడు తోడ తట్టు? కేకవేసి అల్లుని తొడమీద కూర్చుండబెట్టుకని వక చిన్నది ముద్దుపెట్టుకుని బందుగాలను పిలిపించి ఆకాశమంత అరుగువేయించి భూమిదేవంత స్త్రతం బెట్టించి కురచని ముత్యాలు తల్రబాలు పోసి కూరిచిన ముత్యాలు తోరణాలుకట్టి పెండ్లిచేయించెను. ఆ- అంతకంటెను యేలే రాజ్యములో సగము ఇచ్చి మంది మార్బలము యిచ్చి సల్లంగా మగువా మద్దిరేని బాలా విక్రమార్కుని యిద్దరిని వారి పట్నానికి పంపిరి అపుడూ ఆ-ఆ. అపుడు వారిద్దరు చల్లంగా రాజ్యమేలుతూవుండిరి.

॥ఇది బాలా విక్రమార్కుడి పెండ్లికథ సంపూర్ణం॥

(వి-వి)—

సమగ్రము. వ్రాంత బాగుగా నున్నది. తప్పులు చాలాగా నున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

బలభద్రరాజు తృతీయకుమారుఁడగు బాల విక్రమార్కుఁడతిశ్రమయాసమున మైలాపురాధిపుఁడగు దేవేంద్రగిరి రాజు కొమార్తైయైన మగువ మద్దిరేనిని వివాహమాడు కథ యిందు వర్ణితము. ఈ కథ కల్పితము గాఁబోలును ఇది చదువురాని కాపునొకఁడు పాడు పాట ననుసరించి 1843 వ సం॥ ఆగస్టు 17 వ తేదిని వ్రాయఁబడినట్లు బ్రౌను దొరగారు వ్రాసిరి.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 162 రున జూచునది.

No. 2550 బొబ్బిలి కథ.

BOBBILI KATHA

Substance, paper Size, $12\frac{3}{8} \times 8\frac{1}{2}$ inches Pages, 122. Lines, 21 on a page Character, Telugu. Condition, fair Appearance, old Mode of writing, very good

Begins on fol 60*a* of the Ms described under D No 697

Complete

A ballad in Colloquial Telugu describing the battle between Rangārāyudu, Ruler of Bobbili and Bussy, the French General in which Rangārāyudu Perished The author is Peddāda Mallēśamu

The following note of Mr Brown appears on a fly leaf in the beginning of the work :—

"The following three tales, viz —

Bobbili Catha
Comara Ramudi Catha.
Camamma Catha

"are popular Ballads or Histories, which are usually prescribed by oral recitation
"alone but meeting with one of the wandering minstrels who subsist by these
"recitations I employed him for about a month to recite all the Ballads he knew
"and these were written down his dictation
" The town of Bobbili is a little to the North-west of Chicacole and the sad
"tale he told is mentioned by Orme in his history

Beginning :

వినుడి బొబ్బిలివారి వృత్తాంతమెల్ల భళీభళీ
రావువంశంబున రంగరాపుదయించెను భళీభళీ
రంగారాయుడు వెంగళరాయుడు అన్నతమ్ములున్న భళీభళీ
అతివీరశౌర్యులున్న అన్నపోటు తమ్ముడు భళీభళీ
తమ్ముడిపోటు అన్నకూడా మెచ్చనివారు బొబ్బిలి
వారు అలాగంటి బొబ్బిలివారిమీద నవలక్షు
కళింగభూమి యేలేవాడు కళింగభూపతి

* * * *

రంగారావును సాధించలేక సీమనున్న పరాసుల
తుకట్టుకుని * * *

హైదరుజంగు అసీనల్లీ గోరుంధోర
మొదలైనవారిని యెత్తుకట్టుకొని మొవాసులు
వున్నబొబ్బిలి మీదికి దండుతర్లేను

బెజవాడ కథాక్రమం బెట్టిదనిన ఫాల్గుణ బ ౧౧ నాడు బొబ్బిలివారు స్త్రీలు పురుషులు మరణాలవుతూవున్నారు ఎటువలెను.

పాచ్చాయీ పరమానా అంది పరాసులాబూసీ
గోలకొండ నవాబుదగ్గఱ పరమానందేను
కళింగరాజ్యం కటకందాకా బూసికి అమలాయె
సికాకోళమే సింధుకటకమే బూసికి అమలాయె

End :

బొబ్బిలిదీసిన వృత్తాంతామూ చెప్పినాడు బూసీ
రాజుచచ్చినా కబురుచెప్పెను నవాబువారికి
ఈ మాటవింటనే కోపమొచ్చెనూ నవాబువారికి
నేనూ విజేనగరమూ కొట్టుమంటెనూ బొబ్బిలి కొట్యావా
పాపం పుణ్యం యెరుగనిబూసీ అమలుచూరిపోయె
పుల్చేరికి ప్రవేశించెనూ బూసీదొరగారూ
పెద్దాడ నాగేశంకొడుకు మల్లేశంతాను
మల్లేశం జెప్పిన కథవినుడి ....

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

బొబ్బిలి ప్రభువయిన రంగారాయడు ఫ్రెంచిదొరయగు బుస్సీతో యుద్ధముచేసి మడియు కథ యిందుగలదు. ఇది జంగముపాటుగా పెద్దాడ మల్లేశము కవిచే రచియింపబడినది. ఈ కథగల పద్య కావ్యమును డి. నెం 2639 రున జూచునది.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 697 రున జూచునది.

No. 2551. బొబ్బిలి కథ.

BOBBILI KATHA

Substance, paper Size, 14⅛ × 10¼ inches. Pages 119 Lines, 24 on a page. Character, Telugu Condition, very much injured Appearance, old. Mode of writing, good

Begins on fol 1*a* of the Ms. described under D No 2502

Complete

Same work as the above

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు చాల గలవు. ఇది డి. నెం 2550 రు ప్రతికి మాతృక.

పూర్వమువలె

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 2502 రున జూచునది.

No. 2552. భజన కీర్తనలు.

BHAJANA KĪRTANALU.

Substance, palm-leaf Size, 16 × 1¼ inches Pages 2 Lines, 6 on a page Character, Telugu Condition, injured Appearance, old Mode of writing, not good

Begins on fol 24*a* of the Ms described under D No. 1355

Incomplete

Devotional songs sung at prayers

Beginning :

నిత్యానంద గోపాలా రామ నిత్యానంద గోపాలా రామా
సదానంద గోపాలా రామ దయానిధి గోపాలా రామా
గోపాలా రామా నిన్నే పొద్దునుతియింతు
చేపట్టి నన్నేలు ఈపాటినైనాను గోపాలా రామా

పల్లవి

ఏది నీమహిమ ముందాదిలో జలనిధు లేదు
వాడప్పు శంక లేదు నీ కెంతైనాను గోపాలా రామా

End :

రంగైన మేటితురంగము నెక్కి చెంగుమనుచు
నీ చెలంతు ? నేమనవచ్చు గోపాలరామ
నీసాటిగలరా విలాసా భద్రాచలవాసుడవై
రామదాసు నేలిన ముద్దు గోపాలా రామా
నిత్యానంద గోపాలా రామా సత్యానంద గోపాల రామా
సదానంద గోపాల రామ దయానిధి గోపాలా రామా।

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.
రామగోపాల విషయకమైన భజనకీర్తన మిది.
ఇందలి గ్రంథాంతరము డి. నెం 1355 గున జూచునది.

No. 2553 భజన కీర్తనలు.

BHAJANA KĪRTANALU

Substance, palm-leaf Size, 15¼ × 1¼ inches Pages 15 Lines, 5 on a page Character, Telugu Condition, slightly injured Appearance, old Mode of writing, fair

Complete

Devotional songs addressed to God Srī Rāma Some of them are by Rāmadāsa of Bhadrādri

Beginning :

పాహి రామప్రభో పాహి రామప్రభో
పాహి భద్రాద్రి వైదేహి రామప్రభో।

శ్రీమన్మహాగుణ స్తోత్రాభిరామ మీ
నామకీర్తనలు వర్ణింతు రామప్రభో ।
సుందరాకార మన్మందిరోద్ధార ని
త్యేందిరా సంయుతానంద రామప్రభో ।
ఇందిరాహృదయ ముని బృందగేహానివాస
కందర్పజనక గోవింద రామప్రభో ।

End :

రామసుధామ బుధానురాగ నాపై
ప్రేమ యెందుకు లేదురా—రామ రామ
వేమారు వినయముతో నామనవి విన్నవించితె
తెలియవేమిరా రామ రామ
ప్రతిదిన ముదరపోషణము సేయుట దొడ్డ
వ్రతమని నమ్మితిరా రామ ! రామ !
సతమని మాయ సంసారమే నమ్మి దు
ర్గతినొంద పాలైతిరా . . . . రామ

* * * *

ఎక్కడనున్నావో నామొరాలకించ
నింతపరాకేలరా రామ రామ
మీపాదసేవచేసిన జనములకెల్ల
పాపములంటవురా రామ రామ
తాపత్రయము చిక్కులు నివారణచేసి
దరిజేర్చగతినీవెగా రామ రామ
ఈపట్ల నెనరుంచి దయజూడకున్నానే
నెవరివాడనౌదురా రామ ! రామ !
ఆపద్బాంధవ భద్రాద్రీశ తుమ్మలచెర్వు
గోపాలుడ నీవెగా రామసుధామ !

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు.

రామభజన కీర్తనలిందు గలవు. అందుఁ గొన్ని భద్రాద్రి రామదాసుగారివి.

No. 2554. భజన కీర్తనలు.

BHAJANA KĪRTANALU

Substance, paper. Size, $7\frac{3}{8} \times 6$ inches. Pages 52. Lines, 14 and 15 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 87*a*, 122 and 134 of the Ms. described under D. No. 1414.

Incomplete.

Contains devotional and philosophical songs taken from Guttenadivirāmāyana and Rāmadāsakirtanalu

Beginning :

కీర్తన

తర్లీపోతాము చాల దయ యుంచండీ మేము
మళ్లీ జన్మాలకు రాము మము దీవించండీ ॥తర్లీ॥
బార్లుగట్టీ భక్తావరులూ పాటులుపాడుచూ మూడు
యేర్లుగలసీనట్టు వారి నెరిగీ వేగముగా ॥తర్లీ॥
సాహస మనేటి కత్తి చేతనేపట్టి, సర్వ
మోహపాశములన్నీని మొదటికే త్రుంచి ॥తర్లీ॥
తారక మంత్ర పీయూష ధారలు గ్రోలుచు,
వేడ్కతో రామభద్రాచల పదము నే గంటీ॥
తర్లీ పోతాము చాల దయ యుంచండీ, మేము
మళ్లీ జన్మాలకు రాము మము దీవించండీ॥

End :

Fol 114

కుదుపగ దనుజులు కుంభకర్ణునీ
నిదుర లేపి రపుడూ,
మదమున జెలగెడు మహిషమువలెనే
విదళించియు వాడూ
పదరక రావణ సీత నొసంగీ బ్రతుకుము నెన్నాడూ
అది గూడదు నీవరుగు మనంగా కదలి వచ్చినాడూ॥ ॥నడిచిరి॥
వనచరులని దానవులని తెలియక వడిసి మ్రింగునంతా
శంతను తోడుత వచ్చియు రామా
భద్రునిఁ దరిమెనుగా
అంతలోనే వనచరులు రాఘవుల
చెంత బారిపోగా
మంతున గుత్తైన దీవి హను
మంతుని దొర యనగా
నడిచిరి లంకకు వడిగ వానరులు
జడియక చెలరేగీ

* * * *

Fol. 122

కందార్థం.—

కంజశరు డమ్మ చిల్లని
రంజిత మధు దంతిమీద రణభేరి ఝుణం

జంజం ఝుణ జంజం ఝుణ
జంజం ఝుణ యనుచు వెడలె జగతి వడంకగ॥

* * * *

Fol 134

చాలురా నీతోటి మేలు చాలురా కృష్ణయ్యా,
స్త్రీలతో కూడుండవలసీ, బాలకృష్ణావ
తార మెత్తి మూఁనున్న వార్కి దెచ్చి మేలుగా
ముంగిళ్ల వేసితివి॥

* * * *

వినరా సదానంద యోగీ, నీవు
విన నేర్తువని విన్న వింతు బైరాగీ
వినరా సదానంద యోగీ॥

End :

Fol 140

శ్రీరామ నాయక చిత్తములోపల
కోరి వేడెద ప్రోవ రా

* * * *

ఇతర దైవముల వేడనురా గోకుల పాల
పతితూని కృప జూడ వేరా, రారా, ధీరా, వీరా
పతితపావన బిరుదు పద్మనాభ మీకు
గలుగ సతముగా మీ స్మరణచేతు
వ్రతములు సాధించ లేనూ, శ్రీరామ
నాయక చిత్తములోపల కోరి॥
ప్రాకటముగ నన్ను బ్రోవుమీ, ప్రభు, లావురీశ
నీకు దాసుడ నుమీ, రమీ, నమీ కామీ
నాకు దిక్కు నీవె సుమీ, నారదవందిత కృష్ణ
చేకొని ప్రోవుమీ నన్ను శ్రీహరీ ప్రధుల గోపాల
శ్రీరామ నాయక చిత్తములోపల కోరి వేడెద ప్రోవరా !

గ్రంథాంతమం దీ వ్రాఁత గలదు.—"సర్వధారి సంవత్సర జ్యేష్ఠము శు ౯ ల వరకు కీర్తనలు సంపూర్ణము"

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

గుత్తెనదీవి రామాయణము, రామదాసు కీర్తనలు, తాడంకి వేంకటదాసు కీర్తనలు మొదలగు వానిలో నివి కొన్ని స్తోత్ర వేదాంత విషయకములైన కీర్తన లిందుఁ గలవు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1414 రున జూచునది.

No. 2555. భరతసార సంగ్రహము.

BHARATASĀRA SAṄGRAHAMU

Substance, paper Size, 8 × 6¼ inches Pages 47 Lines, 25 and 26 on a page Character, Telugu Condition, fair Appearance, old Mode of writing, good

Complete

Important topics on the science of dancing beginning from Bharata's Nātya Śāstra to Saṅgītaratnākara are dealt with in this The author is Cillakūri Divākara Kavi The work is dedicated to God Śrī Rāma

Name of the Scribe is—Cillakūri Ādinārāyana

Beginning :

క. శ్రీరామ నీదు కృతియై
సారంబగు భరతసార సంగ్రహము చమ
త్కారము తగ నొనరింపుదు
నా రూఢిగ సూరిజనము లౌరా యనఁగన్.

సీ. భరతము ధరలోనఁ బదియాఱు విధములై
విలసిల్లునందుఁ గోహళమతంబు
నందికేశ్వరు వాయు నందన నారద
ఫల్గున శుక్రుల భరతములును
యాజ్ఞవల్క్యుయు గురు డల భరతాచార్యు
లరుదార జెప్పిన భరతములును
నమర సంగీత రత్నాకరమును పది
విధములు మఱి యాఱు విధములేను
తెలియఁజాలను బరిపాటిఁ దెలియగాను
నేరయు విధము లొక్కటిగాను నీదు కృపను
పద్యకావ్యం బొనర్తును హృద్యముగను
పరమ మునిజన సన్మాన గరుడ గమన

సీ. అందు నాలుగు గతు లభినయంబులు హస్త
కరలస ద్ద్వాదశ ప్రాణములును
సరవిన సంయుత సంయుత నృత్యహ
స్తములు పాద వివిధ స్థానకములు
నెరయ శిరోభేద నేత్రభేదములు స
ర్వాంగాభినయ బాంధవాభినయము
లను రీతులమరు హస్తాధ్యాయ మఖిల ల
క్షణ లక్ష్యములతోను సరసముగను
భరతశాస్త్రి విశారదుల్ పండితులును
సుకవి వరులు దయా దృష్టిఁజూచి యలర

తెలుఁగు గావింతు నిలను సుస్థిరముగాను
నవధరింపుము శ్రీరామ ! యఘువిరామ !

End :

సీ. దేశాక్షి మోహన దీప్త రామక్రియల్
పంజరంబున జైరి ప్రాణసఖులు
కాంభోజి ధన్యాసి కడు జెలంగు ముఖారి
రమణులు మహిని శ్రీరాగమునకు
ఘంటారవంబును కల్యాణి సౌరాష్ట్రి
నాటకు నింతులు నయము మీఱ
ఘూర్జ పంతువరాళి కొమరొప్ప మారువ
సతులు నిద్దరిలో వసంతమునకు
నొకని కొకనికి సతులు ముప్వురు దలంప
నెఱిఁగి స్త్రీ పురుషార్థము లేర్పరించి
పాడ నేర్చిన వారె పో భాగ్యవంతు
లగుదు రిది రాగలక్షణం బబ్జనాభ !

ఉ. శ్రీయుత చిల్లకూరి కవి సింహదివాకర తారకాది నా
రాయణదాసు లక్షణ సరాగ్రణి ధీమణి భద్రవాచకా
ధ్యాయుత కీర్తి వ్రాసె భరతార్థము సద్బుధులెంచ ధాత్రిలో
శ్రేయము మీఱఁగా వెలయ శ్రీరఘురాముని రక్షణంబునన్.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

భరతముని నాట్యశాస్త్రము మొదలు సంగీత రత్నాకరము దాక గలుగు నాట్యశాస్త్ర గ్రంథముల సారము పద్యకావ్యముగాఁ గూర్పఁబడినది. చిల్లకూరి దివాకర కవి దీనికిఁ గర్త. ఈ పుస్తకమునకు చిల్లకూరి ఆదినారాయణ దాసు ప్రతి విలేఖకుఁడు. గ్రంథ మిది శ్రీరామాంకితము.

No. 2556. భరతసార సంగ్రహము.

BHARATASĀRA SAṄGRAHAMU.

Substance, paper. Size, $10\frac{1}{4} \times 7\frac{5}{8}$ inches Pages, 79 Lines, 16 on a page. Character, Telugu. Condition, fair Appearance, old Mode of writing, fair.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు గలవు.

ఇందు హస్తాధ్యాయము మృదంగాధ్యాయము సమగ్రముగాఁ గలవు. చిల్లకూరి దివాకర కవియే దీనికిఁ గర్త.

పూర్ణము వో॰ళ.

No. 2557. భారతసార సంగ్రహము.

BHARATASĀRASANGRAHAMU.

Substance, paper Size, 7¾ × 6 inches Pages, 41 Lines, 20 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old Mode of writing good

Incomplete

Same work as the above

(వి-వి)—

అసమగ్రము. శాస్త్రాధ్యాయము మాత్ర ముండక గలదు. వ్రాంత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

No. 2558. భారతసార సంగ్రహము.

BHARATASĀRA SAṄGRAHAMU

Substance, paper Size, 7¾ × 6 inches Pages 17 Lines, 19 on a page Character, Telugu. Condition, fair Appearance, old Mode of writing, good

Incomplete.

Same work as the above

(వి.-వి.)—

అసమగ్రము, మృదంగాధ్యాయము మాత్రము గలదు. వ్రాంత తిన్ననిది. తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

No. 2559. రామాయణ కీర్తనలు.

RĀMĀYANA KĪRTANALU

Substance, palm-leaf Size, 13 × 1¼ inches Pages 4 Lines, 7 on a page. Character, Telugu Condition, injured Appearnce, old Mode of writing, not good

Begins on fol 13*a* of the Ms described under D No. 1738.

Complete

Describes the story of Rāmāyana The name of the author is not known.

Beginning :

శ్రీరామ నిత్యము స్తుతుడౌట సత్యము॥
రామ రామ రామ రామ రామ యేల పల్కవో॥ 1
కౌసల్య నోముగా కలిగిన స్వామిగా 2
అందరికి హితవుగా... 3
.... 4
దినదినాల వృద్ధిగా దిక్కులంద ప్రసిద్ధిగా 5

బాలులెల్ల గూడుకా బంతులాడ వేడుకా 6

తపసి వచ్చి వేడగా తమ్ముడు నీవు జోడుగా 7

........................జాడతె 8

పలుకులెల్ల నమృతము పంచదార చిల్కగా 9

మీ వశిష్టు త్రోవలే మీకు తోడ గావలె 10

చూడ పంద్రెండేండ్లయా జోడు విలుకాండ్రయా 11

.... 12

మారీచు మాయలే మారు మడియ జాయతె 18

మౌని హర్షించెగా మరి మరి స్తుతించెగా 14

End :

విలుకొన్న వాడ వాయాల ....
మిమ్ము దలచినా ఎన్ని మార్లు దలచినా॥ 113
ఎప్పుడు మిమ్ము జూతునో యిందుకేమి సేతునో॥ 114
ఎందాక మారుదు యేను...... ...

(వి-వి.)—
సమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.
ఇందు రామాయణ కథ గేయరూపమున గలదు. కర్త పేరెఱుఁగరాదు.
ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1738 లోన జూచునది.

No. 2560. మువ్వగోపాల పదములు.

MUVVAGŌPĀLA PADAMULU.

Substance, paper Size, 13½ × 8½ inches Pages, 28 Lines, 35 on a page. Charater, Telugu. Condition, slightly injured Appearance, old Mode of writing, not good.

Incomplete

This contains songs of erotic nature A commentary is written on these songs by an unknown author, explaining the sentiments of the lovers and other sastric topics bearing on them.

Beginning :

యదుకుల కాంభోజి - ఝంప.

ఇట్టి గుణశాలికి ఈడెవరు ఘననీల

ఇది నీకు తగు సుశీల

అట్టె క్షీరాబ్ధిలో బుట్టలే దీ బాల

అయిన నిదియొక్క కమలా——గోపాల ఇట్టి॥

ఇరుగిల్లు పొరుగిల్లు ఇంతింతా తెలుగునా

ఇంటి వాకిట నిలుచునా

పరసతులతో నయినా పలు దెలిచి నవ్వునా

పణతి యించుక యడ్డినా

పరిహాసముగ నీవు పలుకగ నయినాను

వలపు నీ కగపడుచు నా
తరుణులకు పురుషు లే దైవమని నమ్మిన
తలపెన్నటికి మరచునా, ఈబాస,
కలనయిన నొరులను కన్నెత్తి చూచునా
గట్టిగా మాటాడు నా
పొలతి యత్త మామలు పోరుపెట్టినగాని
అలవారిగిరి దాటునా
ఛలముచేసితరులు చాల దూరినగాని
శాంతగుణము వీడునా
సులభు డయి తనరూపు చూచి సొక్కెదనని
సుంత గర్వం బొందు నా; సుఖసదన,
కొఱగాని వార్తలు కోర్కె నాలించు నా
గురు భక్తితో వదలునా
పరులవార్తల నింత పలుక నోరెత్తునా
పాపలేశం బెఱుగునా
వెఱవకనె నీ కెదుట వేగముగ నడచునా
వర శీలమును మాను నా
సరసుడవు గోపాలసామి నిన్నెనసిన
జాడ చెలులకు దెలుపునా—యెపుడయిన.

ఈ నాయిక తన పురుషునియందే మనసుంచినదిగా నున్నది గనుక, స్వీయ, ఇందుకు లక్షణము. రసమంజరి. స్వామి న్యేవాను రక్తా స్వీయా. సురతమందు జాణకత్తెగా నున్నది గనుక ప్రగల్భ. ఇందు కుదాహరణము—రసమంజరి సురత కలాప కోవిదా ప్రగల్భా—పురుషుడే దైవమని నమ్మినదిగా చెప్పబడియున్నది గనుక ఈ నాయకుడు పతి యనదగు నిందు కుదాహరణకు రసమంజరి. విధివ త్పరిగ్రాహకః పతిః. ఈ నాయిక లక్ష్మియని చెప్పుటయందు క్షీరాబ్ధిలో పుట్టలేదని సుంత తక్కువ చెప్పబడినందువల్లను న్యూనతా ద్రూప్యకాలంకారమగును. ఇందు కుదాహరణము. అలంకార శాస్త్రము సాధ్వీయ మపరా లక్ష్మీరసుధాసాగరోదితా, రూపయౌవనాదులను ఉబాహరించుట శృంగార రసమందు ఆలంబన గుణ మనబడును. ఇందు కుదాహరణము. ఆలంబన గుణో రూప యౌవనాది రుదాహృతా.

End :

ఇప్పుడు ఈలాగుచేసి చాల మళ్లెప్పటివలె గూడనేల
అప్పప్ప నీమాయ లెల్లను గోపాల ఒప్పగింప చాల
దేవకీబాల,
చప్పుడుసేయక నీవడకిల్లు నేచేర వచ్చితిగదరా
అప్పుడు దీపము లేకయున్న చేతులేల పట్టితివిరా
ఉప్పొంగుచును నీమోవియాని ముద్దులుంచ నేను వదరా

తెప్పన నీకుద్దుమోము ఆవలికి తిప్పుకొంటివేలరా
పోడిమిగా నీవు నాకురులనుమువ్వి ఈడకొప్పు పెట్టగా
వాడుకగలవారివలెనే చీకటివేళ విరులు చుట్టగా
ఈడులేని నాలే తొడపిరుదులు నింప్పుగాను బట్టగా
వేడుకగా నిను కౌగలించబోతే వదలించుకొంటివిగా నీకిదిబాగ.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యముగలదు. గ్రంథపాతములు లేవు.

మువ్వ గోపాలపదములను శృంగార పదములు పెక్కు లిందు వ్రాయబడినవి. వానికి నాయికా నాయకులు రసభావములు మొదలగు శాస్త్రీయ విషయములు లక్షణోదాహరణ పూర్వకముగా నిందు వివరణమెవరో వ్రాసిరి

No. 2561. మువ్వ గోపాల పదములు.

MUVVA GŌPĀLA PADAMULU

Substance, paper Size, 13 × 8½ inches Pages 92 Lines, 21 on a page Character, Telugu. Condition, slightly injured Appearance, old Mode of writing, fair. There are some corrections here and there.

Complete

Contains songs written by Ksētraya is praise of Gōpālaswāmi worshipped at Muvva and also those written on Acyutavijaya Rāghava Naik of Tanjore, probably by the same author From a stanza found in Āndhrakaumudi it is made out that poet Ksētraya was a Contemporary of Acyutarāghunatha of Tanjore whose son is Vijayarāghava Naik The author Ksētraya was a resident of Muvva in Kistna district But he lived for some time in the Northern districts and wrote songs on the Gods worshipped in those places and on the Kings

Beginning :

అందగాడనామువులేరా, ఆదివరాహ, అ, ల్లందు
కైతె నెఅజాణవు ఆదివరాహ, అం ॥
మొప్పెవగలు చాలించు మొగవారు లేరో నీకు
లోన, నప్పగా బిఱువుమనేవు ఆదివరాహ
* * * *
కోడెకాడవై మువ్వగోపాలునివలె నాతో
నో రాడజూచేవదేమయ్య ఆదివరాహ
ఈడులేని రతులనేలి యీాయరాని బాసలిచ్చి
ఆడి తప్పకు దోసము, ఆదివరాహ
* * * *

తంజావూరి యచ్యుత విజయరాఘవనాయని విషయము.

కాంబోజి-త్రిపుట ౩౮

గజరాజగమన యీ కపటము నే నేమెఱుగ
విజయ రాఘవేంద్రుని వితములాయె నే॥ గజరాజ॥

*　　　*　　　*　　　*

భైరవి-త్రిపుట ౩౯

ఇటువంటివాడు రానేలె యీలాగైతే యేటి వేడుకతనమే
విటరాయడచ్యుత విజయరాఘవుడెంతో వెఱుచునమ్మ దానికి ఓ చెలియ॥ ఇటువంటి॥

End :

ఉసేని-ఆది ౧౩౧

చెల్లబోయెంత వేగమే తెల్లవారెకా
ఉల్లములో చాల వింతైయున్నది మువ్వగోపాల॥ చెల్లబో॥
ఇద్దఱ మిదివరదాక యెడబాసిన వెతదీర
కొద్దిగా నింత నేపైన ముద్దులాడుకొంటిమో
నిద్దమైన తమిదీఱ నెలతరమ్మని నీవు
ముద్దుబెట్టి నీమోవి నామోవిపై నున్నంతలో॥ చెల్లబో॥
చెలువుడ నీవు నేను వలరాజుచే జిక్కిన

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులంతగా లేవు శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు. కొన్ని పాఠ సంస్కరణములు పెన్సిలుతో చేయబడినవి.

క్షేత్రయయను కవి రచియించిన మువ్వగోపాల పదములిందుఁగలవు. నడుమ చాల పదములు తంజావూరి యచ్యుత విజయరాఘవనాయునివారిపై రచియింపబడినవి కలవు ఆ పదములుగూడ క్షేత్రయ రచించినవిగావచ్చును. క్షేత్రయ రచించినదిగా నీ క్రింది పద్యము ఆంధ్ర కౌముదిలోఁ గలదు. "మువ్వ గోపాల భక్తేన క్షేత్రకవినా ఉక్తత్వాచ్చ" అని

క. తముఁ దామె వత్తు రర్థులు
క్రమమెఱిఁగిన దాతకడకు రమ్మన్నారా
కమలంబులున్న చోటికి
భ్రమరంబుల నచ్యుతేంద్ర రఘునాథనృపా॥

పై పద్యము క్షేత్రయకవి తంజావూరి యచ్యుత రఘునాథ భూపాలుల కాలమువాఁడని తెలుపుచున్నది. రఘునాథ భూపాలుని కొమారుఁడే విజయరాఘవ నాయకుఁడు. క్షేత్రయకవి కృష్ణామండలమందలి మువ్వయను గ్రామమువాడని తెలియనగును. కాని యాతడు దక్షిణదేశమునఁ గొంతకాలము వసించి యక్కడి రాజులమీఁద, దేవతలమీఁద గేయముల గొన్నింటిని రచియించెను.

గ్రంథాంతమున నెనిమిది యాకులపై ఆంధ్రవ్యాకరణ విషయము గలదు.

No. 2562. మువ్వ గోపాల పదములు.

MUVVA GŌPĀLA PADAMULU

Substance, paper. Size, 13¼ × 8 inches Pages, 172 Lines, 24 on a page. Character, Telugu, Condition, injured. Appearance, old Mode of writing, good.

Fol 31 to 46 are left blank

Incomplete

Same work as that described under D. No. 2561.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత చక్కనిది. తప్పులు లేవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

ఇందు 264 మువ్వ గోపాల పదములున్నవి. ఆ పదములు నెం 2561 రున వర్ణితమైనవే. కాని యిందుపదముల వ్రాతకుఁ బూర్వము, శృంగార నాయికా నాయకుల లక్షణములును, మువ్వ గోపాల పదముల (పదారంభములు చూపఁబడినవి) లోని నాయికా నాయకుల భేదములు తెలుపఁ బడినవి.

ఇది నెం 2561 రున వర్ణితమే.

No. 2563. మృదంగ లక్షణము (సటీకము).

MṚDANGALAKSANAMU (WITH MEANING).

Substance, palm leaf Size, 16½ × 1¼ inches Pages 5 Lines, 7 on a page. Character, Telugu Condition, fair Appearance, old Mode of writing, fair.

Begins on fol 8*b* of the Ms described under D No 2538

Incomplete

Same work as that described under No 13011 of the Sanskrit Descriptive Catalogue

Beginning :

మద్దెలక్రమం—

శ్లో. పురా మురాసురో నామ దేవానామంతకో బలీ
వృత్రాసురస్తు బలవాన్ యుతాయుతబలోత్కటః ॥
సత్రయాగప్రవృత్తే తం గంగాతీరే మనోహరే ।
హింసత్యాంతకాంతారే మునిభిః కలితే వనే ॥

* * * *

మహాప్రళయకాలస్య తాండవస్య చ సన్నిధౌ ।
మృదంగం వాదయామాస మహానందీ లయానుగం ॥

టీక. పూర్వమందు మురాసురుడనేటి రాక్షసుడు గంగాతీరమందు మునీశ్వరులు సత్రయాగం చేస్తూండగాను దేవపతి మొదలయిన బ్రహ్మ విష్ణు మహేశ్వరులున్ను పురోడాశన నిమిత్తమై వస్తేను, ఆ దేవతలకు రాక్షసులకు యుద్ధమైతేను ఆ కాలమందు విష్ణువు మురాసురుని పట్టుకొని, కాళ్లు,

చేతులు, శిరస్సు మూడున్ను ఖండించి వానిశిరస్సు రెండు కప్పులుచేసి రెండు పార్శ్వాలతీసి కట్టెను. వానిపాదాల చర్మములు తీసి వార్లు చేసి రెండు రంధ్రాలుచేసి కొట్టియూనెను. వాని కడుపులోవున్న అన్నంతీసి బోనంగా చేసి ఆరు అంగుళాల ప్రమాణంగా యెడమ పార్శ్వంచేసి, కుడి పార్శ్వమందు చిట్టెమున్ను వి భూతిన్ని అన్నమున్ను యీ మూడున్ను గూర్చి మర్ధనంచేసి ముఖమందు ఎనిమిది అంగుళ ప్రమాణం కరిణవేసి వాయించగా యెడమ పార్శ్వమందు ధిమిధిమా అనే శబ్దం పుట్టెను. కుడి పార్శ్వమందు ధ్వని పుట్టెను. అటువంటి మృదంగం తీసుకొని సంతోషం కలవాడై నందికేశ్వరునికి యిచ్చెను. ఆ నందికేశ్వరుడు ఆ మృదంగం తీసుకొని దీని స్వరూపం ఏమని అడిగితేను, ఓయి నందికేశ్వరుడా! మురాసురునిదేహం దీనికి రెండు ముఖాలు అది ఏవి అంటేను, కంఠమున్ను పృష్ఠమున్ను, ముఖమందు ధ్వనిన్ని పృష్ఠమందు ధిమిధిమా యనే శబ్దం పుట్టెను. ఈ ప్రకారాన నాచేత చేయఁబడిన మృదంగం నీకు యిస్తిని నీవు తీసుకొని దేవదేవ మహాదేవుండైన యీశ్వరునివద్ద వాయించుమని చెప్పితే ఆ నందికేశ్వరుడు ఆ మృదంగం తీసుకొని మహాప్రళయ కాలంతోడ వరుస మయ ? మందు వాయించెను. లయననుగుణముగా నటియింపగా వాయించెను ?

End :

ఖండజాతి—

శ్లో. వసంత తాళకర్తవ్యం జగణోమగణస్తథా ।

వసంతతాళానకు॥ ౭౭౭॥

శ్లో. నగణోమగణోవాపి భవేద్రాజ వినోదనే ॥

రాజవినోద తాళానకు॥ ౭౭౭॥

సంకీర్తనజాతి—

శ్లో. జయమంగళ సంజ్ఞాస్యాత్....... .... ।

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతే మంచిది. తప్పులు గలవు శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది సంస్కృతము డి. నెం 13011 రున వర్ణితమయినదే.

ఇందలి గ్రంథాంతరమును డి. నెం 2538 రున జూచునది

No. 2564. రాగతాళ చింతామణి.

RĀGATĀḶA CINTĀMANI

Substance, paper Size, 8½ × 6½ inches Pages, 240 Lines, 21 on a page Character, Telugu
Condition, injured Appearance, old Mode of writing, very good

Begins on fol 1*a* The other work herein is 123*a* Svaiarāga Sudhārasamu.

Complete

All the aspects of Rāga and Tāla described in Bhaiatas Nātya Śastia have been briefly dealt with in this Gōvindamantii of Pōlūiu is the author, and he wrote this work at the intance of Bussabhūpati of Kattamūiu. The work is dedicated to God Śri Rāma

Beginning :

శ్రీ విద్యా రమణామరేంద్రదివిజ శ్రీదాయి పాదాంబుజ

శ్రీవిద్యోగ జనాంతరంగ విహిత శ్రేయోనిదానైకనా

దావిర్భావ విలాసవేదలతికా దాంపత్య విభ్రాజితే
జోవృత్తిన్ మదిలో దలంతుఁ గమలాక్షున్ రామభూపాగ్రణిన్

* * * *

సీ. ఆంధ్రశాస్త్రి మొనర్చు నాదికవీంద్రులౌ
నన్నపార్యుల సన్నుతించి
కవిరాక్షసుని భీము కవిచంద్రు నెఱ్ఱాఖ్య
సుకవీంద్రుఁ దిక్కన సోమయాజి
నభినవదండిఁ బోతామాత్యు శ్రీనాథు
సోముని భాస్కరు సోమనార్యు
పెద్దార్యుఁ దిమ్మార్యుఁ బిన వీరనార్యుని
రామభద్రుఁ దెనాలి రామకవిని
మల్లనాభిఖ్యు ధూర్జటి మఱియు సుంక
సాలసింగార్యు వెంగార్యు సరసులయిన
ప్రాక్తనాంధ్ర కవీంద్రులఁ బ్రస్తుతించి
యాధునికులైన సుకవుల నభినుతింతు॥

గీ. భవవిరించి భరతపార్థ దత్తిలకోహ
లాంజనేయకుంభ జామరేంద్ర
నందిగుహమతంగ నారదశార్ఙ్గదే
వాది భరతవిదుల నాశ్రయింతు

* * * *

వ. ఇట్లభీష్ట దేవతావందనంబును, సుకవిజనాభినందనంబును, కుకవిజననిందనంబును గావించి యేనొక్క భరతశాస్త్రం బాంధ్రవచన రచనా సుబంధ బంధుర ప్రబంధ రత్నంబుగా నొనర్పం బూని యున్న సమయంబున.

చ అతులితకట్టమూరి కలశాంబుధికిం బరిపూర్ణచంద్రుడై
నుతను మనోభవుండు పరిశుద్ధ మహోన్నత పుణ్యమూర్తి స
న్నుత విభవాభిరాముడు వినూత్న మహాగుణ రత్నభూషణో
న్నతుడు చెలంగె భాగ్యనిధినా ధర బుస్సనృపాలు డెంతయున్.

క. శీతాద్రిసేతుమధ్య
ఖ్యాతాన్విత భోగభాగ్య గౌరవమమరన్
భూతలమేలుచు బుస్స
క్ష్మాతలపతి యొక్కనాడు సంతసమొసగన్॥

* * * *

సీ. నిరుపమాన దయారస వరకటాక్ష
వీక్షణంబుల ననుఁ జూచి వేడ్కనిరొ
విశదదరహాసమును విలాసవిమలమృదుల
మధుర గంభీర తరవచో మహిమమెసర.

సీ. శ్రీరామ చరణాబ్జ సేవాధురీణయా
ర్వేలవంశాంభోజ బాలసూర్య
సురుచిరాపస్తంభ సూత్రకౌండిన్యస
గోత్ర పోలూరి సత్కులపవిత్ర
రామచంద్రాంబికా రమ్యగర్భాబ్ధియా
మవతీంద్రయోబయా మాత్యపుత్ర
గోవిందసుకవీంద్ర గుణసాంద్ర సంగీత
శాస్త్రిమాంధ్రోక్తి విస్తారమునను
పూర్వులెవ్వరుఁ జేయర పూర్వమిట్టి
భరతశాస్త్రంబు తెలిగింప ప్రౌఢవీవె
యగుదువటుగాన గాంధర్వమాకలించి
కబ్బమొనరింపు మొకటినీవబ్బురముగ.

గీ. సప్తసంతానములలోన శాశ్వతంబు
సత్కృతియకాన శ్రీరామచంద్రు పేర
షాంకమమరంగ బ్రతిపద్య మంకితముగ
చేయుమీకృతి చిరయశశ్శ్రీవహింప.

* * * *

సీ. సంగీతశాస్త్రంబు సర్వంకషప్రజ
గలిగియుఁ దొల్లిటి కవివరేణ్యు
లీభాతినాంధ్రోక్తి శోభితకావ్యంబు
పచరించనదియొక్క భాగ్యమనియు
సకలగుణాఢ్యుఁడౌ సర్వజ్ఞుఁడైనట్టి
రామభూపాలుఁడీ రమ్యకృతికి
నాయకరత్నమై నలువొందుటొకభాగ్య
మిదిసేయసత్కీర్తి యొసఁగుటొక్క
భాగ్యమనితలంచి యిటువంటి భాగ్యగరిమ
దొరకెనిపుడని సంతోషపరవశమున
సాహసముచేసి భరతశాస్త్రంబు తెనుఁగు
కబ్బముగఁజేయ బూనితి నిబ్బరముగ.

గీ. శార్ఙ్గదేవాది భరతజ్ఞ జనులకైన
చాలదుస్సాధ్యమైన యీ శాస్త్రగరిమ
తెలియశక్యమె యైన నాతెలిసినంత
తెలియజేసెద నొక్కింత తేటగాఁగ.

* * * *

వ. ఇట్లు సభాజనప్రార్థనా పురస్సరంబుగా సేయఁబూనిన యక్కబ్బంబునకు రాగతాళ చింతామణియను శుభనామంబు ఘటియించి ప్రతిపద్యనాయక రామనామాంకిత నిరవద్యపద్యాత్మకంబె

సహృదయ హృదయాహ్లాదకంబై యొప్పునట్లుగా సంగీతశాస్త్ర ప్రబంధరత్నంబు శ్రీ రామభద్ర కరుణాకటాక్ష వీక్షణాతిశయ సంప్రాప్త సారస్వత విశేషంబున రచియింప నుపక్రమించెద......

End :

క. నాలుగు ద్రుతమును లఘువును
మాలికగా పంచఘాత మర్యాహ్వయమై
తాళమున మూడు మాత్రలు
కీలితముగ రామభూప కీర్తికలాపా.

Colophon :

ఇది శ్రీమద్రామ భద్రాంచిత కరుణాకటాక్ష వీక్షణా సంలబ్ధ సారస్వత విచిత్ర పోలూరి వోబయనామాత్య పుత్త్ర సకలసజ్జన విధేయ గోవిందనామధేయ ప్రణీతంబైన రాగతాళ చింతామణియను సంగీత శాస్త్రీయ మహాప్రబంధంబున నానావిధ నాట్యలక్షణంబును, నటనటీమర్దలికా లక్షణంబును, చతుర్విధ వాద్య నిరూపణంబును, తాళమనువర్ణనంబును, దశప్రాణ నిర్ణయంబును, చూళాది సప్త తాళ లక్షణంబును, చతుర్వింశత్యుత్తర శతాదిశుద్ధతాళ భేద నిరూపణంబులైన పంచమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పులంతగాలేవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

రాగతాళములఁగూర్చి నాట్యశాస్త్రమునగల విషయములెల్ల నిందు సంగ్రహింపఁబడినవి. పోలూరి గోవింద మంత్రి దీనికిఁగర్త. కట్టమూరి బుస్స భూపతి యీ గ్రంథ రచనమునఁ గవికి ప్రేరకుఁడు. ఈ గ్రంథము శ్రీ రామాంకితము.

ఇందలి గ్రంథాంతరము. 123 a స్వరరాగ సుధారసము.

No. 2565. రాగతాళ చింతామణి.

RĀGATĀḶA CINTĀMAṆI.

Substance, paper Size, 12⅝ × 8⅜ inches Pages, 181 Written, on one side Lines, 22 on a page Character, Telugu Condition, injured Appearance, very old Mode of writing, not bad

Begins on fol 1-*a*. The other work herein is 181-*b* Abhinayadarpanamu.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులున్నవి. శైథిల్యము చాలఁగలదు. గ్రంథపాతములు చాలఁ గలవు.

పూర్వమువోలె.

ఇందలి గ్రంథాంతరము 181 b అభినయ దర్పణము.

No. 2566. రాగతాళ చింతామణి.

RĀGATĀḶA CINTĀMANI

Substance paper. Size 11⅝ × 9¼ inches Pages, 307. Lines, 20 on a page. Character, Telugu. Condition, good. Appearance, new. Mode of writing, fair.

Complete.

Same work as the above

(వి-వి.)—

సమగ్రము. వ్రాంతమంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు పూర్వము వలె.

No. 2567. రామకథ.

RĀMAKATHA.

Substance, palm-leaf Size, 14 × 1¼ inches Pages, 11 Lines, 5 on a page Character, Telugu. Condition, very much injured Appearance, old Mode of writing, not good

Begins on fol 21-*a* of the Ms described under D No. 127

Complete.

The story of Rāmāyana is described in this song

Beginning :

. . . . . .

రఘుకులరాఘవరామా,

రామాదశరథ రామా,

జానకిరమణా రామా || రామా ||

. . . . .

హరిహర బ్రహ్మాదుల

చరణంబుల కెఱఁగి

శ్రీవాల్మీకులు తొల్లి

చెప్పినయీకా

. . . .

. . రామునికథ ఉత్సవమునను,

రావణ బాధలచేతి

రాయిడికోర్వకవచ్చి

దేవతలందరు

* * * *

End :

. . . పురమున నెలకొన్న

చక్రాని కేశవమూర్తికినిది

స్వామి శ్రీరఘురామా.
అక్కరతో మమ్మేలు
ఆపదలన్ని మాబాపి
పెక్కువిధంబుల సంపదలిచ్చి
పెంపుగ రక్షించుమా.
రామా శ్రీరఘురామా॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిదిగాదు. తప్పులు హెచ్చు. శైథిల్య గ్రంథపాతము లు చాలగలవు.
రామకథ గేయ రూపముగాగలదు. కర్తపేరెఱుంగరాదు.

No. 2568 రామ మంగళహారతి.

RĀMA MANGALAHĀRATI.

Substance, palm-leaf Size, 14⅞ × 1¼ inches Pages, 2 Lines, 5 on a page Character, Telugu Condition, injured Appearance, old Mode of writing, Fair.

Begins on fol 9-*a* of the Ms described under D No 1365.

Complete

Contains songs addressed to God Sri Rāma

Beginning :

అట్టిసురలు మొరబెట్టగావినివచ్చి
గట్టిగా కౌసల్య గర్భమందు
పుట్టితావు తాటకి గొట్టిమిథిలజొచ్చి
అట్టె సీతను జేబట్టిన రామా| ॥ మంగళం మంగళం ॥
. . . . . .

End :

మాటే వెంకటరమణ మహీపాటి నగరిలో
ఆట్లాడుచున్నట్టి అయోధ్యరామా ! ॥ మంగళం మంగళం ॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములుగలవు.
మహీపాడు గ్రామమున వెలసిన శ్రీరాముని మీఁది మంగళహారతి గేయ మిందులోనున్నది. కర్త పేరెఱుంగరాదు.

ఇందలి గ్రంథాంతరమును డి. నెం 1365 రున జూచునది.

No. 2569 రామానుజ కీర్తనలు.

RĀMĀNUJA KĪRTANALU.

Substance, palm-leaf. Size, 9⅞ × 1⅞ inches. Pages, 227. Lines, 8 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good.

Begins on fol 1-*a* The other works herein are 114-*b* Gōdāstakamu 115-*b* Gitarāmānujamu

Incomplete

Contains songs bearing on Viśistādvaita system Some of the songs are by Singarācārya.

Beginning :

తానాని అభిమానించునట్టి దేహము
వానా మెఱుపుమాత్రమే నిలుకడ
లేనిదనుచు దయను మాశఠగోపరానతిచ్చుటా వినవే
గణుతింపతను సంపదల్ చూచిననాతిక్షణి
కములైనవెనుక పరిపూర్ణగుణనిధి యతిపాతిని
విడువక ప్రణుతిచేసి బ్రదుకరే
జాతిమాలిన సంపదల్ జాలకుమీది వ్రాత
మాత్రమెకదరే | బంధువులును, మాతృపితృ
భ్రాతలు భార్యాదులు నాతెఱంగేకదరే
తనకులేని గుణములు గనుచు తన ఘనమైన
దోషములు, చూడనొల్లక, జనులారా పరదోష
ముల్ పూరకే కనివిని చెడిపోకురే.
పరధన పరసతుల కాసించుట పరనిందలుసేయుట
ప్రాప్తముగాని, పరస్తోత్రముసేయుట రౌరవాది
నరక కారణముకాదె.
భగవద్భాగవతాచార్య శ్రీపాదసేవే తగుమోక్ష
సాధనమే ! భయములేక, తెగి వారియందు జేయు
పరిభవమే మిగులా నాత్మవినాశనమే.
యోగ్యమైన ద్రవ్యము కొంచమైన
భోగ్యమనుచునుండరే కనుగొన యోగ్యముగాని
ద్రవ్యము కొండంతైన అభోగ్యమనుచు నుండరే !
దూషణ చేసినను ఎవరెంతైన, భూషణచేసినను,
తనయందు, రోషము జేసినను తిరుగవారి
దూషణశాయకురే॥

* * * *

మాశేశకురుకేశులు వడుఘనంబి చేరివరమునీ
శులు, కృపతోడ నీరీతి సింగరార్యులు
బ్రతుకు త్రోవచూపిరిగదరే॥

End :

వీతరాగ మదమానం ప్రతివిగత విష్వక్సేనం
అతివిఖ్యాతగురు తింత్రిణీ తరుమూలనికేతం

శుభగుణజాతనిదానం వందే॥
త్రాసిత కుముదసమాజం, చిన్ముద్రాంచిత హస్తాంబుజం
అర్చితకోసల నగరనివాసం, పాలిత నిజదాసజనం,
పద్మాసనభాజం, వందేవకుళాభరణం శతవైరికాంజితకరణం॥

(వి-వి.)—

అసమగ్రము. తుదిపట్టు కొంతపోయినది. వ్రాంత తిన్నని ది. తప్పులంతగాలేవు. శైథిల్య గ్రంథపాతములుగలవు.

విశిష్టాద్వైత విషయములనేకములు గేయరూపముగా నిందుగలవు. ఇందు కొన్ని సింగరాచార్య రచితములుగాగలవు.

ఇందలి గ్రంథాంతరములు 114 b గోదాష్టకము. 115 b గీత రామానుజము

No. 2570· మంగళాద్రీశ కీర్తనలు.

MANGALĀDRĪSA KĪRTANALU

Substance, palm-leaf. Size, 13 × 1¼ inches Pages, 3 Lines, 5 on a page. Character, Telugu. Condition, injured Appearance old. Mode of writing, not good.

Begins on fol 15-*a* of the Ms described under D No. 1738

Incomplete.

Written in praise of God Nrsimha worshipped at Mangalagiri.

Beginning :

పరతత్వరూప బ్రహ్మేంద్రాదివినుత
మురహర మాధవ ముక్తి ముక్తిస్వరూపా
పరమపదావాస సత్యానందనిరత రమాకాంతా...
నారాయణ పరమయోగి హృద్భాసితమాంపాహి॥
॥ మంగళాద్రీశ మహితవిలాస ॥

End :

పరిపరి గగనముభంగి మంగళాద్రీశు
పరమతత్వము సర్వపరిపూర్ణమైయుండగా
అరమరనీవస్తువులందు అభేదదర్శనుడైన
పరయోగికి వస్తువేది కానిదేది॥
॥ అజ్ఞానమునభేదమై తోచెగా ॥

(వి-వి.)—

వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.
మంగళగిరి నృసింహస్వామిమీఁది కీర్తనలిందున్నవి. కర్తపేరెఱుఁగరాదు.
ఇందలి గ్రంథాంతరములను డి నెం 1738 లున జూచునది.

No. 2571. లంకాసారథి.

LAṄKĀSĀRATHI.

Substance, palm-leaf Size, $13\frac{3}{8} \times 1\frac{1}{4}$ inches Pages, 161 Lines, 5 on a page Character, Telugu. Condition, fair Appearance, old. Mode of writing, fair

Complete.

The story of Rāmāyana is described in this. The name of the author is not known

Beginning :

శ్రీహరి దేవతలకొఱకునై యిలలోన
దశరథుని పుత్రుఁడగుచు
శ్రీరమణికౌసల్య గర్భాన జనియించె
జనులపాలిటిదైవమై
రామలక్ష్మణ భరత శత్రుఘ్నులనుపంచి
రాజీవనేత్రుఁడగుచు
ఆయుహేమహలు శృంగారమున పెరిగిరీ
యవనిభారముమాన్పనూ
వేవేగచదువులు విద్యలన్నియునేర్చి
వైభవముతో శ్రీరాముఁడు
సావధానముగాను శౌర్యసంపదలచే
భూవిభుఁడు వుండెనంత
ఆసమయమందునా గాధేయుఁడేవచ్చె
నతని యాగముగావనూ
ఆసార్వభౌములను రామలక్ష్మణులను
అంపుమనె దశరథునితో
మీరలైతేఘనులు వీరైతెబాలురు
నేవత్తు యాగమునకూ
శ్రీరామునంపుమని మీరలనుమాటకు
నేమనగజాలనయ్య.

End :

అనిపలుకవిని రాముఁడంతరంగమునందు
చింతిననవ్వు నవ్వుకొనుచు
ఇక్ష్వాకుతపమునకు మెచ్చి కమలజుఁడొసగె
హెచ్చైన రంగపతిని
తరతరంబులపూజ తప్పకనుగైకొన్న
తారకబ్రహ్మమితడూ
ఇచ్చెదనుకొమ్మనుచు శ్రీరామచంద్రుఁడు
మెచ్చితానొసగెనపుడు

పైకొని విభీషణుడు కడుభక్తినతనిపద
కమలములకెఱఁగగాను
పెచ్చిలంకాపురి యెల్లకాలము నీవు
ఏలుచును ఉండుమనెను
కదలెను విభీషణుడు ఘనమైనలంకకును
కరిరాజవరదు డనుమ
దశరథాత్మజుడపుడు ధర్మముల దలపకా
ధరణి పాలింపుచుండె
మరగి హనుమంతుండు తాబోయి రాఘవుల
పాదములపై వ్రాలెను
శ్రీరామచరితంబు చెలగి తలచిన వినిన
చేరు సౌభాగ్యములును
పొందుగా పుత్ర పౌత్రాభివృద్ధియుఁగలదు
పుణ్యములు సిద్ధించును
అందముగ పురిమిట్టు అయోధ్యరాముండు
ఆపదల నెడబాపును 717

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు—

"వికృతినామ సం॥ వైశాఖ బహుళ 8 సోమవారం మాజేటి సర్వేశలింగం పెరుమాళ్లు ప్రతి చూచి యీ లంకాసారధి వ్రాస్తిని."

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

రామాయణ కథ యెల్లగేయరూపమున నిందు రచితమయ్యెను. రచయిత పేరెఱుఁగ రాదు.

No. 2572. వెంకటేశ్వరుని మేలుకొలుపు.

VENKATĒŚVARUNI MĒLUKOLUPU

Substance, palm-leaf Size, 9 × 1⅛ inches Pages, 14 Lines, 4 on a page. Character, Telugu. Condition, slightly injured Appearance, old Mode of writing, fair.

Complete

A work in dvipada addressed to God Venkatēśvara worshipped at Śēsācala (Tirupati) Timmayācārya, son of Tāllapāka Annamācārya is the author

Beginning :

శ్రీ గురుండర్థితో శేషాద్రియందు
యోగనిద్రాకేళియున్న యత్తరిని
వనజాసనాది దేవతలేగుదెంచి

వినుతించి రష్పుడవ్విధ మెట్టిదనిన
శ్రీకర వేంకట క్షితిధరవాస
నాగేంద్రదనుత రమానాధ మేల్కొనుము॥
వసుదేవ దేవకీవరి గర్భజాత
కిసలయాధర రామకృష్ణ మేల్కొనుము॥
తపము పెంపున యశోదానందులకును
కృపతోడశిశువైన కృష్ణమేల్కొనుము॥

* * * *

జలదనీలశ్యామ జగదభిరామ
వెలయ మేల్కొనుమంచు విన్నవించుటయు
వీనులు గడసిన వెలిదమ్మికన్ను
గొనలనమృతంబు గురియ మేల్కాంచి
సరసిజాక్షుడు దేవ సంఘంబుమీద
కరుణాకటాక్ష వీక్షణమునిగుడ్చి

* * * *

శ్రీవెంకటాచల శిఖరమధ్యమున

End :

నానాప్సరోసతులాన్ట్యముతైరయ
మానవేశులు మహామహులు సేవింప
ఘనతర నిత్యభోగంబులతోడ
అనుదినంబును మహాహ్లాదంబు లెసగ
కోరినవారికి కోర్కెలు నిచ్చి
యీరీతి జగముల నేలుచు నుండె
అనిభక్తి తాళ్లపాకాన్నమాచార్య
తనయుండు తిమ్మయ తగ బ్రస్తుతించె॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాతచిన్నదిదే. తప్పులంతగా లేవు. శైథిల్యముగలదు. గ్రంథపాతములు లేవు.

శేషాచలమందు వెలసిన వేంకటేశ్వరస్వామి మేలుకొలుపు ద్విపదరూపమునగలదు. దీనిని తాళ్లపాక అన్నమాచార్యుల కుమారుడు తిమ్మయాచార్యుడు రచించెను. ఇది పరమయోగి విలాసాంతర్గతమగునేమో !

No. 2573. వేదాంత కీర్తనలు.

VĒDĀNTA KĪRTANALU

Substance, palm-leaf Size, 14⅝ × 1¼ inches. Pages, 78. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured Appearance, old Mode of writing, good.

Complete.

Contains songs bearing on saiva system.

Beginning :

వట్టియాచారముల కష్టమేటికి
చట్టిలోపలముట్టు సమయదెన్నటికి ॥వట్టి॥
ముట్టయితి ననిసతులు కొన్నాళ్ళకడనుండి
ముట్టరాదని నీళ్ల మునిగి మునిగి
గుట్టు తెలిసితె ముట్టుబట్టబైట నెవ్వుండు
గట్టిగా తనమనసు కట్టివేయగను ॥వట్టి॥
ముట్టులోపల బ్రహ్మవిష్ణువులు జనియించి,
ముట్టులోపల శివుడు మూలమాయ,
ముట్టులోపల జగము మునిగి తేలుచు నుండు
వట్టినీళ్లను మునుగ ముట్టేడ పోయెన్ ॥వట్టి॥
నవమాసములు ముట్టుకవగూడి దేహంబు
శివమాడబోయేటి జీవులకునూ,
భవుని నాశము సేయ పవనకుంభమునందు
పనిబూని సిద్ధగురుబ్రహ్మమే సత్యం॥ వట్టి ఆచారముల కష్టమేమిటికి॥

Lrd :

ఆగమశాస్త్ర పురాణకావ్యముల
ఆధిక్యంబేమోయా—శివ
ఆధిక్యంబేమోయా
యోగభోగత్యాగాంగంబుల సం
యోగాతీతముగదె మగువ, గురు
యోగా తీతము మగువ
అందముగా నాదబిందు కళానందంబదియేమోయా
పొందుగ బసవానందయోగలీలా
నందముగద వేమగువ, గురు
యోగానందము గదె మగువ॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాతమంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.
శైవ వేదాంతవిషయకమయిన తత్త్వపు కీర్తనలు.

No. 2574. వేదాంత కీర్తనలు.

VĒDĀNTA KĪRTANALU.

Substance, palm-leaf. Size, 9 × 1¼ inches. Pages, 30. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 1-*a* of the Ms. described under R No. 745-b. Tattvamulu.

Complete.

Similar to the above.

Beginning :

శ్రీకరంబయినట్టి శ్రీ ....తలాను
వేదాంతులయినట్టి వేత్తలెప్పుడూ
ఘనముగా వైరాగ్యఘనులు గావలయు
అది నిమిత్తంమీకు అరసి వైరాగ్య
క్రమమెల్ల జెప్పెద కరుణతో వినుడి
ఆత్మవ్యతిరిక్తమై యగుపడునట్టి
సకలంబు మిథ్యయై సరసగా తోచ

* * * *

End :

శరణాని యన రా, వివేళకేమో
పరమాత్మ కన రా, శరణు శరణాని,........
శ్రీగురుని బాయక నిత్యజీవన్ముక్తివగుచూ ॥శ॥

* * * *

ఎండమావులవంటి మోహము
అండబాసి నిర్మలుండై
కొండలాశ్రీయోగ్ని నేలిన ?
దండిశ్రీగురు చెంత జేరకొ ॥శ॥3

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంధపాతములు గలవు.
పూర్వవర్ణిత గ్రంథమువంటి దే.

No. 2575. మంగళహారతి పాటలు.

MAṄGALAHĀRATIPĀṬALU

Substance, palm-leaf Size, 14¾ × 1¼ inches Pages, 4 Lines, 6 on a page Character, Telugu. Condition, slightly injured Appearance, old Mode of writing, fair

Begins on fol 73-*a* The other work herein is Siva Kīrtanalu 1-*a*

Incomplete.

Contains a few philosophical songs.

Beginning :

నాదుబిందాయ బిందునాదాయ
బిందు బీజమునందు భేదాము లాయ
బిందు బీజమునందు భేదించి తెలిసితే

సందేహ ముడిగితే సర్వాము తానాయ
మంగళం మంగళం హే శంభో
మంగళం మంగళం హే జనని మంగళం॥

End :

దశవిధనాద నిర్ణయము—

సముద్రధ్వని ౧, భేరీధ్వని ౨, మద్దెలరవం ౩, శంఖనాదం ౪, ఘంటానాదం ౫, నఫిరీలధ్వని ౬, మువ్వలరవం ౭, వేణునాదం ౮, తుమ్మెదధ్వని ౯, ప్రణవనాదం ౧౦, యీ పదిన్ని నాదదశక మని తెలిసేది.

(వి-వి.)—

అస్వమగ్రము. వ్రాతమంచిది. తప్పులున్నవి. శైథిల్యముకలదు. గ్రంథపాతములు లేవు. వేదాంతవిషయకములగు కీర్తనలిందున్నవి. గ్రంథాంతమున నాద వివరణమును గలదు. ఇందలి గ్రంథాంతరము 1 శైవ కీర్తనలు.

No. 2576. శివ కీర్తన.

ŚIVAKIRTANA.

Substance, palm-leaf. Size 13½ × 1 inch Pages, 4 Lines 4 on a page. Character, Telugu, Condition, fair Appearance, old Mode of writing, fair.

Complete.

Songs in praise of Cennamallēśvara of Kuccel̤lapāḍu.

Beginning :

చెలియాచూతాము రారమ్మా, కుచ్చెళ్లపాటి
చెన్నమల్లేశస్వామిని,
చెలువగుచుండెడి సింహాసనమటు, మెలగుచు
తనతొడమీదను గౌరిటు, కలకలనవ్వుచు
గంగశిరమునటు, పలుకుచు నిద్దఱుభార్య
లతనికటు, కొలదిమీరకుల గోత్రములేదటు
ఇలతల్లియుదండ్రిద్దఱులేరటు, పలుమఱు
భక్తుల భువనంబులకటు, అలయక పలు
మఱు నరుగుచుండునటు, విలసితముగఁ దన
వెంటను గొడుకటు పులిచర్మంబటు భూతిపూ
తలటు, తలలో చంద్రుని దాచినవాడటు,
సలలితముగ నొక చాతనులేడటు, ఘలఘల
మను నొకకాల నందెయట పిలచినవచ్చును
ప్రేమచేతనటు,—చెలియా చూతాము
రారమ్మా! కుచ్చెళ్లపాటి చెన్నామల్లేశస్వామిని॥

End :

దండిగ వృషభధ్వజుడనుపేరటు, పుండరీకములబోలు కన్నులటు, కండబోనమటు, కలుకొంరుం డటు రెండవసాటియు లేదుదైవమటు, కొండతనూజను కోరి తెచ్చెనటు, నిండుమనంబటు నిటలాక్షుండటు తొండముగలబుడుతకు జనకుండటు, ఖండనమందు ప్రచండమూర్తియటు, వెండికొండకునివాసుండగు నటు, చండేశ్వరుడటు, శంభుడు తానటు, తెలియగా చూతాము రారమ్మా, కుచ్చెళ్లపాటి చెన్నామల్లేశ స్వామిని.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంతతిన్నదిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంధపాతములు లేవు.

కుచ్చెళ్లపాటి చెన్న మల్లేశ్వరస్వామి ప్రశంసాపరమయిన కీర్తనమిది. కర్త పేరు తెలియదు.

No. 2577. శివ కీర్తనలు.

ŚIVAKĪRTANALU.

Substance, palm-leaf Size, 9½ × 1⅛ inches Pages, 8 Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair.

Begins on fol 18-*a* of the Ms described under D. No 2158

Complete.

Songs in praise of Śiva

Beginning :

మంగళం మంగళం మంగళం
జయమంగళాయ భవతే
అంగజాత విభంగధరణీశతాంగ
వృషభతురంగ సంగత ॥మంగళం॥

* * * *

ఈ గురునాథుడ దెంత దయాళుడె
మంగళశుభకర మహిసున్న వేళల
రంగుగకలశము రైదునిల్పి
గంగాజలంబులు ఘనతతో నుంచిన
సంగాతిగా లింగాంగిని జేసెను॥ ౦॥

* * * *

End :

కూడుసాయిూలాటి భక్తి గురుకిరజాతులకు.

* * * *

రజతమైన రత్నపతకను మెడవేశి
అందులోను గాజుపూస అమరించేపూ
భుజగుడు వీగంటి గురుమూర్తి యుండగాను

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.
శివస్తుత్యాత్మకమైన కీర్తనలిందు గలవు.
ఇందలి గ్రంథాంతరములను డి. నెం 2158 రున జూచునది.

No. 2578. శివ కీర్తనలు.

ŚIVA KĪRTANALU

Substance, palm-leaf Size, 17 × 1½ inches. Pages, 70 Lines, 5 on a page Character, Telugu Condition, injured Appearance, old Mode of writing, not good.

Begins on fol 1-*a*. The other work herein is 36-*a* Siriyāḷa Caritra.

Complete.

Contains songs on Vighnēśvara, Śiva, Dēvi and Ēkāmrēśvara worshipped at Masulipatam.

Beginning :

శరణు శరణుహో, శరణు పన్నగరాజభూషణ
శరణు విఘ్నవినాయకా,
శరణు దాక్షారామమందిర శరణు శ్రీ
గణనాయకా॥
వికదంత వివేకదాయక భీకరాసుర సూదనా,
శ్రీకరాత్మకలోక రక్షణ సిద్ధ
లక్ష్మీవల్లభా శరణు శరణు హో॥

* * * *

గౌరీపతే ముద్దు గౌరీపతే చిన్ని గౌరీపతే యని యాడుదమా

* * * *

చేరూదమా వాని దూరూదమా మన కోరికలిమ్మని కోరుదమా,
వాసిగా గంటలవడ్డాణమూ మధ్య దేశమునను బెట్టి దిద్దుదమా ! ॥గౌరి॥
వీరమద్దెలాది విలసిల్లు పాదాల పెట్టినసొమ్ము పెట్టుదమా! గౌరి॥
అప్పారో రాణిమితో గుప్పెళ్ళగోలదిగ పుష్పాళ్ళవానిపై గుప్పుదమా ॥గౌరి॥
వన్నెకాడమావలపుదీర్చు చిన్నికన్నెలమనిదారి గట్టుదమా ॥గౌరి॥
అక్కరో వాని పక్కాలో పవళించి చక్కిలిగింతలు సలుపుదమా గౌరి॥

End :

అంబ పరాకు దేవీ పరాకు, మహిమ్మలిన శారదాంబ పరాకు॥

* * * *

ఓంకారి కౌమారి వారాహి శర్వాణి
శంకరి మాంకాళి శక్తి పరాకు
జెడుబిడరోగాలు చెడుగుతంత్రములు
చెరిచెండాడిన శక్తి పరాకు

మించిన కర్మము ద్రుంచి పారవేసి
మమ్ము రక్షించిన మాత పరాకు

* * * *

దగ్ద్రుమలై మిన్ను దలచినవారికి
కోరికలిచ్చిన గౌరి పరాకు
మూడుమూర్తులకు ముఖ్యమైన బెజ
వాడలో వెలసిన వాణి పరాకు
శేషపోష ఉంగుటూరనున్నకై
లాసవాసిని కల్యాణి పరాకు॥

(వి వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదికాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు. విఘ్నేశ్వర, శివ, దేవీ, విషయకములయిన పాటలు చాలఁగలవు. ఇందరులో వెలసిన యేకామ్రేశ్వరస్వామిమీఁది పాటలు చాలఁగలవు.

ఇందలి గ్రంథాంతరము—36 వ సిరియాళ చరిత్రము.

No. 2579. శృంగార కీర్తనలు.

SRṄGĀRA KĪRTANALU.

Substance, palm-leaf. Size, 16½ × 1½ inches. Pages, 6. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair.

Incomplete.

Contains a few erotic songs.

Beginning:

అడుగోనమ్మా నా నేరము అమ్మలారా
ఇదుగోనింకా నేమైనావుంటే ఇప్పుడే తెలుపమనరమ్మా॥
మోము మోమునా జేర్చుకో
మునిరీతి తానుండగా, ఏమిరా ప్రాణేశా
దాహం మెక్కువాయనంటి.

End:

అమ్మ యల్లమగనాలారా, భూమి
నొండికలను పడలేనురా,
అక్క చేత కత్తి కోతరా
అంతకొదినె పాప జాతిరా
కోతకోట రకము చేతనూ, తోడి
కోడలైతే యము దూతరా.

కులసతులతోఁగూడి కొందఱు
మక్కువ మీఱగా నుందురు
అందుకలవీనడవళ్ళ భూమిలో
రాక జెప్పర కోపగించక
చెలువుడా నన్నదిమి కౌఁగిట
జేర్చవోయి నరహరి కేశవ ॥అమ్మయల్లా॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతమంచిది తప్పులు చాలఁగలవు. శైథిల్యముగలదు. గ్రంథపాతములు లేవు.

ఒక మువ్వ గోపాలపదము, నరహరి భాగవతములోని పాటయొకటియు నిందు గలవు. తుది నొకయాకుమీద "నక్షత్ర వీథికి నాయకుండెవ్వఁడు" అన్న సీస పద్యమున్నది.

No. 2580. శృంగార పదములు.

SṚNGĀRA PADAMULU.

Substance, palm-leaf Size, 12 × 1¼ inches Pages, 202 Lines, 5 and 6 on a page Character, Telugu Condition, very much injured. Appearance, old. Mode of writing, bad.

Complete

Contains erotic songs styled as "Muvvagōpālapadamulu," "Vēnugōpālapadamulu," "Muddurangapadamulu", etc

Beginning :

నాటకురంజి రాగం-ఆది తాళం.

ధారుణి దొరలిండ్లను బుట్టుట పగవారికైన కొరగాదమ్మ ॥ప॥
పేరుబాడి మన్నారు రంగనికి పెండ్లి సేయుకొన్నటికో తెలియదు
తల్లి దండ్రుల మమతలు కొన్నాళ్ళు తరిఝూచుచు
కొన్నాళ్లు కులధర్మంబులు విచారించు కోవలె
నంచని అవి కొన్నాళ్లు.
అలరు ప్రాయమళికిగాని విరి వితమాయెగా॥ విధిసూయగా॥
మగ గాలైన సోకక కొన్నాళ్ళు మరియాద దక్కను
కొన్నాళ్లు, నగరివారమని లేని బిగువు విన్నాణ్యంబులచే
కొన్నాళ్లు, పొగరుతమక మడలి గాయు వెన్నెలపాలికై తుదజాలికైతి
హంపును తోఁచి తోఁచక కొన్నాళ్ళు అనుభవ
మెఱుగక కొన్నాళ్ళు, సవసవగా రతికేళి
ముచ్చటలు సఖియచేత విని కొన్నాళ్ళు, అపురా
ఆడుదవమే పగటిదినాల [illegible]

యదకుల కాంభోజి-పదం.

ఎంతచక్కనివాడే ఈ రాకొమరుడు ఎంత
ఎంత చక్కనివాడే ఇంతి రాజ తనయుడు సంతతము
నామదికి సంతోషము చేసెనే ఎంత॥
మొలక నవ్వులవాడు, ముద్దు మాటలవాడు, తళుకైన
చెక్కుటద్దములవాడు, తలిరాకు జిగినిగడు
అందంపు మోవి గలవాడు వెలిదమ్మరేకుల
కన్నుల నమరువాడు॥ ఎంత॥
చిఱుత ప్రాయపువాడు చెఱవొందు విదియ
చందురు గేరు నొసలుచే మెరయువాడు,
చెఱకువిల్తుని గన్నదొరవలె ఉన్నాడు, మెరుగు
చామనచాయ మేనమరువాడు
పాదలు కెందామర, కెంపొదవు పాదములవాడు
కొదమసింగపు నడుము కొమరమరువాడు
మదకారి... .. లనమర్చు తొడలవాడు
సుదతులార వీడెంతో సొగసైనవాడే

End :

పిలుచూకూ రారమ్మా స్వామి నీవేళ,
నెలతా యీ పండూ వెన్నెల తాళజాల॥ పి॥
మానవతి చెలుల నీకూ సమానమెవ్వరూ
వట్టి యీ అనుమానమెందుకు, చిన్ననాటనిమాన
మిపుడైన మదినుంచి॥ పి॥
పాలుమాలుచు కమ్మ విలుతుని పాలుశాయకే
మేనిసొమ్ముకపాలు నీకిచ్చేను గూట దీపాలు
పెట్టే వేళాయెన, పిలుచుకురమ్మా
మారు మాటాడవలదని ముమ్మారు మ్రొక్కితి
రతుల నన్ను సుమారుగా పెనగిన మహానుకు
మారుడవు వేణుగోపాలుని॥ పిలుచూకొ రారమ్మా॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు చాలఁ గలవు

ఇందు మువ్వ గోపాల పదములు, వేణుగోపాల పదములు, ముద్దురంగ పదములు, కస్తూరిరంగ పదములు, ప్రతాప సింహేంద్ర పదములు, తిల్ల గోవిందరాజ పదములు మొదలగు శృంగార పదములు చాల గలవు. చివర ఆయిదాకులలో నానా సంచు చేయువిధానము వస్తువుల జాబితా

No. 2581. శృంగార పదములు.

SRṄGĀRAPADAMULU.

Substance, palm-leaf Size, 14½ × 1⅝ inches. Pages, 4 Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured Appearance, old. Mode of writing, fair.

Begins on fol 44-*b* of the Ms described under D. No. 1488.

Incomplete.

Contains a song on Kanakāmba and a song of erotic nature

Beginning :

కనకాంబ నీవిందు రావే, నానా కనకామిందు
తోడి తేవే? వన్నెమీరినట్టి పున్నామ
చంద్రుని చిన్నా జూచినట్టు యున్న మోము తల్లి ॥క॥

End :

రావే కొమ్మ రాగదె నాసామి నిందు దోడితేగదే ॥పల్లవి॥

॥రావే॥ చిన్ననాటనుంచి నిన్ను చాల వన్నెకత్తె
వనుచు నిన్ను మున్నురతులనున్న
చిన్న వెన్నె? కున్న సన్నుతాంగి గుండె
ఝల్లు ఝల్లుమనె ॥రా॥

(వి-వి)—

అసమగ్రము వ్రాంతమంచిదే. తప్పులున్నవి. శైథిల్యముగలదు. గ్రంథపాతములు లేవు కనకాంబమీఁది కీర్తనయొకటియు నొక శృంగారపదమును నిందుగలవు “నారాయణాయ నళినాయతలోచనాయ” యను సంస్కృత శ్లోకమునకు తెనుఁగు టీకయు చివర నొకపుటయందు వ్రాయబడియున్నది.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1488 రున జూచునది.

No. 2582. శృంగార పదాకారాది పట్టిక.

SRṄGĀRAPADĀKĀRĀDIPAṬṬIKA

Substance, paper Size, 8½ × 6½ inches. Pages, 37 Lines, 20 on a page Character, Telugu. Candition, slightly injured. Appearance, old Mode of writing, fair

Begins on fol 1-*a* The other work herein is Mukundavilāsamu 21-*a*

Incomplete.

Contains in a tabular form an alphabetical list of songs, then Tālās, Rāgas and

Beginning :

రాగము.	తాళము.	ముద్ర పదములు.	కవి పూరు పేరు.
ఆహిరి	అట	అప్పుడే నన్నింతమరచితివా	
కాంభోజి	అట	అని మొనలోపల అడు	
శంకరాభరణం	ఆది	అలుగ న్యాయమా	
పంతువరాళి	పంచఘాత మట్టెం	అందరివలె నే	
ఎరుకల కాంభోజి	జంపె	అలుకలే గాని వేడుకలు చెల్లక	
కాంభోజి	జంపె	{ అలనాటి దయలేదే లలనా అనుదినమును నీకథలను	కుప్పస్వామి అయ్యకవి.
దర్బారు	రూపకం	అక్కరో యిపుడిందు రావలెనని ఆపరూప దర్శనమాయె	
End :			
కాంభోజి	త్రిపుట	సుదతిలోకములోని సుదతి కార్వేటిరంగని సుదతి మీరందరుగ నేసపెట్టి పెండ్లాడిన	సేవింపరారమ్మరార.
కాంభోజి	త్రిపుట	సోగటాల సురతాని	
కాంభోజి	ఆది	సోదియొకరి చెప్ప	
సాదరామక్రియ	చాపు	హాలల్లా హాలల్లా హానే నేమి నేతునే	

(వి-వి.)—

అసమగ్రము. వ్రాతమంచిది. తప్పులులేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు

అకారాది క్రమముగా గేయములు రాగతాళములతో కర్తృనామముతో (జాబితా) వ్రాయబడినవి. కాని అనేక గేయములు కర్తృ నామరహితములైయున్నవి.

ఇందలి గ్రంథాంతరము 21 ఓ. ముకుందవిలాసము

No. 2583. శైవ కీర్తనలు.

ŚAIVAKĪRTANALU.

Substance, palm-leaf. Size, 12½ × 1¼ inches. Page, 1. Lines, 6 on a page Character, Telugu Condition, good Appearance, old. Mode of writing, fair.

Incomplete.

Contains a song on Śiva

Beginning :

నందివాహనుడై వచ్చెనమ్మా

నరులందరు వాని నమ్మి పూజించి మెచ్చేరమ్మా।

ఇందిరేశనిం పొందుగ జగములు

॥నందివాహనుడై వచ్చెనమ్మా॥
కాల కంఠుడై వచ్చెనమ్మా జగములకెల్ల
కారణమైన వాడటమ్మా
మూలభూతమగు జాలముమాపిన
కాలమృత్యువైన కాల శరీరుడు
॥నందివాహనుడై వచ్చెనమ్మా॥
గంగాధరుడై వచ్చెనమ్మా నిజము సర్వ
మంగళ మొసగినాడటమ్మా
అంగజమదభర భంగ మదనుడుప్పొంగుచు
నుతతురంగము నెక్కి ॥నందివాహనుడై వచ్చెనమ్మా ॥
భూతనాథుడు వచ్చెనమ్మా వానితోనెల్ల
భూతములంటి యుండునమ్మా
దాతలమని తమ దారిని గానని
పాతకులను యము పాలికి బంపిన
॥నందివాహనుడై వచ్చెనమ్మా॥

End :

సూర్యదాసుని వాడటమ్మా రాత్రీశవహ్ని
సూర్యనేత్రుడు గాడటమ్మా
ఆర్య జనావళి కార్తిహరుండై
కార్యములొసగెడు కామధేనువై
॥నందివాహనుడై వచ్చెనమ్మా॥

(వి-వి.)—

అసమగ్రము వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు లేవు.
ఇందు శివస్తుత్యాత్మకమైన కీర్తనయొకటి గలదు.

No. 2584. శైవ కీర్తనలు.

ŚAIVAKĪRTANALU.

Substance, palm-leaf Size, 16 × 1⅛ inches. Pages, 8 Lines, 7 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old Mode of writing, fair

Incomplete.

Contains songs written in praise of Basavēśvara.

Beginning :

బసవ నీరూపంబు అసమాక్షుడే రూఢిగు
ననుమానవులకు సంభవమెట్లు బసవా।
వేదములు పాదములు విశ్వమంతయు మేను

మీది పరతత్వంబు మేలైన నూపురము
నాదమే శ్వాసంబు నాలుకయె స్మృతులు ॥౨సవనీ॥

End :

ఆదిమూర్తివమ్మ పద్మాదియందు గిరిజవనగ,
పాదుకొన్న నీకు శూలపాణి మంగళం ॥
యోగరూపమైన యట్టి ప్రయాగ మాధవీ మదంబ
యోగమూర్తి నీకు నిత్యభోగమంగళం ॥

* * * *

కాశిపట్న మేలు బాల త్రిపురసుందరీ విశాల నేత్రి
నీకు జయతు జయతు మంగళం॥
మంగళం సర్వదా దేవి మంగళం లోకపూజితే
మంగళం విష్ణునాజాతే మంగళం విబుధేశ్వరి ॥

(వి-వి.)—

అసమగ్రము వ్రాత మంచిది తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు

శైవ బసవేశ్వర ప్రశంసాత్మకములయిన కీర్తనములిందు గలవు నడుమ "తామసి తామసి గాక పోవునే" అన్న సమస్య పద్యములున్నవి.

No 2585. శైవ కీర్తనలు.

ŚAIVAKĪRTANALU.

Substance, palm-leaf Size, $11\frac{3}{4} \times 1$ inch Pages, 285 Lines, 4 on a page **Character, Telugu.** Condition, slightly injured Appearance, old. Mode of writing, fair

Complete.

Contains songs dedicated to Śiva, Dēvi and Basavēśvara

Beginning:

తెల్లవారవచ్చె తెలతెల్లవారెను
మొల్లాసుగంధిరో మేలుకో
తల్లిరో శ్రీశైలమల్లీశు పట్టంపు
టిల్లాల భ్రమరాంబ మేలుకో
కుంకుమ మలయజ పంకలిప్త దేహ
హ్రీంకారరూపిణి మేలుకో
శంకరి నీ వకలంకము గలతా
టంకధగద్గిత మేలుకో ॥తెల్లవార వచ్చెనూ॥
శ్రీ శైలబ్రహ్మణి శ్రీ సేవి తాంఘ్రియి
లాసవికాసిని మేలుకో
ఓ సర్వమంగళ ఓ సుదతీమహి
షాసురమర్ధిని మేలుకో

End :

లాలిపాట.

లాలిభోగేశ లాలీ గజచర్మ
చేలఫాలాక్ష లాలీ
లాలి బాలేందు మౌళి పార్వతీ
లోలశంకరుడ లాలీ

*   *   *   *

ప్రణవపంచాక్షరీ పాన్పౌను గాంగా
భరితచిత్ప్రణవమే బాలీసుగాంగా
స్థిరలింగ చిత్కళలు దీపములు గాంగా
పరమ సద్గురుడందు పవళించుకోంగా ॥లాలి॥
వర వీర శైవమే వనితలా గాంగా
వరభక్తిచెల్వ మేనరులు తా గాంగా
భరిత సుజ్ఞానమే పాలిస్సు గాగా
ఘనలింగ చిత్కళలు కలియువతి గాగా ॥లాలి॥
లాలిసజ్జన హృదయ లాలమ్మ లాలీ
లాలి పిడుపర్తీశ లాలమ్మ లాలీ
లాలి శ్రీగురులింగ లాలమ్మ లాలీ
లాలి శ్రీసర్వేశ లాలమ్మ లాలీ ॥లాలనుచునూ॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి శైథిల్య గ్రంథ సాతములు లేవు. శివునిమీద, దేవి మీద విశ్వేశ్వరుని మీద చెక్కుగేయములు లిందు గలవు.

No. 2586. శైవ కీర్తనలు.

ŚAIVAKĪRTANALU.

Substance, palm-leaf Size, $14\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches Pages, 144. Lines, 5 and 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old Mode of writing, fair.

Complete.

Contains, songs on Śiva and saivism.

Beginning :

తాను తరించే మార్గము తెలియుడు
　　తానధికారెట్లవుతాడో.
తనలోనున్నాతని గనలేడో
　　తా బ్రహ్మం బెట్లవుతాడో,
గురుమంత్రం గురిగనలేకున్నడు
　　తా గురిగా డెట్లవుతాడో
పరగబుద్ధితెగ తరగాలేదూ ?

తా పరమాత్మెట్లాగంటాడో ॥తాను॥

* * * *

శివాయనరా ఓంనమశ్శివాయనరా
అభావాతీతుడైన గురుని భజన నేయరా
కావా బ్రోవాగురు డాదికర్తా యనరా
మాహాదేవా దేవుని పూజను దినమూ నేయరా ॥శివా॥

* * * *

End :

తరుణి శ్రీగిరి మల్లికార్జున దైవరాయని భామిని
కరుణతో మమ్మేలు కొంటివి కల్పవృక్షము భంగినీ
వరుసతో మీయష్టకంబులు వ్రాసి చదివినవారికి
సిరులు యిత్తువు యెల్లకాలము శ్రీగిరి భ్రమిరాంబికా ॥

(వి-వి)—

సమగ్రము. వ్రాతంతిన్నదిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథ పాతములు లేవు. శివ కీర్తనలు అంబకీర్తనలును శైవవేదాంత విషయక కీర్తనలు నిందుగలవు. సంస్కృతమున అన్నపూర్ణాష్టక భైరవాష్టక భ్రమరాంభాష్టకములు నిందున్నవి.

No. 2587. శైవ కీర్తనలు.

ŚAIVAKĪRTANALU

Substance, palm-leaf. Size, 12½ × 1¼ inches. Pages, 7. Lines, 5 on a page Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair

Begins on fol, 1-a. The other works herein are 4-b. Gopikāvallabha śatakamu 6 b. Cāṭupadyamulu.

Incomplete

Songs addressed to Śiva and Basavēśvara

Beginning :

మేలుకొనవే లోకనాయక, మేలుకొనవే
పార్వతీశ్వర మేలుకొను చెనమల్లికార్జున
మేలుకొనవయ్యా, శివ శివా మేలుకొనవే ॥పల్లవి॥
కూరిమలరగ మిమ్ముగొలువగ గౌరిసుర
మునిగణము లెల్లను, గారవరంబున వచ్చిద్వారము
గాచియున్నారూ ॥
వారిజాసన వినుత భవహర వామదేవ మహేశ
శంకర, తారికాసుర దక్ష సంహరదైవరాయ
శివా శివా, మేలుకొనవే ॥మేలుకో॥

* * * *

End :

శ్రీలు పుంచే ప్రకారం

ఒకటి సుతునకు చెలికానికొనర రెండు

మూడుసమునకు వైరికి మూడు నొకటి

ఏనుభూపాలునకు శ్రీలు నెలమినిడుడి

సరసులగువారు వేత్తలు జాబులందు॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతి మంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందు, శివుని మేలు కొలుపు కీర్తనలు, బసవేశ్వరుని మీది కీర్తనలు, కొన్ని చాటు పద్యములును గలవు. కర్త పేరెఱుఁగరాదు.

ఇందలి గ్రంథాంతరములు.—

4 b గోపికావల్లభశతకము, 6 b చాటు పద్యములు.

No. 2588. శ్రీ కృష్ణుని సువ్వాల

ŚRĪ KṚṢṆUNI SUVVĀLA

Substance, palm-leaf. Size, 14 × 1¼ inches. Pages, 20 Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old Mode of writing, very bad.

Begins on fol 106-*a* of the Ms described under D No 127

Complete.

Songs describing the playful deeds of Śrī Kṛsna.

Beginning :

శ్రీ వెలయూనప్పుడూ సారె దేవ దేవుని

మేలిమలరఁ గొలుతు గోపాలకృష్ణుని ॥౧॥

మేలగు ధరసకల విద్యలకు నెల్లరాజవై

వెలయు దంతి ముఖుని భక్తిఁదలతుఁ గొలుతును ॥౨॥

కోరి సారెచేరి కొలుతు మేరమీర శారద

* * * *

మేలిమలర నెల్లజనులు మేలనంగనే వొనర్చు

లీలలాసగు కృష్ణసువ్వాల యొక్కటి.

End :

అనుచు సోమ పల్లిశాసనుండు నందవరకులాధి

ఘను డుదారకరుడు మానధనుడు ధన్యుడు

తిమ్మ నరుడు లక్ష్మమ్మ గంగు పుత్ర రత్నమూ

భవనుడు నమ్మిమీర వెలయురలనఁగా ?

సకలపుణ్యుడైనవార్త సుకవి యప్ప నార్యునకును

......కవిభుండు తోయజాక్షునకును హరిమీ

సోదరుండు రాఘవేషు పాదసేవకుండు రాజు ?

లాదరించుమన్న పావనాన్వయుండు
నెఱయ మౌద్గల్య గోత్రుండుదాయ
వరుడరు డెనదర ముఖుండు నట్టి పేరుపరగు పుణ్యుడు ?
జలధిచంద్రుడినుడు శశియు గలుగునంత కాలమ్ము ?
నెలమితోఁ ధరణిలోన వెలయున్లి గా
అట్టిశౌరి పేరుచెప్పినట్టి సువ్వాలమిగుల
పట్టిమేలన బాడినట్టివారికీ
కామితార్థఫలము లిచ్చుసోమపల్లె కంభములన
నుంటి మాయేటి పట్టి శ్రీరామచంద్రుడమా ?
సువ్విసమారాభిలాష సువ్వి అమరపోషణ
సువ్వి గోపాల కృష్ణ శుభము లనుచున ॥ ?

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత రోతగానున్నది తప్పులమయము. శైథిల్య గ్రంథపాతములు గలవు.

కృష్ణలీలావర్ణనాత్మకమైన సువ్విపాట యిది. కర్తవిషయమును జెప్పు గ్రంథభాగము తప్పులమయముగా నున్నది.

No. 2589. శ్రీ వైష్ణవ కీర్తనములు.

SRĪ VAISNAVA KĪRTANAMULU

Substance, palm-leaf Size, 14¼ × 1⅜ inches Pages, 17 Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old Mode of writing, bad,

Begins on fol 74-*b* of the Ms described under D. No. 2165

Incomplete

Contains songs written on the teachers of the Śrī Vaisnava sect

Beginning :

మంత్ర దేవతైన యతిపతిని యెప్పుడూ ని
రంతరమున నామదిని నిలుపుటేలాగే
అంతర్యామైన యాత్మ విభుని గనుగొని
పరతంత్రుడనై మెలగు సౌభాగ్య మేలాగే
అనతియ్యదే అడియేనికి చేతురు తార్థిమా ?
నిన్నుమాన లేనే మనవాళ్లమాని ప్రణవమా,
పగలు రేలు భాగవతుల పంచనెప్పుడూ, నా
వగపులు డిగి వారిపనుల కొడుగు టేలాగే
మిగుల భాగ్యమైన మంచిమిధున శేషమూ, నే
తగిలిపుజ్జీవించే తద్దాస్య మేలాగే.

nd :

. .. సంసారఘోరాటు విదూరాకరోగ

విచారులై మాభాష్యకారు గొలిచిన
వారికి పా॰ రుణను చేరనేల వారికి
కైవల్యము దిరు వ్వాయ
సారార్థమొనరంచి ధీరులై కోర్కెల
దాశిబోవనివారి యడియాశ లజగారెన

(వి-వి)—

ఆసమ్రగము వ్రాంత మిక్కిలి చెడ్డది తప్పులు చాలాగలవు శైథిల్య గ్రంథపాతములు గలవు.

శ్రీ వైష్ణవా చార్యులమీఁది పాటలిందు గలవు

ఇఁదలి గ్రంథాంతరమును డి సెం 2165 రు జూచునది.

No 2590 శ్రీ శైల భ్రమరాంబ పాటలు

ŚRĪ ŚAILA BHRAMARĀMBA PĀTALU

Substance, palm-leaf. Size, 16¼ × 1¼ inches Pages, 5 Lines, 5 on a page Character, Telugu Condition, fair Appearance, old. Mode of writing, fair

Complete

Songs in praise of Goddess Bhramarāmba worshipped at Śrīśailam

Beginning :

"భూపాలం"

తెల్లవారవచ్చె తెల తెల్లవారెను
మొల్లసుగంధిరో మేలుకో
తల్లిరో శ్రీ శైల మల్లేశు పట్టంపు
టిల్లాల భ్రమరాంబ మేలుకో ॥తెల్లవార వచ్చెనూ॥
కుంకుమ మలయజ పంక లిప్త దేహ
హ్రీంకారరూపిణి మేలుకో
శంకరి నీవక లంక మంగళతా
టంక ధగద్ధగిత మేలుకో ॥తెల్లవార వచ్చెనూ॥

End :

కమలాయ తాక్షి యేమి, యీ జాత
కములు చూచిరి పెద్దలు
క్రమథాధి పతికి బాగ, భార్యమై
క్రమముగా నుండుమనిరి ॥లాలి॥
ఈశ్వరుని పిలువనంపి, త్వరగాను
విశ్వరూపము చూస్తును

శాశ్వతముగ విభూతులు, మెప్పించి
సహదేవి సాక్షిగాను ॥లాలి॥
కర్ణికా చక్రమందు, చక్కగా
వర్ణవైశాఖశుద్ధ, పూర్ణిమా సోమవారం
లగ్నంబు నిర్ణయించితిమి బాగ ॥లాలి॥
సనకాదిమునులు వచ్చి, చెంగావి
కోక రవికెలు ధరించి, రాకేందువదన నీకు
చక్కగా—నాకృతి శాయవలెను.

(లాలి భ్రమరాంబ లాలీ, శాంభవీ, లాలీ హైమవతి లాలీ, లాలి దుర్గాంబ లాలీ లాలి జగదంబ లాలీ)

(వి-వి.)—

సమగ్రము. వ్రాత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

శ్రీశైల భ్రమరాంబ మీద మేలుకొలుపు పాటలు, లాలి పాటలునిందుగలవు.

No. 2591. స్వరరాగ సుధారసము.

SVARARĀGA SUDHĀRASAMU.

Substance, paper. Size, 8½ × 6½ inches Pages, 35. Lines, 20 on a page Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, very good.

Begins on fol. 123-*a* of the Ms described under D No 2564

Incomplete.

A work on the science of Music The author is Sōmanārya He is also the author of Nātyacūdāmani and some other works on music in Sanskrit

Beginning :

అథగీతాఖ్యా వక్ష్యతే—
అష్టావధాన విఖ్యాత సోమనాథేన సంక్షిపేత్ !
సంగీత శాస్త్రి సంగృహ్య వక్ష్యే లోకోపకారకమ్ ॥౧
నృత్యం వాద్యం, తథాగీతం, మేళనం నాదముచ్యతే
రంజకస్వర సందర్భో గీత మిత్య భిధీయతే ॥
స్వరో రంజ యతిశ్లోక చిత్తం స్వరస ముచ్యతే ॥

*　　*　　*　　*

వనే చరన్ తృణా హారాన్ చిత్రం మృగశిరోపశుః॥
శబ్దోలబ్ధ సుసంగీతః రోదం తేయశ్చ జీవితమ్ ॥

టీక. వికృతి మధ్యమం, ప్రతిమధ్యమం, చ్యుత పంచమం, మధ్యమం అని మధ్యమాలు నాలుగు విధంబులై యుండును. పంచమం బేకవిధమై యుండును.

ఈ పంచమ శ్రుతి ఆధార శ్రుతి గనుక, ఆశ్రుతి మాని దైవతం మొదలు గనుక, ఏకశ్రుతి దైవతం, ద్విశ్రుతి దైవతం, త్రిశ్రుతి దైవతం, చతుశ్శ్రుతి దైవతం, పంచశ్రుతి దైవతం, షట్శ్రుతి దైవతం, చ్యుతనిషాద దైవతం, అని యేడు దైవతాలు కలిగియుండును. త్రిశ్రుతి నిషాదం, శుద్ధ నిషాదం, పంచశ్రుతి నిషాదం, కైశికినిషాదం, సప్తశ్రుతి నిషాదం, కాకలి నిషాదం, చ్యుతషడ్జ నిషాదం, అని యేడు నిషాదాలు కలిగియుండును షడ్జం ఒకటిగా ఉండును. ఈ ప్రకారంగా వికృతి స్వరము ౨౭, ప్రకృతి స్వరములు ౭, అంతు ముప్పై నాలుగు స్వరములున్ను ౨౨ యిండ్లలో విశ్రమములౌను గనుక అది యెట్లుం లేను.

End :

వనమందు కనుపుతిని నీళ్లు తాగియుండే మృగ పశ్వాదులు, పసలగా పరిగానం విని సంతోషమై యుండును.

*   *   *   *

దేవవంశస్తు సగమః పంచమః పితృవంశజః।
రిధా ఋషికులేజాతౌ నిషా ధోసుర వంశజ ।
టీక॥ సగమ దేవవంశం, ప, పితృవంశం, రిధ, ఋషి
వంశం, ని రాక్షస వంశం. ఇవి స్వరాలకు వంశాలు.
గగలాపల గాదౌగా గలపాగ పగాలలం,
కాకపాదేనస హితం సింహానందన ముచ్యతే ॥

చచ్చత్పుటం	...	౮౮ | ౭
రతితాళం	.	| ౮
దర్పణం	.	OO౮
కోకిల ప్రియా	.	౮ | ౭
అభంగం	...	| ౭
ముద్రికామర్త్యం	..	౮ | | +

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత చక్కనిది. తప్పులున్నవి. శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు.

సోమనాథకవి సంస్కృత గ్రంథ భాగమున కుఁ దెలుఁగు టీకగా నిది మూలముతోఁ గలదు.
నడుమ నొకచో “ ఇతి స్కాందపురాణే షణ్ముఖ విరచితే తృతీయో ధ్యాయః ” అనికలదు.
ఇందు స్వరరాగ తాళ విషయములు వివరింప బడినవి.

No. 2592 హిందూస్థానీ గీతములు.

HINDUSTHĀNĪ GĪTAMULU.

Substance, palm-leaf. Size, $15\frac{3}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 3. Lines, 7 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, not good.

Begins on fol 32-*a* of the Ms. described under D No 1906

Incomplete

Devotional songs in praise of Rāma written by Kabirdās in Hindustani language

Beginning :

పదనం॥ వాదో దాదనం, నఖకసురాగిణం,
బైరాగు, తిలధరణి, కూడో మైలేరీ,
నకేటురాగము—ఆది తాళము.
ఒత బయాంహో, తీతదేఖోహో
నైనబరో బారోబరీ,
ఆరే నోతబయా వేరిరే
మృగబాల, నమరాకాంతా
సురాతపునకీయు, దారో దేఖోహో ॥
నయనాంబరో బారో బరి ॥

End :

వికతాళి ॥గౌరి॥
మయితో దాడే దాడే,
జావుంగా మైతో దాడే దాడే ॥ప॥
బహురనబవుజః నావుంగా మైతో
యేకజోగిహోకృదానాస బఘటబై నేసమానావున, జోగీశేనన లావుంగా ॥
తిరికూడి సంగమ తేరా తాహంబయిడే డాకు
హీరావున హీరే కెయిమనలావుంగా, మైతో
హీరే యుపరేకమోతి మోతీయుపరేకజోతి
ఫున, జోతి జోతి మిలావుంగా ॥ మైతో॥
పూర్ణక వపీయేక దాగా తాహామేరే మనలాగా
ఫున, దాగేశే మనలావుంగా ॥ మైతో దాడే దాడే ॥
కబీరబందా తేరా, రామా సత్యగురు మేరా
ఫున, రామచరణ చిత్తలావుంగా ॥ మైతో దాడే దాడే॥

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిది గాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథ పాతములు లేవు.

కబీరుదాసుగారు రచించిన గీతములట యివి. రామస్తుత్యాత్మకములు. హిందూస్తానీ భాషలో నున్నవి.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1906 లో జూడనది.